

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు ఆవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 51 • పేజీలు : 12 • గురువారం 21 నవంబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


- ◆ ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు
- ◆ ఏపీలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి..
- ◆ ఎస్ఐపీబీ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం
- ◆ పీడీయాక్ట్ పటిష్టం చేస్తూ సవరణ బిల్లుకు ఆమోదం
- ◆ లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం
- ◆ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు నిర్ణయం
- ◆ ఈగల్ పేరుతో యాంటీ నార్కోటిక్స్ విభాగం ఏర్పాటు
- ◆ అమరావతి సాంకేతిక కమిటీ ప్రతిపాదనలకు ఆమోదం
- ◆ స్పోర్ట్స్, పర్యాటక పాలసీలకు ఏపీ కేబినెట్ ఆమోదం
- ◆ ఏపీ టవర్ కార్పొరేషన్ ఫైబర్‌గ్రిడ్‌లో విలీనం
- ◆ కాంట్రాక్టర్లకు మొబలైజేషన్ అడ్వాన్స్‌ల పునరుద్ధరణ
- ◆ దేవాలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించేలా..
- ◆ చట్టసవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం



## టూరిజం పాలసీకి కేబినెట్
# ఆమోదం

### ఎస్ఐపిబి తొలి సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం

అమరావతి,నవంబరు 20 (ఆంధ్రపత్రిక): సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఏపీ టూరిజం పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనపై చర్చించి ఆమోదించింది. జ్యుడిషియల్ ప్రివ్యూ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ ఇన్ఫ్రా ట్రాన్స్పరెన్సీ యాక్ట్ 2019 రిపీల్ చేయాలని ప్రతిపాదించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లో చైర్మన్లపై అవిశ్వాసం పెట్టే అంశంపై చట్ట మిగతా 7లో

## రష్యా గురిలో అమెరికా
# ఎంబసీ..?

- ◆ ఆగమేఘాల మీద ఖాళీ చేసిన అగ్రరాజ్యం
- ◆ అక్కడ ఉద్యోగులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి
- ◆ నవంబర్ 20న దాడి జరగబోతోందని సమాచారం
- ◆ ముదురుతున్న రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం
- ◆ అణ్వాయుధాల వినియోగానికి అనుమతించే నిబంధనలను మరింత సరళం
- ◆ ఉక్రెయిన్‌లో అమెరికా రాయబార కార్యాలయం తాత్కాలికంగా మూసివేత




అమెరికా,నవంబర్ 20 : ఉక్రెయిన్లోని తమ రాయబార కార్యాలయాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నటు అమెరికా పేర్కొంది. కీవ్‌లోని తమ దౌత్య కార్యాలయంపై రష్యా బుధవారం భారీ వైమానిక దాడులకు పాల్పడే అవకాశం ఉందని తమకు సమాచారం వచ్చిందని మిగతా 7లో

## క్షీణిస్తున్న గాలిలో నాణ్యత

- ప్రజలకు కళ్లమంటలు, తలనొప్పి వంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు



న్యూఢిల్లీ,నవంబరు 20 : దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ, యూపీ, నోయిడా, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో మిగతా 7లో

## 'మహా'లో ప్రశాంతంగా ఎన్నికలు



ముంబై, నవంబరు 20 : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగనుంది. అయి తే, ప్రస్తుతం మహా ఎన్నికలకు పోలింగ్ మందకొడిగా సాగుతోంది. ఓటింగ్ ప్రారంభమై నాలుగు గంటలైనా 20 శాతం కూడా పోలింగ్ నమోదు కాలేదు. ఉదయం 11 గంటల వరకూ 18.14 శాతం మాత్రమే మిగతా 7లో

## చిదంబరానికి హైకోర్టులో ఊరట



న్యూఢిల్లీ, నవంబర్ 20 : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన ఎయిర్ సెల్ మ్యాక్సిస్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత పీ.చిదంబరానికి ఢిల్లీలో హైకోర్టు ఊరటనిచ్చింది. ట్రయల్ కోర్టు విచారణపై ఢిల్లీ హైకోర్టు బుధవారం స్టే విధించింది. కాంగ్రెస్ నేత పిటిషన్‌పై ఈడీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో చిదంబరం, ఆయన తనయుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ మిగతా 7లో

## డిప్యూటీ సీఎం పవన్
# ఆసక్తికర వ్యాఖ్యలు

- ◆ చంద్రబాబుకు మాట ఇస్తున్నా..
- ◆ మేం చేయాల్సిన పనులపై ఆదేశాలు ఇవ్వాలి
- ◆ సీఎం చంద్రబాబు విజన్‌కు తగ్గట్టు పనిచేస్తాం
- ◆ సీఎం కలలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నాం
- ◆ ఐదేళ్లే కాదు మరో పదేళ్లు చంద్రబాబు సీఎంగా ఉండాలి
- ◆ సీఎం చంద్రబాబు స్ఫూర్తిని కొనసాగించాలి



అమరావతి,నవంబరు 20 (ఆంధ్రపత్రిక):ఉప ముఖ్యమంత్రి పవన్ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. అసెంబ్లీ వేదికగా 150 రోజుల కూటమి పాలన పైన స్పందించారు. సీఎం చంద్రబాబు మిగతా 7లో



## అప్పులపై తప్పుడు
# లెక్కలు

- ◆ తప్పుడు ప్రచారం చేయడం ధర్మమేనా
- ◆ ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా?
- ◆ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

7లో

## బంగాళాఖాతంలో మరో
# అల్పపీడనం

- ◆ రేపు దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం
- ◆ పశ్చిమ వాయవ్య దిశలో వాయుగుండంగా బలపడే చాన్స్
- ◆ శ్రీలంక, తమిళనాడు, కేరళవైపు పయనం
- ◆ దక్షిణ కోస్తా, రాయలసీమకు వర్ష సూచన
- ◆ 26 నుంచి 3 రోజులు ఏపీలో వర్షాలు
- ◆ తుఫాన్ హెచ్చరికల కేంద్రం డైరెక్టర్



అమరావతి,నవంబరు 20 (ఆంధ్రపత్రిక): ఏపీలో భారీ వర్షాలు కొద్దిరోజుల కిందటే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఏపీ సహా తమిళనాడు, కర్ణాటకల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. పలు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి.యానాం, మిగతా 7లో

## ప్రజల తరపున
# పోరాడాలి

- ◆ రాజీనామా చేసి నగం స్థానాలు గెలవండి..చూద్దాం..!
- ◆ మాజీ సీఎం జగన్‌కు బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ లేఖ
- ◆ వైసీపీ సభ్యులు ఎమ్మెల్యేలుగా అనర్హులు..
- ◆ కనీసం 5 స్థానాలు గెలిచినా ప్రజలు ఆమోదించినట్టేనని సవాల్



అమరావతి,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక): శాసనసభ సమావేశాలకు హాజరై ప్రజల తరపున పోరాడి, ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన మిగతా 7లో

## కర్నూలులో ఎపి హైకోర్టు
# బెంచ్ ఏర్పాటు..?




- ప్రజాగళంలో ఇచ్చిన హామీ మేరకు ఏర్పాటుకు చర్యలు
- కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం
- బెంచ్ ఏర్పాటుకు నాలుగు జిల్లాల నుంచి 1/3 కేసులు ఉండాలి
- దేశంలో ఇప్పటికే 7 రాష్ట్రాల్లో హైకోర్ట్ బెంచ్‌లు ఏర్పాటు చేశారు..

అమరావతి,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక): కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు కోసం ప్రక్రి య ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాగళంలో ఇచ్చిన హామీ మేరకు హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు సర్కార్ పేర్కొంది. ఈ మేరకు మిగతా 7లో



## అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో
# గందరగోళం

- ◆ ఎనిమిదవ రోజుకు చేరిన ఎపి అసెంబ్లీ సమావేశాలు
- ◆ ప్రశ్నోత్తరాల సమయంలో అయోమయం..
- ◆ ఈ అయోమయానికి కారణం అధికారుల నిర్లక్షమే
- ◆ అధికారుల తీరుపై స్పీకర్ అయ్యన్న ఆగ్రహం

అమరావతి,నవంబరు 20 (ఆంధ్రపత్రిక): ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. సభ మొదలవగానే స్పీకర్ అయ్యన్న పాత్రుడు ప్రశ్నోత్తరాలు మిగతా 7లో

## కడప స్టీల్ ప్లాంట్ కోసం
# ఏం చేశావు..!



- ◆ పదేళ్లు ఎంపిగా అవినాశ్ చేసిందేమిటి..
- ◆ సోషల్ మీడియా సైకోల భరతం పట్టాల్సిందే
- ◆ టెంకాయలు కొట్టి నిరసన తెలిపిన షర్మిల..
- ◆ ఆ కేసులో అసలు దోషులెవరో కనిపెట్టి శిక్షించాలి
- ◆ ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్..

కడప,నవంబరు 20 (ఆంధ్రపత్రిక): కడప స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని, పదేళ్లు స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి కడప స్టీల్ ప్లాంట్ కోసం ఏం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ప్రశ్నించారు.పదేళ్లు స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# వలసల పాఠాలు

యూరప్ ను వలసలు చుట్టుముట్టేస్తున్నాయి. ఈ ఖండంలోని చాలా దేశాలు విల విలలాడిపోతున్నాయి. ప్రభుత్వాలు కూలిపోతున్నాయి. అల్లర్లు, నేరాలు, ఘోరాలు, అశాంతి ఆ దేశాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. వీటికి పరిష్కారం లభించకపోగా, మరింత రగిలే ప్రమాదఘంటికలే వినిపిస్తున్నాయి. వలసలు ఏ ఖండానికి,ఏ దేశానికి కొత్తకాదు. ఇతర దేశాల నుంచి అక్రమంగా వలస వచ్చినవారితోనూ,సక్రమంగా వలస వచ్చినవారితోనూ సమస్యలు పెరుగుతూనే వున్నాయి. భారతదేశం కూడా అందుకు మినహాయింపు కాదు. ప్రస్తుత అంశం యూరప్ విషయానికి వస్తే,వలసలు ప్రబలి, రోజుకొకరకమైనదుర్వార్త అక్కడి నుంచి వినాల్సివస్తోంది. ఇప్పటికే ఫ్రాన్స్ లోఅల్లర్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. నెదర్లాండ్ లో ప్రభుత్వమే కూలిపోయింది. స్వీడన్ లో ఘర్షణలు లేని రోజంటూ లేదు. స్విట్జర్లాండ్ లో అశాంతి రాజ్యమేలుతోంది. బెల్జియం, జర్మనీలో అల్లర్లు,నేరాలుఘోరాలకుఅదుపే లేదు. మానవతా దృక్పథంతోశరణు ఇచ్చినందుకుయూరప్ మొత్తంమూల్యం చెల్లించాల్సి వస్తోంది. శరణుకోరి ఆ యా దేశాలలో ప్రవేశించినవారి సంఖ్య కోట్లకు చేరుకుంది. వీరంతామిగిలిన సామాజిక సమస్యలను సృష్టించడమే గాక,రాజకీయాలనుప్రభావితం చేస్తున్నారు. ప్రభుత్వాల మనుగడే ప్రశ్నార్ధకమవుతోంది. యుద్ధాలు,అంతర్యుద్ధాల కారణంతో యుగొస్లావియా, ఉక్రెయిన్,సిరియా,ఆఫ్ఘనిస్థాన్మొదలైన దేశాలలో బాధపడేవారుయూరప్ దేశాల వైపు వస్తున్నారు. అతి ప్రమాదకరమైన విధానాల్లోసముద్ర ప్రయాణాలు చేస్తూ, కొందరు ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. ముఖ్యంగా 2015లో వలసలు పెద్దఎత్తున పోటెత్తాయి. ఆ సంవత్సరాన్ని'వలసల సంవత్సరం'గా అభివర్ణించారు. 2007-2011మధ్య కూడా వలసలు పెద్ద సంఖ్యలోనేజరిగాయి. ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదం పెరగడం కూడా వలసలపైనకీలక ప్రభావం చూపించింది,ఇంకా చూపిస్తూనే వుంది. 2022నాటికి వలసవచ్చిన జనాభా చూస్తే,జర్మనీలో 10.9మిలియన్లు,స్పెయిన్ లో 5.4మిలియన్లు, ఫ్రాన్స్ లో 5.3మిలియన్లు,ఇటలీలో5మిలియన్లు ఉన్నట్లు సమాచారం. ఒక్క 2022లోనే యూరోపియన్ యూనియన్ లో ఆశ్రమం కోరిన వారి సంఖ్య 6,32,430. అందులో ఆమోదం పొందిన వారి సంఖ్య3.10 లక్షలు. ఇన్నేళ్ల పాటు వచ్చినవారు,వస్తున్నవారిలో అధికారికంగా కంటే అనధికారికంగావచ్చిన వారి సంఖ్య అంచనాలకుమించి వుంటుంది. లక్షల్లో వలసవస్తున్న వీరిని కొన్ని దేశాలు అడ్డుకుంటున్నాయి. జర్మనీ వంటి కొన్ని దేశాలు మాత్రం ఆదుకుంటున్నాయి. పశ్చిమాసియా,దక్షిణాసియా,ఆఫ్రికా నుంచిపెద్ద సంఖ్యలో వలసలు జరిగాయి. అరబ్ విప్లవం తర్వాత టునీసియా, లిబియా, ఈజిప్ట్,యెమెన్, అల్జీరియా వంటి దేశాల నుంచివలసలు వెల్లువెత్తాయి. చట్టవిరుద్ధంగా ప్రవేశించినవారిలో ఎక్కువమంది గ్రీస్ ద్వారా వెళ్లినట్లు తెలుస్తోంది. వలసల ప్రభావం ఆర్థిక, సామాజిక,రాజకీయ వ్యవస్థలపైపడుతోంది. నివాసం,ఉపాధి కల్పించడం ప్రభుత్వాలకు పెనుసమస్యగా మారింది. వివిధ సమాజాల మధ్య సాంస్కృతిక ప్రయాణం పెద్దసవాల్ విసురుతోంది. ప్రస్తుతం యూరప్ లో ప్రముఖంగా కనిపిస్తున్న ఈ జాడ్యం మిగిలిన ఖండాలలోనూ రేపోమాపో శృతిమించకపోదు. భిన్న సంస్కృతులకు,మతాలకు నిలయమై,అనేక దాడులకు ఆలవాలమై,ప్రపంచంలోనేఅతిపెద్ద దేశంగా అవతరిస్తున్న భారతదేశం వలసల విషయంలో,ముఖ్యంగా మిగిలిన దేశాల నుంచి అక్రమంగా చొరబడిన వారి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. యూరప్ వలసల అంశంపై ప్రపంచ దేశాధినేతలు దృష్టి పెట్టాలి. ఆ యా దేశాల అంతర్గత సమస్యలను అరికట్టడంలోనూ,మతోన్మాద ఉగ్రవాదం ప్రబలకుండాచూడడంలోనూ అందరూ కలిసి సాగాలి. యూరప్ అనుభవాలుమిగిలిన ఖండాలకు పెద్దగుణపాఠం!

# వైద్యసేవల్లో సామాన్యులకు వరం:మంగళగిరి ఎయిమ్స్


కిడ్నీ మార్పిడి చికిత్స చేస్తున్న వైద్య నిపుణుల బృందం


ప్రకృతి అందాలనడుమ మంగళగిరి ఎయిమ్స్

ప్రపంచం స్థాయి కేంద్రప్రభుత్వ వైద్య సంస్థ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎయిమ్స్, మంగళగిరి ఆంధ్రప్రదేశ్ తో పాటు దక్షణ భారత దేశంలోని పేషంట్లకు ముఖ్యంగా సామాన్య రోగులకు ఒక అపురూప వరం అని చెప్పక తప్పదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము విభజన హామీ మేరకు కేంద్రం అంగీకరించిన ఈ సంస్థ నిర్మాణానికి ప్రజా సంక్షేమం,ప్రజా ప్రాధాన్యతలు బాగా ఎరిగిన పాలనాదక్షులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏమాత్రం మీనమేషాలు లెక్కించకుండా వెంటనే మంగళగిరి వద్ద 183 ఎకరాల భూమిని కేటాయించటం, దానికి ప్రహరీగోడ, అంతర్గత రోడ్లు, విద్యుత్ లైన్లు రాష్ట్రవాటాగా చెయ్యాల్సిన ఈ పనులు పూర్తి చేసి ఎయిమ్స్‌కి అప్పగించిన తీరు పరిశీలిస్తే అది సామాన్య రోగుల నుండి అసమాన్యులవరకు ప్రపంచం స్థాయి వైద్యం అందాలనే తపన ఆయనకే చెల్లిందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తారు. అయితే నీటి సరఫరా కూడా ఇవ్వాల్సి ఉండగా ఆత్మకూరు ఛానెల్ నుండి ఎయిమ్స్ వరకు 5కి. మీ పైప్ లైన్ కోసం 7 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించటం జరిగింది. అయితే కలకత్తా చెన్నై జాతీయ రహదారి ద్వారా పైప్ లైన్ వేసేందుకు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ నుండి, అలాగే కొంత కొండ తవ్వి పైప్ లైన్ వెయ్యాల్సినందున పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖల నుండి అనుమతులు రావటం ఆలస్యం జరగటం, ఈ లోపు 2019 సం. లో ప్రభుత్వం మారిపోవటం తో పైపలైన్ వెయ్యలేకపోవటం జరిగింది. చుట్టూ కొండలు, దట్టమైన చెట్ల నడుమ ఆహ్లాదకరంగా వుండే ఆ ప్రదేశంలో 950 పడకల సామర్థ్యం తో ఆసుపత్రి భవనాలని అత్యంత ఆధునికంగా నిర్మాణముని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పూర్తి చేసి వైద్యసేవలు ప్రారంభించటం తోపాటు,అలాగే ఆప్రాంగణంలోనే అనుబంధంగా 125 సీట్లతో మెడికల్ కళాశాల, క్వార్టర్లు, హాస్టల్ భవనాలు పూర్తి అయ్యాయి. తరువాత వచ్చిన వైఎస్సార్ సిపి ప్రభుత్వం పైప్ లైన్ నిర్మాణము పూర్తి చేసి నీరందించాల్సింది పోయి పైప్ లైన్ కోసం ముందు ప్రభుత్వం కేటాయించిన ఆ 7 కోట్ల రూపాయలు దారిమళ్ళించింది. ఫలితంగా సామర్థ్యం ఉండి కూడా కేవలం నీటిసరఫరా లేనందున ఇన్ పేషంటలను 350 లోపే చేర్చుకోవటంతో సరిపెట్టాల్సి రావటం దురదృష్టకరం అని చెప్పక తప్పదు. ఈ చర్య తో ప్రభుత్వం పేదలకు మేలైన చౌక వైద్య సేవలు పొందే వీలు లేకుండా ద్రోహం చేసిందని పలువురు అప్పట్లోనే ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 సం. ముందే చంద్రబాబు నాయుడు స్థలం, రాష్ట్రము వంతు గా సమాకూర్చాల్సిన చుట్టూ ప్రహరీగోడ, విద్యుత్ లైన్లు,అంతర్గత రోడ్లు వెయ్యకుంటే, తరువాత వచ్చిన ప్రభుత్వం కేవలం వున్న 7కోట్ల నిధులే దారిమళ్లిస్తే ఇంకా స్థలంకేటాయించటంతో పాటు ఇన్ని పనులు చేయటం సాధ్యమా? పైగా ఇప్పటికి కూడా ఎయిమ్స్ రావటం కూడా బాధ్యత తెలియని పాలకుల వలన ఆంధ్రులకు కలగానే మిగిలేదని చెప్పాలి. షుమారు 1800 కోట్ల వ్యయం చేసి ఆధునిక వైద్య విజ్ఞాన సంస్థ నిర్మించినప్పటికీ పాలనా విలువ తెలీనివారి చర్యతో పైప్ లైన్ వెయ్యకపోవటం తో ఎయిమ్స్ పాలకమండలి చొరవ తీసుకుని తాడేపల్లి, మంగళగిరి, విజయవాడ పురపాలక సంఘాలనుండి ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించి వైద్యసేవలు సాధ్యమైనంత రీతిలో అందించారు. ఈ నీటికోసం ఎయిమ్స్ షుమారు 3 కోట్ల వరకు మూడు పురపాలక సంఘాలకు బాకి పడింది. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో భగీరదుడు వచ్చినట్లుంది. ఈ నీటి సమస్య తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల ఎయిమ్స్ సీ ఈ వో తో చర్చించి అవసరమైన విషయాలు తెలుసుకుని పైప్ లైన్ వేసే పనులు ప్రారంభించటం తో పాటు మంగళగిరి ఎయిమ్స్ ని జాతీయ స్థాయిలో మూడవ స్థానం లోకి తేవటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఎయిమ్స్ ఇప్పుడు సంపూర్ణంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించే పరిపూర్ణ వైద్యశాలగా అభివృద్ధి చెందింది. ఆఖరికి ఈ మధ్యన చేపట్టిన ముగ్గురికి కిడ్నీల మార్పిడిని కూడా నూరు శాతం విజయవంతంగా అదికూడా పేషంట్లకు ఖర్చులేకుండా ఆరోగ్యశ్రీ కార్డు మీదే చేసినట్లు, కిడ్నీ దాతలు, మార్పిడి జరిగిన పేషంట్లు సంపూర్ణ ఆరోగ్యంతో వున్నారు, పైగా వీరికి సంవత్సరం పాటు మందులు ఇవ్వటం జరుగుతుంది అని అస్పత్రి అధికారప్రతినిధి డా కే. వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ కిడ్నీ మార్పిడి శాస్త్ర చికిత్సలతో పాటు మరిన్ని క్లిష్టమైన సర్జికల్ అంకాలజి,పిడియాట్రిక్ సర్జరీ, న్యూరాలజి, న్యూరో సర్జరీ, ఆర్థోపేడిక్స్, బర్న్ అండ్ ప్లాస్టిక్ సర్జరీ, తదితర క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేసిన ఎయిమ్స్ త్వరలో బైపాస్ హార్ట్ సర్జరీలు కూడా ప్రారంభించనుంది, ఇప్పటికే ఇద్దరు కార్డియాలజీ శస్త్రచికిత్స నిపుణులు ఢిల్లి నుండి మంగళగిరి ఎయిమ్స్ లో పదవి బాధ్యతలు చేట్టారు. అలాగే ఆరోగ్యశ్రీ కార్డు వున్న వారికి ఉచితంగా ఆంజియోగ్రామ్, కార్డులేనివారికి కేవలం 4 వేలతో ఆంజియోగ్రామ్ చెయ్యటం జరుగుతోంది. ఎయిమ్స్ చుట్టూ కొండలు కొండలపై పచ్చని దట్టమైన చెట్లుతో వాతావరణం ఆహ్లాదకరగా వుండి పేషంట్లకు మరింత త్వరగా స్వస్థత చేకూర్చే ఈ ఎయిమ్స్ ఇప్పుడు అన్ని విభాగాల్లో సంపూర్ణ వైద్యసేవలు అందించే వైద్య విజ్ఞాన సంస్థగా పరిపూర్ణత పొందింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్రుష్టి పెట్టారు కనుక జాతీయ స్థాయిలో మూడవ స్థానమే కాదు మరింత అగ్రస్థానంలోకి వచ్చినా రావచ్చు. కారణం కావలసినంత ప్రాంగణం,ఆధునిక విశాల భవనాలు, అర్హత కలిగిన వైద్య నిపుణుల బృందం, సమర్ధులైన చైర్మన్,డైరెక్టర్, ఇతర అధికారులు,అత్యంత ఆధునిక పరికరాలు, యంత్రాలు ఉండగా, దీనికి అవసరమైన ఏమి చెయ్యాలో అది సమకూర్చే రాష్ట్రప్రభుత్వం ఉండటమే! ఇక ఆరోగ్యం కార్పొరేట్ వైద్యం కంటే ఏంతో చౌకగా ప్రపంచ స్థాయి సూపర్ వైద్యశాలలో సేవలు పొంది అదనపు ఆర్థిక వ్యయం తగ్గించుకునే అవకాశం రోగుల చేతుల్లోనే వుంది.


చలాది పూర్ణచంద్రరావు
సీనియర్ జర్నలిస్ట్

# విక్రమాదిత్య మహారాజు..

ఒక రాత్రి తన జాతకం వ్రాయబడిన కాగితాన్ని చదువుతుంటే ఆయనకు ఒక అనుమానం వచ్చింది. నేను పుట్టిన రోజే ప్రపంచంలో అనేకమంది పుట్టివుంటారు. కానీ వాళ్ళంతా రాజులు కాలేదు... నేనే ఎందుకయ్యాను ? ఈ గొప్ప స్థానం నాకే ఎందుకు దక్కింది ? మరుసటిరోజు రాజసభలో పండితుల ముందు ఇదే ప్రశ్న పెడితే వాళ్ళు చెప్పిన జవాబు రాజుకు సత్రుంప్తిని ఇవ్వలేదు. అపుడు ఒక వృద్ధ పండితుడు రాజా ! ఈ నగరానికి తూర్పున బయటవున్న అడవిలో ఒక సన్యాసి వున్నాడు. ఆయనను కలవండి. మీకుజవాబు దొరుకుతుంది అన్నాడు. రాజు అక్కడకు వెళ్ళాడు. అపుడు ఆ సన్యాసి బొగ్గు తింటున్నాడు...అది చూసి రాజు ఆశ్చర్యపోయి,తన ప్రశ్న ఆయన ముందు పెట్టాడు .... ఆయన ఇలా అన్నాడు... ఇక్కడికి మరో నాలుగు మైళ్ళ దూరంలో ఇలాంటిదే మరొక గుడిశె ఉంటుంది. అందులో ఒక సన్యాసి ఉంటాడు ఆయన్ను వెళ్లి కలవండి... అని అంటాడు రాజు నిరాశపడినా... అలాగే రాజు రెండవ సన్యాసి కోసం వెళ్ళాడు. రాజు ఆయన్ని చూసినపుడు ఆ సన్యాసి మట్టి తింటున్నాడు...రాజు కాస్త ఇబ్బందిపడ్డాడు. కానీ తన ప్రశ్ననైతే రాజు సన్యాసిని అడిగాడు. కానీ ఆ సన్యాసి రాజు మీద తీవ్ర కోపంతో గట్టిగా అరచి... ఇక్కడి నుండి వెళ్ళిపో... అని కసురుకున్నాడు. రాజుకూ కోపం వచ్చినా సన్యాసి కాబట్టి సహనం తో ఆయన్ని ఏమీ అనలేదు. వాపసు



వెళుతుంటే ఆ సన్యాసి రాజుతో ఇలా అంటాడు....ఇదే దారిలో వెళితే ఒక గ్రామం వస్తుంది. అక్కడ ఒక బాలుడు చని పోవడానికి సిద్ధంగా వుంటాడు... వెంటనే అతన్ని కలవండి అని చెబుతాడు. రాజుకంతా గందరగోళంగా వుంటూంది. అయినా అక్కడికెళతాడు. అక్కడ చనిపోవడానికి సిద్ధంగా వున్న ఆ అబ్బాయిని కలిసి తన ప్రశ్న అడిగాడు. అపుడు ఆ అబ్బాయి అన్నాడు రాజా ! గత జన్మ లో నలుగురు వ్యక్తులు ఒక రాత్రి అడవిలో దారితప్పివుంటారు. ఆకలేస్తే వాళ్ళ దగ్గరున్న రొట్టెలు తిందామని చెట్టుక్రింద ఆగివుంటారు. తినబోతుంటే అక్కడికి బాగా ఆకలేసి , నీరసంగా వున్న ఒక ముసలి వ్యక్తి వచ్చి తనకూ కొంచెం ఆహారం ఇవ్వమని అడిగితే ఆ నలుగురిలో మొదటీ వాడు కోపంతో... " నీకు నా రొట్టెలు ఇస్తే నేను బొగ్గు తినాలా ? " అని కసురుకొంటాడు రెండవ వ్యక్తిని అడిగితే.... " నీకు ఈ రొట్టెలు ఇస్తే నేను మట్టి తినాల్సిందే " అని వెటకారంగా అంటాడు.... మూడవవాడు కూడా... ఏమీ నేనిచ్చే ఈ రొట్టెలు తినకపోతే ఈ రాత్రికి చస్తావా ? " అని నీచంగా పరుషంగా అంటాడు " కానీ నాల్గవ వ్యక్తిని రొట్టె ఇస్తావా అని అడుగుతే... ఇతను మాత్రం " తాతా నీవు చాలా నీరసంగా వున్నావు. ఈ రొట్టె తిను , " అని తాను తినబోతున్న రొట్టెను ఇచ్చేసాడు. ఆ నాల్గవ వ్యక్తి ఎవరో కాదు... మీరే ! మీరే... రాజా ! " అని అన్నాడు. రాజు దిగ్భ్రాంతి కి లోనయ్యాడు. రాజా ! మీరు చేసిన పుణ్యం వల్ల రాజుగా జన్మించారు. అనవసరమయిన మీమాంసలతో కాలం వృథా చేయక ప్రజలను కన్న తండ్రి వలె పాలించు... అని చెప్పి ఆ అబ్బాయి కనులు మూసినాడు.

సేనాధిపత్యం రమేష్

# సమయ పాలనతోనే జీవితంలో విజయం

మనిషి జీవితంలో సమయ పాలన విజయాలకు పునాది కావాలి తల్లి తండ్రులుతమ పిల్లలకు ఇచ్చే అత్యుతమబహుమతులు సమయ పాలన ఆత్మసైర్యంధైర్యంవజ్ర సంకల్పం పట్టుదల అంకితభావం కార్యశీలత విజయ సాధన జిజ్ఞాస పనులు వాయిదా వద్దు అనుకున్న పనులు చేయడమే ముద్దు పిల్లలు తమ బాల్య దశలో తమ జీవిత లక్ష్యాలను తామే కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకునే నైపుణ్యాలను సృజనాత్మకత వాతావరణాన్ని సృష్టించాలి తల్లి తండ్రులు పిల్లలకు మానవీయ విలువలు నేర్పాలి పనులలో ప్రాధాన్యతలు నిర్ణయించుకొనే స్వయం చాలక శక్తిని ఉద్దీపన చేయాలి పనుల ప్రాధాన్యత బట్టి సమయాన్ని ఏవిధంగా కేటాయించాలో నేర్పాలి సమయమే ధనం సమయానుకూల స్పందనా శక్తి సమస్య పరిష్కారానికి సొంత ఆలోచనలను పిల్లల్లో ప్రేరేపించాలి స్వయం నిర్ణయ శక్తిని ప్రోత్సాహించాలి సమస్యల పరిష్కారానికి నైపుణ్యాలను పెంపొందించాలి స్వశక్తితో ఎదిగేట్లు పిల్లలను పెంచాలి భవిష్యత్తులో మానవీయ సంబంధాలకు మెరుగైన జీవితానికి కుటుంబ వ్యవస్థ బహుముఖ పాత్ర పోషించాలి.

నేదునూరి కనకయ్య

# వీరవనిత రాణీ ఝాన్సీ లక్ష్మీబాయి

భరతమాత నుదుట సింధూరం, భరతమాత దాస్య శృంఖలాలను తెంచడానికై యుద్ధభూమిలో ఆంగ్లేయులను ప్రాణభయంతో పరుగులెత్తించిన చవీరవణిత, తన తుదిశ్వాస వరకు భారతీయ సంస్కృతిని, పౌరుషాన్ని కాపాడిన "మణికర్ణిక" వీరనారి ఝాన్సీ లాక్ష్మీభాయ్. చిన్నపుడే తల్లి చనిపోయింది. తండ్రి పెంచాల్సిన పరిస్థితి. అతి చిన్న వయసుల్లోనే పెళ్లి చేసారు. విషాదం పుట్టిన కొడుకు చనిపోయాడు. ఆ బాధను తట్టుకోలేక భర్త మరణం. అడుగడుగునా కష్టాలు. దత్తత కొడుకు ను వీపున కట్టి, ఒక చేతిలో ఖడ్గం, మరో చేతిలో గుర్రపు కళ్లెం పట్టుకొని యుద్ధం లోకి దిగింది. కన్న తల్లిల తన రాజ్యాన్ని, రాజ్య ప్రజలను రక్షించాలని బ్రిటిష్ వారితో వీర పోరాటం చేసింది. ఇప్పటికి మనము ఆమె గురుంచి పాఠ్య పుస్తకాలలో చదువుకుంటున్నాం. చమనందరికీ ఆమె స్ఫూర్తి దాయకం. ధైర్యము, పరాక్రమము, మరియు వివేకము అన్ని కళకలిసిన ఆమె గూర్చి చెప్పాలంటే మాటలు సరిపోవు. భారతదేశంలోనే మొట్ట మొదటి సారిగా మహిళా సమూహాన్ని తయారు చేసిన గొప్ప వనిత. మొట్టమొదటి స్వతంత్ర పోరాటంలో పోరాడిన వీరవనిత, ఆమె చేసిన త్యాగాలు ఎప్పటికి మరువనివి. కానీ చివరకు వీర మరణం పొందింది. ఆమె మరణము పై ఎన్నో అనుమానులున్నాయి. బ్రిటిష్ వారి తూటాలకు బలి అయ్యిందా? లేక తనకు తానే ఆత్మ హత్య చేసుకుందా? గ్వాలియర్ యుద్ధంలో దొరికిన శవము ఆమెది కాదు అని బహిరంగ ప్రకటనే జరిగింది. .. ఆమె మరణం వెనుక ఉన్న అసలు కథ ఏంటి? ఆ వీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయి గూర్చి ఈ రోజు తెలుసుకోపోతున్నాం. ఝాన్సీ లక్ష్మీబాయి' అసలు పేరు చమణికర్ణిక. మహారాష్ట్ర కు చెందిన సతారలో 1828వ సంవత్సరము నవంబరు నెల19 వంశంలో జన్మించింది. ఈమె తల్లిదండ్రులు మోరోపంత్ తాంబే మరియు భాగీరథీబాయిలు, వీళ్ళది సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబం. కానీ ఆమె తల్లి రాణి నాలుగేళ్ళ ప్రాయంలో ఉన్నపుడే కన్ను మూయడం తో ఆమెను పెంచాల్సిన బాధ్యత తండ్రి మీద పడింది. ఇలాంటి క్లిష్ట సమయంలో బాజీరావు పీష్వా మోరో పంత్, ఝాన్సీ లక్ష్మీబాయి బిఠూర్ కు పిలిపించి ఆశ్రయమిచ్చి వాళ్ళని ఆదుకున్నాడు. బాజీరావు కు సంతానం లేకపోవడంతో నానా సాహెబ్ అనే బాలుని దత్తత చేసుకున్నాడు. నానా సాహెబ్ యొక్క పినతండ్రి కుమారుడు రావు సాహెబ్ వీరిద్దరూ లక్ష్మీబాయిని తమ చెల్లెలిగా చూసుకునేవారు. వీరుముగ్గురూ కలిసే కత్తిసాము, గుర్రపుస్వారీ, తుపాకీ పేల్చడం వంటి విద్యలన్నీ నేర్చుకునేవారు. ఖడ్గం ధరించి, కళ్ళెం బిగించి గాలి విసురుకు ఉవ్వెత్తుగా ఎగిరే కురులతో గుర్రపు స్వారీ చేస్తూ నానా సాహెబ్ వెంట మనూబాయి కూడా దుసుకొని పోయేది. ఇక ఆమె చవివాహం విషయానికొస్తే.....1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధరరావు నెవల్కార్ తో లక్ష్మీబాయికి 13 ఏళ్ళ వయసులోనే వివాహమైంది. దీంతో అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి పిలిచారు. లక్ష్మీబాయికి ఒక కుమారుడు జన్మించాడు. కానీ ఆ పిల్లవాడు నాలుగు నెలల వయసులోనే కన్ను మూయడం తో లక్ష్మీబాయి, గంగాధరరావులు దామోదర్ రావు అనే పిల్లవాడిని దత్తత తీసుకొన్నారు. కన్న కుమారుడి మరణం నుంచి తేరుకోలేక, పగిలిన హృదయముతో చాలా బాధపడుతూ ఆ తర్వాత గంగాధర్ చనిపోయాడు. హిందూ సాంప్రదాయం ప్రకారం దామోదర్ రావు రాజ్యానికి వారసుడు కావల్సి ఉన్నా,దామోదర్ రావు , గంగాధర్ రావుకు రక్త సంబంధం కానందువలన సింహాసనాన్ని అధిష్టించే అధికారం లేదని బ్రిటీష్ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. రాణి దీనికి ఒప్పుకోలేక లండన్ కోర్టులో దావా వేసింది. కానీ కేసును కోర్టు కొట్టివేసింది. ఆంగ్లేయులు రాణి మీద కక్ష పెంచుకొని గంగాధర్ రావు తీసుకున్న అప్పుకు వారి రాజాభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆమె వెంటనే



ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్ళాల్సిందిగా ఆదేశించారు. కానీ రాణి అందుకు సమ్మతించలేదు. తాను ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్ళేది లేదని ప్రతిజ్ఞ పూనింది. రాణి ఝాన్సీ పట్టణంని బ్రిటిష్ వారికీ ఇవ్వకూడదని చపోరాటానికి సిద్ధపడింది. 1857లో అలజడి రేగడంతో ఝాన్సీ పట్టణం విప్లవ కారులకు నిలయంగా మలిచింది .లక్ష్మీబాయి స్వచ్ఛంద సైన్యాన్ని సమకూర్చి సైన్యాన్ని బలోపేతం చేసింది. మహిళలను కూడా సైన్యంలో చేర్చుకుని వారికి ఆయుధ శిక్షణను ఇచ్చింది .1858లో బ్రిటిష్ సైన్యం ఝాన్సీని ముట్టడించడం ప్రారంభించింది. ఆమె తన బలగాలను తన చుట్టూ ఏర్పరచుకొని బ్రిటిష్ కి వ్యతిరేకంగా చాలా భయంకరంగా యుద్ధం చేసింది. రెండు వారాల పోరాటం తర్వాత చలక్ష్మిబాయి బలగాలు బలహీనమవడంతో బ్రిటిష్ వాళ్ళు నగర గోడలను చీల్చుకొని నగరాన్ని చేజిక్కించుకోగలిగారు. కానీ రాణి మాత్రం మగ వేషంలో దత్తత తీసుకున్న చిన్న బిడ్డను వీపున తగిలించుకుని వారి కన్నుగప్పి పారిపోయింది. ఆ తర్వాత కల్పి అనే ప్రదేశానికి చేరుకుని చతాంతియా తోపే అనే విప్లవ కారునితో చేయి కలిపి మరింత బలగాన్ని పెంచుకుంది. రాణి మరియు తాత్యా తోపే గ్వాలియర్ కు వెళ్లి తమ తిరుగుబాటు చేసి గ్వాలియర్ మహారాజ సైన్యాన్ని ఓడించి తమ బలగాలతో వాళ్ళను పూర్తిగా నశించి పోయేలా చేసిందట. కానీ బ్రిటిష్ వారు తరువాత మళ్ళీ కపటోపాయముతో గ్వాలియర్ కోటను ఆక్రమించుకొన్నారు. 1858 జూన్ 17లో రెండో రోజు యుద్ధములో రాణి మరణించింది. చయుద్ధం లో ఝాన్సీమరణించలేదా?....కానీ ఈమె యుద్ధం లో మరణించలేదని, ఝాన్సీ కోట నుండి తప్పించుకున్నాక ప్రతాప్ గడ్ రాజు ఆశ్రయమిచ్చి, అక్కడి నుండి నేపాల్కి వెళ్లే ఏర్పాట్లు చేసాడట. మరియు 1915 లో సహజ సిద్ధంగ మరణించిందని చెప్తుంటారు. ఇంకా చెప్పాలి అంటే బ్రిటిష్ బుల్లెట్స్ కి మరణించించింది. అచ్చం ఝాన్సీలక్ష్మి భాయ్ ల ఉండే ఝల్కారిబాయి అని. ఝాన్సీలక్ష్మి భాయ్ మహిళా సైన్యం లో ఉండే గొప్పవనిత ఝల్కారిబాయి అని "ఝాన్సీ పై రాణి" అనే పుస్తకం లో ప్రపంచానికి తెలియ పరిచారు. స్త్రీ శక్తి దివాస్ గా స్వాతంత్ర్య సమర యోధురాలు,బ్రిటిష్ వారిని గడగడలాడించినఝాన్సీ లక్ష్మీబాయి జయంతి జరుపుతున్నారు. అమెరికా వార్తాపత్రికలో....అమెరికా వార్తాపత్రిక వారు 100ఏండ్లబికింద ఝాన్సీరాణీ ధీరత్వాన్ని గుర్తించి ఆమెను హీరోయిన్ ఆఫ్ ద వార్ అనగా యుద్ధ నాయకురాలు అని సగర్వంగా ప్రకటించింది. చరిత్ర లో ఝాన్సీ లక్ష్మీబాయి గొప్పతనాన్ని గుర్తించి భారతీయులుగా గర్వించాలి. చివరగా ఆమె పోరాటానికి గుర్తుగా వీర వనిత ఝాన్సీలక్ష్మి భాయ్ గుర్రం పైన కూర్చున్నట్లుండె కంచు విగ్రహాలు ఝాన్సీ మరియు గ్వాలియర్ లో ఏర్పాటు చేసారు.

# ఘనంగా 32వ జాప్ యూనియన్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



విజయవాడ, నవంబరు 20 (ఆంధ్రపత్రిక):జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ జాప్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విజయవాడలో సదరన్ గ్రాండ్ హోటల్ లో జరిగిన ఈ వేడుకల్లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్ ఉప్పల లక్ష్మణ్ స్వచ్ఛ ఆంధ్ర మిషన్ చైర్మన్ కోమిరెడ్డి పట్టాభి 20 సూత్రాలు అమలు చైర్మన్ లంక దినకర్ జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రజిని పాల్గొన్నారు. జాప్ 32వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించడానికి ముందు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలివెల సత్యనారాయణ ఆహుతులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు జాప్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పాల లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలోనూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లోనూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వాలు దృష్టి సారించి కృషి చేయాలని కోరారు కరోనా సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 136 మంది జర్నలిస్టులు మరణించగా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్థికంగా ఆదుకుంటామని ప్రతి కుటుంబానికి 5 లక్షలు ఇస్తామని ప్రకటనలు చేసి ప్రకటనలకే పరిమితమయ్యారని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని జీవో ఇచ్చి చేతులు దులుపుకున్నారని జర్నలిస్టులను విస్మరించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు తెలుగు దేశం బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత జర్నలిస్టులకు అండగా నిలుస్తామని ఆదుకుంటామని చెప్పడం ఆనందంగా ఉందని అమలు జరిగేందుకు కూటమి పెద్దలు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర మిషన్ చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభి రామ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు మంజూరు చేస్తామని అతి త్వరలోనే ఈ శుభవార్త జర్నలిస్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ తెలియజేస్తారన్నారు ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాపై ఉన్న నమ్మకంతో నా బాధ్యతను 100% అమలయ్యేందుకు కృషి చేస్తానని అందులో జర్నలిస్టుల సూచనలు సలహాలు స్వీకరిస్తానని తప్పులు సరిదిద్దుకొని అభివృద్ధికి బాటలు వేస్తానని జర్నలిస్టులు సహకరించాలని కోరారు. రాష్ట్ర 20 సూత్రాలు అమలు చైర్మన్ లంక దినకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు జర్నలిస్టుల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్తానన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ 11 ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సైతం సురక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు అర్హులైన వారందరికీ పథకాలు అందే విధంగా జర్నలిస్టులు తమ పాత్రలను పోషించాలన్నారు జర్నలిస్టులు మీ వంతు బాధ్యతగా నిజాలను నిర్భయంగా రాస్తూ సేవలు అందించాలని కోరారు. జనసేన పార్టీ అధికార ప్రతినిధి కన్న వెంకట మెహర్ రజిని మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలు తెలియజేస్తూ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పబ్లిక్ లీడర్ జర్నలిస్ట్ అని అన్నారు నేను ఈరోజు బ్రతికి ఉన్నానంటే అది జర్నలిస్టు మిత్రులు పెట్టిన పునర్జన్మని నా పోరాటాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి న్యాయం చేశానంటే జర్నలిస్టుల సహాయ సహకారాలతోనే సాధ్యమైందని ఉంటారు. జర్నలిస్టుల సమస్యలు జనసేన అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కెమెరామెన్ గంగతో రాంబాబు సినిమాలోనే జర్నలిస్టు సమస్యలను అవగతం చేసుకున్నారని జర్నలిస్టుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్తానని పరిష్కారాన్ని కృషి చేస్తానని లేదంటే పోరాటానికి సిద్ధమవు తానని తెలిపారు . అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర బాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు విలువైన సమాచారాన్ని అందించేందుకు జర్నలిస్టులు చేసే సేవను ప్రభుత్వాల గుర్తించి వారి అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. జర్నలిస్టులకు వేజ్ బోర్డు ద్వారా జీతాలు వచ్చే విధంగా ప్రభుత్వాలు చట్టాలు చేయాలన్నారు ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 32 సంవత్సరాలుగా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చేస్తున్న కృషి వల్లే జర్నలిస్టులకు సంక్షేమ జరిగిందని జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేసే పరిష్కారాన్ని కృషి చేయాలని నాయకులను కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ వెలివెల,రామచంద్రారెడ్డి,అవనాపు సత్యనారాయణ కార్యదర్శులు లక్ష్మీపతి భూసా నాగేశ్వరరావు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయకులు జర్నలిస్టులు తెలంగాణ రాష్ట్ర యూనియన్ ప్రెసిడెంట్ రమణారావు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## గౌడ సోదరులతో కలిసి పని చేస్తా

### శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్... గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్..



**విజయవాడ,నవంబరు 20(ఆంధ్రపత్రిక):** నేను పార్టీకి చేసిన సేవలు గుర్తించి, మా శాసనసభ్యులు బోడే ప్రసాద్ నాకు గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్‌లో డైరెక్టర్ పదవి ఇప్పించినందుకు, పోరంకి పార్టీ కార్యాలయం నందు బోడే ప్రసాద్ కి శాలువా కప్పి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఫోటోను బహుకరించి కృతజ్ఞతలు తెలియజేశాను. నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇప్పించినందుకు పార్టీ కార్యకర్తలతో, గౌడ సోదరులతో కలిసి పని చేస్తానని, నా పదవికి భంగం కలిగె పని చేయనని, గౌడ సోదరుల అభ్యున్నతికి పాడు పడతానన్నారు. నాకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు, నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు వీరంకి కుటుంబరావు, వీరంకి నంది, ఆరేపల్లి దాసు, జన్ను నాగరాజు, బలగం నాగరాజు, సంగెపు రంగారావు, నారగం రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**ఉయ్యూరు, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఉయ్యూరు శాఖ గ్రంథాలయంలో గత వారం రోజులుగా జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని) పాల్గొని గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, చిన్నతనం నుండి ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను వినియోగించుకొని మంచి విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. ఉయ్యూరు పట్టణ సి.ఐ. పివి రామారావు మాట్లాడుతూ విద్యార్థులు ఆటలతో పాటు ప్రతి రోజూ ఒక గంట గ్రంథాలయానికి కేటాయించి పుస్తకాలను ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోరాడ వెంకటలక్ష్మి, జడ్పీ.హై స్కూల్ లైబ్రేరియన్ ఆంజనేయులు, సి.హెచ్. కుటుంబ రాజు, పి.నాగ కుమార్, గ్రంథాలయ అధికారిణి బి.రమణి పాల్గొన్నారు. ఈ వారం రోజులు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులచే బహుమతి ప్రధానం మరియు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు.

## విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**డ్రీమ్ టీమ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యాధరపురంలోని జీఎన్ఆర్ఎంసి హై స్కూల్‌లో చదువుతున్న వరద ప్రభావిత ప్రాంతంలోని పిల్లలకు బ్యాగ్, పుస్తకాలు, పెన్, పెన్సిల్ కిట్స్ బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మాట్లాడుతూ పిల్లలు మంచి నడవడికతో చదువుకుని ఉన్నత శిఖరాలని అధిరోహించాలని, తోటి వారికీ సహాయం చేయాలి అని అన్నారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతు పిల్లలకు సహాయం చేసిన డ్రీమ్ టీమ్ సభ్యులు సుమన్, అజయ్, సభ్యులు అందరికి అభినందనలు తెలియచేసారు. జనసేన నాయకురాలు తిరుపతి అనూష మాట్లాడుతు వరద ప్రభవిత ప్రాంతాలలోని పిల్లలకు చేస్తున్న సహాయం చాలా మంచి కార్యక్రమం అని ప్రశంసించారు. చక్కగా చదివి మంచి ప్రయోజకులుగా తయారవ్వాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ పోతురాజు,స్కూల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ పెంపు ఆలోచన సీఎం చంద్రబాబు విడనాడాలి

### సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 20, (ఆంధ్రపత్రిక):** జీఎస్టీపై ఒక శాతం అదనంగా పెంచుకునేందుకు అవకాశం కల్పించాలని కేంద్రమంత్రి నిర్మల సీతారామన్‌ను కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు పెంపు ఆలోచన వెంటనే విడనాడాలని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ధరల భారంతో ప్రజలు సతమతమవుతున్నారని, మళ్లీ జీఎస్టీని పెంచితే వస్తు సేవలు, ధరలు మరింత భారమయ్యే ప్రమాదం ఉందని ఆకుల శ్రీని వాస్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తయారు చేసే వస్తువులు, సేవలుపై జీఎస్టి భారం పెంపుదల ఆర్థిక అస్తవ్యస్తతకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
ఇప్పటికే జీఎస్టీ ఎక్కువగా ఉందన్న ఆవేదన రాష్ట్ర ప్రజానీకంలో ఉందని, ఇంకా పెంచాలని భావించడం సమంజసం కాదని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల వాస్తవ స్థితిగతులను గమనించాలని ముఖ్యమంత్రిని కోరారు. జీఎస్టిని పెంచితే బాగుంటుందన్న ఆలోచనలను చంద్రబాబు విడనాడాలని ఆకుల శ్రీనివాస్ సూచించారు.

## సైకిల్ స్వామిని సత్కరించిన పట్నాయక్



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** పవిత్ర పుణ్యక్షేత్రం షిరిడిలో అన్నదానం చేస్తూ సైకిల్ స్వామిగా గుర్తింపు పొందినటువంటి శివస్వామిని బిజెపి నాయకులు బలివాడ శివకుమార్ పట్నాయక్ సత్కరించారు. ఈ సందర్భంగా పట్నాయక్ మాట్లాడుతు షిరిడీలోనే కాకుండా కాశీలో కూడా సైకిల్‌స్వామి అన్నదానాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. అలాగే శ్రీశైలంలో కూడా అన్నదానం ప్రారంభిస్తున్న టువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనుభవం చేసినటువంటి మహానుభావుడు శివ స్వామి గౌరవప్రదంగా తమ ఇంటికి విచ్చేసి తమ దంపతులను ఆశీర్వదించడం తమకెంతో సంతోషాన్ని కలుగచేసిందన్నారు.

## జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు కెబిఎన్ విద్యార్థి



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** ఇటీవల గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థుల స్విమ్మింగ్ పోటీలలో తమ కెబిఎన్ కళాశాల విద్యార్థి పి.కిరణ్ రాష్ట్రస్థాయి అండర్ 19 పోటీలలో 100 మీటర్ల ఫ్రీ స్టైల్స్ స్విమ్మింగ్‌లో బ్రాంజ్ మెడల్ సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలోని రాజ్ కోట్‌లో త్వరలో జరుగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల్లో అండర్ 19 స్విమ్మింగ్ విభాగంలో కిరణ్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహిస్తుండటం తమ విద్యా సంస్థలకు గర్వకా రణమని ఎస్‌కేపివి హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యా సంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయ ణరావు తెలియజేశారు. ఈ సందర్భం విద్యార్థితో పాటు ప్రోత్సహించిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి హేమ చంద్రరావును బుధవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సత్కరించి అభినందించారు. ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.విజయ్ బాబు, కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు అభినందించారు.

## పశ్చిమలో వెల్లువలా మద్యం షాపులు

### వైసీపీ నేత పోతిన మహేష్ విమర్శ



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సితార సెంటర్ నుండి గొల్లపూడి కమర్షియల్ కాంప్లెక్స్ పప్పుల బజార్ వరకు కిరాణా షాపులతో సమానంగా 12 మద్యం షాపులు, బార్లు వెల్లువలా వెలిసాయని వైసీపీ నేత పోతిన మహేష్ విమర్శించారు. బుధవారం మహేష్ ఈమేరకు వివరాలతో ఒక వీడియోక్లిప్ విడుదలచేసారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మద్యం షాపులను విచ్చలవిడిగా అందుబాటులోకి తెచ్చిందని విమర్శించారు.పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎలాగూ వారానికోసారి వచ్చి పోతుంటారు కనుక ఈ నియోజకవర్గ ప్రజలు ఏమైపోయినా వారి జీవితాలు ఏమైపోయినా ఇదేమి ఆయన సొంత నియోజకవర్గం కాదు కాబట్టి సాధ్యమైనంత వరకు ఎంత సంపాదించగలమనే దృష్టి పెట్టారని ఆరోపణలు గుప్పించారు. ఈ వైన్ షాపులకి సమీపంలో ప్రముఖ వ్యాపార వాణిజ్య సముదాయం, పప్పుల బజారు, కాలేజీలు, స్కూలు, దేవాలయాలు కూడా ఉన్నాయన్నారు. మరి నిబంధనలను పాటించకుండా యదేచ్ఛగా ఈ బార్లు బ్రాందీ షాపుల అనుమతులు ఏ విధంగా మంజూరు చేశారని పోతిన మహేష్ ప్రశ్నించారు. పశ్చిమలో 20, 30 మంది చోటా మోటా నాయకులు పార్టీలు మారుకుంటూ వ్యాపారాలను కాపాడుకుంటూ ప్రజలను లూటీ చేస్తున్నారని విమర్శించారు. ఇదేనా కూటమి ప్రభుత్వం సంపద సృష్టి అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## హుండీల ఆదాయం 3 లక్షల 60 వేలు



**ఆగిరిపల్లి,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**హుండీ కానుకల ఆదాయం మూడు లక్షల అరవై వేల ఎనిమిది వందల ముప్పై రూపాయలని శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వార్ల ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు. బుధవారం శ్రీ శోభనాచలుని ఆలయంలో దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో భక్తులు, అర్చక స్వాములు హుండీల కానుకలను లెక్కించారు. లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఏడు నెలలకు గాను 2,60,830.రూపాయలు, బస్టాండ్ సెంటర్లోని శివాలయంలోని హుండీ సంవత్సరమునకు గాను 99,800 రూపాయలు వచ్చాయన్నారు. మొత్తం కలిపి 3,60,630 రూపాయల కానుకలు వచ్చాయన్నారు.ఈ లెక్కింపులో భక్తులు, ఆలయ అర్చక స్వాములు పాల్గొన్నారు.

### నాభిశిల (బొడ్డురాయి)కు పూజలు చేసిన

## శాసనసభ్యులు కృష్ణప్రసాదు



**మైలవరం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి గ్రామ పంచాయతీ శివారు సూరాయపాలెంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ గంగానమ్మ అమ్మవారి గుడివద్ద నాభిశిల (బొడ్డురా యి) ప్రతిష్ట మహోత్సవం బుధవారం కనుల పండువగా జరిగింది. ఈ సందర్భంగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం సాయంత్రం శ్రీశ్రీశ్రీ గంగాన మ్మ అమ్మవారిని సందర్శించారు. నాభిశిలకు ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు ఆయన్ని ఘనంగా స్వాగతించారు. స్థానిక నాయకులు, భక్త కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలసిన వేదవ్యాస్



**పెడన, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు వేద వ్యాస్ బుధవారం సాయం త్రం సీఎం కార్యాలయంలో కలిశారు. గత రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి సోదరుడు రామ్మూర్తి నాయుడు పరమపదించిన నేపథ్యంలో సీఎంను వ్యాస్ పరామర్శించారు. రామ్మూర్తి మృతికి తన సంతాపాన్ని తెలియచెప్పారు. అలాగే మరికొన్ని 'ఇతర' విషయాలపై కూడా కొద్దిసేపు చర్చ జరిగింది.

## కిశోరి వికాసం.. బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది

- సాధికారత దిశగా ఆమె వేసే అడుగుకు సమష్టి కృషితో చేయూతనిద్దాం.
- బాలికా సంఘాల ఏర్పాటు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ.
- జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కార్యక్రమాల నిర్వహణ.
- జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా



**విజయవాడ, నవంబరు 20 (ఆంధ్రపత్రిక):**కిశోరి వికాసం-2 కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని.. ఉజ్వలమైన, ఆరోగ్యకరమైన, సాధికారత దిశగా ఆమె వేసే అడుగుకు సమష్టి కృషితో చేయూతనిద్దామని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కిశోరి వికాసం-2 కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా మాట్లాడుతూ కిశోరి వికాసం పునఃప్రారంభం రాష్ట్రంలోని ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా.. సమగ్రాభివృద్ధిని సొంతం చేసుకునేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జీవోల సమన్వయంతో కార్యక్రమం పునఃప్రారంభమైందని.. 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటుచేసి.. అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బాలికల్లో ధైర్యాన్ని పెంపొందించే ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు సజావుగా జరిగేలా, మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేయాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా సూచించారు.

**సరైన విజ్ఞానం అందించాలి: డీఎల్ఎస్ఏ సెక్రటరీ రామకృష్ణ**

జిల్లా న్యాయ సేవల అథారిటీ (డీఎల్ఎస్ఏ) సెక్రటరీ రామకృష్ణ మాట్లాడుతూ కిశోరి బాలికలకు సరైన విజ్ఞానం అందించి.. జీవితంలో అన్ని విధాలా ఎదిగేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాలు.. ప్రపంచానికి సవాళ్లుగా నిలుస్తున్నాయని.. వీటిని అరికట్టేందుకు సరైన అవగాహనతో సమష్టి కృషి అవసరమన్నారు. బాలికలు అన్ని విధాలా ఎదగడానికి ఉన్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం-2006, బాలల లైంగిక దాడి నుంచి రక్షణ చట్టం (పోక్సో) -2012 తదితరాలపై అవగాహన కల్పించారు. డ్రాప్ అవుట్స్ తిరిగి చదువుకునేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం తదితరాలపై జిల్లా మహిళా, శిశు అభివృద్ధి అధికారి జి.ఉమాదేవి వివవరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఇంటర్మీడియెట్ విద్య అధికారి సి.శివ సత్యనారాయణరెడ్డి, మార్పు ట్రస్ట్ ఆర్.సూయజ్, స్కిల్ డెవలప్‌మెంట్ జెడ్‌డీఎం సుమలత, యోగా ట్రైనర్ శిరీష, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

## ఏపి స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావలదేవదత్ ప్రమాణం

### ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎ.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి



**ఎ.కొండూరు,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** గుంటూరు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో బుధవారం జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో ఎపి స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి భాద్యతలు స్వీకరించి న శావల దేవదత్ కు శుభాకాంక్షలు తెలిపి పూలబొకేశాలువాతో ఘనంగా సత్కరించిన ఎ. కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శావల దేవదత్ తెలుగుదేశం పార్టీ కోసం సైనికుడిలా పనిచేశారాని తిరువూరు నియోజక వర్గ ఇన్ చార్జ్ తెలుగుదేశం పార్టీ నుండి ఎన్డీయే కూటమి అభ్యర్థులగెలుపు కోసం ఆయన చేసిన కృషి, త్యాగం మర్చిపోలేమని, వారుచేసిన సేవలను అంకిత భావానికి పార్టీ గుర్తించి ఈ రోజు ఇంతటి మహోన్నతమైన భాద్యతలను ఇవ్వటం సముచితమేనని, ఈ పదవి వచ్చినప్పుడు ఆనందం వేసిందని, ప్రకృతి వ్యవసాయంలో రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో వుందని. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అందించే పథకాలు రైతులకు అందేలా కృషి చేయాలని వ్యవసాయం లాభసాటిగా మారాలంటే ప్రకృతి వ్యవసాయం ఒక్కటే మార్గం అని ప్రాధాన్యత కలిగిన పదవికి వన్నె తెచ్చే విధంగా అందరికీ ఉపయోగపడేలా ఉంటారని విశ్వసిస్తున్నామన్నారు, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను పొందాలని గడ్డి కృష్ణారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు కంభంపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భీమాల నాగేశ్వరావు ఎం హరిబాబు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు



**పెడన, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంథాలయం పెడనవారి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంల ముగింపు సందర్భంగా, పెడన పట్టణంలో వివిధ స్కూల్స్‌కు సంబంధించిన విద్యార్థులు, గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన,చిత్రలేఖనం, వ్యాసరచన, జనరల్ నాలెడ్జ్, మొదలగు అంశాల మీద విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్, గ్రంథాలయశాఖ అభివృద్ధి కమిటీ చైర్మన్ బళ్ళ మల్లికార్జున ప్రసాద్, వహాబ్ ఖాన్, మహమ్మద్ హమీదుల్లా, వేముల రమేష్, కట్ట గణేష్, పైడిమర్రి దుర్గారావు, మరియు గౌరీ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆముదాలపల్లిలో ఘనంగా కార్తీక మాస సమారాధన



**బంటుమిల్లి, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**బంటుమిల్లి మండలం ఆముదాలపల్లి గ్రామంలో శ్రీగంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సుహాసినిలు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేశారు. కార్తీకమాసం సందర్భంగా గ్రామంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# 27వ తేదీ వరకు సముద్రంలోకి మత్స్యకారులను పంపొద్దు

## అల్పపీడనం తపానుగా మారే అవకాశం - కలెక్టర్ మురళి



**బాపట్ల నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** తుపాను హెచ్చరిక నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు.మత్స్యకారులు వేట కొరకు సముద్రంలోకి వెళ్ళరాదని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోని ఏర్పడడంతో వాతావరణ శాఖ నుంచి హెచ్చరికలు వచ్చాయన్నారు. అల్పపీడనం తపానుగా మారే అవకాశం ఉందన్నారు. ఈనెల 27వ తేదీ వరకు సముద్రంలోకి మత్స్యకారులను వెళ్ళనివ్వరాదని చెప్పారు. ఇప్పటికే వేటకు వెళ్లి ఉన్న మత్స్యకారులు వెంటనే బయటకు పిలిపించాలని ఆదేశించారు. ఒక్కరికి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. చేతికి అందివచ్చిన ధాన్యం పంటను 22 నుంచి 27వ తేదీ వరకు కోయరాదన్నారు. రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రమాదవశాత్తు వర్షాలకు చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలినా, రహదారులు దెబ్బతిన్నా తక్షణమే పునరుద్ధరించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. అవసరమైన సహాయక చర్యల కొరకు యంత్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు మునిగితే తక్షణమే ఆ ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వారికి అవసరమైన నిత్యవసర సరుకులు ముందుగానే నిల్వ చేసుకోవాలన్నారు. రెవిన్యూ అధికారులు మండల కేంద్రాల్లోనే విధిగా నివాసం ఉండాలన్నారు. ఎంపీడీవోలు మండలాలను విడిచి వెళ్ళరాదన్నారు. సహాయక చర్యల కొరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశువులు, పెంపుడు జంతువులను సురక్షిత ప్రాంతాలలో ఉంచుకోవాలన్నారు. వాటికి అవసరమైన పశువుల దాణా ముందుగానే నిల్వ చేసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ వీక్షణ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

### ఆకుచుట్టు పురుగు గమణించి కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్-2 గ్రాములు లీటరు నీటినీ కలిపి

# పిచాకిరి చేయాలి



**బల్లికురవ నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** అంబడిపూడి, వల్లాపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయధికారి వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. రాత్రులు చలి వాతావరణం వుంటున్నందున బిపిటి 5204 రకము లో అక్కడక్కడ అగ్గితెగులు మచ్చలు కనిపిస్తున్నాయని, దీని నివారణకు ట్రై సైక్లోజోల్ 120 గ్రా. లు పిచికారి చేసుకోవాలన్నారు.వరి కోతకు 40 రోజుల ముందు ఎటువంటి పురుగుమందు పిచికారి చెయ్యకుండా ఉంటే వచ్చే ధాన్యములో పురుగు మందుల అవశేషాలు వుండే అవకాశం తక్కువ. కావున రైతులు అనవసరం గా ఎక్కువగా పురుగు మందులు పిచికారి చేయవద్దని కోరారు. రబీ పంటల భీమా, ఆర్ఎస్కే ల ద్వారా ధాన్యం కొనుగోలు, రబీ ఈ పంట నమోదు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ వంశీ, విఏఏ ప్రవీణ్, శ్రీకాంత్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఉయ్యాల పోస్టర్స్ ఆవిష్కరణ

### దత్తత అవగాహన మాసోత్సవాలు



**బాపట్ల నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** దత్తత అవగాహన మాసోత్సవాలు నిర్వహించారు జిల్లా కలెక్టర్ మురళి. బాపట్ల జిల్లా మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ వారు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, బాపట్ల వారి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నందు దత్తత అవగాహన మాసోత్సవం లో భాగంగా ఉయ్యాల పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది. పిల్లలను చెత్తబుట్టలలో మరియు జనసంచారం లేని ప్రాంతాలలో వదిలి వేయకుండా ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేయబడే ఉయ్యాల నందు ఉంచినట్లయితే అలాంటి పిల్లలను ప్రభుత్వం నిర్వహించుచున్న శిశు గృహా ఆశ్రయం కల్పించి చట్టభదంగా దత్తత జరుగుతుంది. ఈ నవంబర్ నెలను దత్తతమాసొత్సవాల నెలగా ప్రకటించడం జరిగినది అని చెప్పడం జరిగింది.

## పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియ



**బాపట్ల నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** అంగనవాడి కార్యకర్తలు, ఆయాల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అంగనవాడి కార్యకర్తలు, ఆయాల ఇంటర్వ్యూ కార్యక్రమం బుధవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఇంటర్వ్యూలకి 109 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రెండు అంగన్వాడి కార్యకర్తల ఉద్యోగానికి ముగ్గురు హాజరు కాగా, 44 ఆయాల ఉద్యోగాలకు 106 మంది హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మహిళ శిశు అభివృద్ధి శాఖ పీడీ ఉమా, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన



**బల్లికురవ నవంబర్ 20 (ఆంధ్రపత్రిక)** బల్లికురవ మండలంలోనీ వైదన గ్రామంలో జడ్పీహెచ్ఎస్ లో "అంతర్జాతీయ బాలల హక్కుల" దినోత్సవం సందర్భంగా.. బుధవారం బాలల హక్కులపై అవగాహన నిర్వహించారు. బాల్యం వివాహాలు, హక్కుల రక్షణ గురించి వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారుతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పి సలోమి, మహిళా పోలీస్ స్వాతి, మరియు అంగన్వాడి కార్యకర్తలు రాజ్యలక్ష్మి, పద్మావతి పాల్గొన్నారు.

# తీర్పు వెలువరించిన ఒంగోలు పోస్కో కోర్ట్

### 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష
### రూ.10వేలు జరిమానా
### బాధితురాలికి ప్రభుత్వం నుండి
### రూ.7లక్షలు నష్ట పరిహారం
### న్యాయమూర్తి టి.రాజా వెంకటాద్రి



**బాపట్ల నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం సంత రావురు గ్రామంలోని మాదిగ పల్లెలో రెండవ తరగతి చదువుకుంటున్న 6 సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలికను అత్యాచారానికి పాల్పడిన దుడ్డు చిన్నబ్బాయికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ..10వేలు జరిమానాను కోర్టు విధించింది.

**వివరణ :** 6 సంవత్సరాల వయస్సు గల మైనర్ బాలిక ది:20.03.2018 న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో పాఠశాల వద్ద ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన 57 సంవత్సరాల వయస్సు గల దుడ్డు చిన్నబ్బాయి అను నిందితుడు మైనరు బాలికకు మాయమాటలు చెప్పి స్కూలు వెనక ఉన్న తుమ్మ చెట్లలోనికి తీసుకొని వెళ్ళి అత్యాచారం చేస్తుండగా అదే పాఠశాలలో చదువుకుంటున్న బాలుడు చూసి కేకలు వెయ్యగా నిందితుడు బాలికను వదిలివేసి వెళ్లిపోయాడు. బాలిక ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులకు విషయం చెప్పగా, బాలిక తల్లి చిన్నగంజాం పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేశారు. చిన్నగంజాం ఎస్.ఐ ఏ. వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. చీరాల డిఎస్పీ వి. శ్రీనివాసరావు దర్యాప్తును ప్రారంభించి, మైనర్ బాలికను, ఫిర్యాధులని, ఇతర సాక్షులను విచారించి వాంగ్మూలం నమోదు చేశారు. నేరస్థలమును క్షుణ్ణంగా పరిశిలించి నిందితుడిపై మోపబడిన అభియోగాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిచారు. నేర స్థలంలో, బాధితురాలు, నిందితుడి వద్ద సేకరించిన భౌతిక సాక్షాదారాలను నిపుణుల పరిశీలనకు పంపినారు. నిపుణులు ఇచ్చిన నివేదికను ఇతర సాక్షాదారాలతో పొందుపరిచి సంబంధిత కోర్ట్‌లో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. సదరు కేసు ఒంగోలు స్పెషల్ కోర్టులో విచారణ చేసి బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ స్వీయ పర్యవేక్షణలో ఇంకొల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.వి రమణయ్య, చిన్నగంజాం సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.రమేష్, కోర్టు కానిస్టేబుల్ జి.నాగేశ్వరరావులు సాక్షులు సరైన పద్ధతిలో నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీధు ఇచ్చి, సరైన సమయంలో కోర్టులో హాజరు పరిచారు. స్పెషల్ పిపి.వెంకటేశ్వర్లు కోర్టులో వాదించి నిందితునిపై మోపబడిన నేరాన్ని తగిన సాక్షాదారాలతో నిరూపించారు. ఒంగోలు 7వ ఏ.డి.జె, ఎఫ్.ఏ.సి స్పెషల్ కోర్ట్ మరియు -కోర్టు న్యాయమూర్తి రాజా వెంకటాద్రి సాక్షులు చెప్పిన సాక్ష్యం, దర్యాప్తు అధికారి సేకరించిన భౌతిక ఆధారాలను పరిగణలోకి తీసుకొని బుధవారం నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తున్నట్లు తీర్పు వెలువరించారు. బాధితురాలికి ప్రభుత్వం నుండి రూ.7లక్షలు నష్టపరిహారం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాలికలపై, మహిళల మీద జరిగిన నేరాలను వేగంగా దర్యాప్తు చేసి నిర్ణిత గడువులోపు సంబంధిత కోర్ట్‌లలో ఛార్జ్ షీట్ దాఖలు చేసి, కోర్ట్‌లో జరుగుతున్న విచారణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ, సాక్షులకు తగిన రీతిలో భయం లేకుండా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇవ్వడం వలనే కేసులలో నిందితులకు శిక్షలు పడుతున్నాయన్నారు. మహిళలపై జరిగిన నేరాల మీద ప్రత్యేక దృష్టి సారించి ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కోర్టు ట్రైల్ మానిటరింగ్ జరుగుతుందన్నారు. అందువల్లనే ఏ కేసులోను ముద్దాయి తప్పించుకొనే ఆస్కారం లేకుండా బలమైన సాక్షాలను న్యాయస్థానం ముందు ఉంచగలుగుతున్నామన్నారు. మహిళల మీద బాలికల మీద చెడు ఉద్దేశంతో ప్రవర్తించేవారిని ఉపేక్షించేది లేదన్నారు. కేసు దర్యాప్తు వేగవంతంగా నిర్వహించి, ముద్దాయిని అరెస్ట్ చేసి, భౌతిక సాక్షాదారాలను కోర్టు వారికి సమర్పించి, సమర్థవంతంగా ట్రయిల్ మానిటరింగ్ నిర్వహించి నిందితుడికి జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకున్న పోలీస్ అధికారులను, కోర్ట్ మానిటరింగ్ సిబ్బందిని, పీపీ ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

### శాసనమండలిలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య మిత్రల సమస్యలపై

# మాట్లాడటం పట్ల హర్షం

## మాచర్ల బుజ్జి



**గుంటూరు నవంబర్ 20 (ఆంధ్రప్రత్రిక) ;** శాసనమండలిలో మన వైద్య మిత్రల గురించి పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణ్ రావు మంగళవారం మాట్లాడటం జరిగింది 17 సంవత్సరాలుగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్నారని వారికి ఇచ్చే వేతనం 15000 రూపాయలు అని వాటిలో కటింగ్ ఫోను వారి చేతికి 13 వేల రూపాయలు ప్రభుత్వం వారి సర్వీసును గుర్తించి వారికి 28 వేల వేతనం ఇవ్వాలని కేటగిరి 1 కేటాయించాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కావున ముందుగా రాష్ట్రంలో ని వైద్య మిత్రాలందరి తరపున ధన్యవాదములు తెలుపుతున్నామని రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి తెలిపారు. ముఖ్యమంత్రి మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ వైద్యమిత్రాల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు 25 వేల వరకు వేతనం ఉన్న ప్రతి ఉద్యోగికి సంక్షేమ పథకాలు అమలు పరుస్తామని మాట ఇచ్చి ఉన్నారు అని జనవరి నుండి సంక్షేమ పథకాలు అమలుపరుస్తున్నారు కాబట్టి కూటమి ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు పింఛన్ రేషన్ కార్డు తల్లికి వందనం మొదలైన సంక్షేమ పథకాలు వర్తించే విధంగా జీవో విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన వైద్య మిత్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్య రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి ఒక ప్రకటనలో కోరారు కాబట్టి మన గురించి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఇంత చక్కగా కేవలం ఎన్టీఆర్ వైద్య మిత్రుల గురించి మాట్లాడటం చాలా హర్షించుదగ్గ విషయమని ముఖ్యమంత్రి మరియు వైద్యారోగ్య శాఖ మంత్రి మా పట్ల సానుకూలంగా స్పందిస్తా స్పందిస్తారని ఆశ భవాని వ్యక్తం చేశారు

## సంతమాగులూరు శాఖ గ్రంధాలయంలో చదవడం మాకిష్టం



**సంతమాగులూరు నవంబర్ 20 (ఆంధ్ర పత్రిక)** ఏడవ రోజు 57వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా ముఖ్య అతిథులు సంతమాగులూరు మండల పరిషత్ అధ్యక్షులు. ఏనుపర్ల ఎలమంద , బీ,సీ.హాస్టల్ వార్డెన్. ఎలగాల చెన్నకేశవులు, కార్తికేయ విద్యాసంస్థల అధినేత పివై శివారెడ్డి మరియు పాత మాగులూరు వార్డు సభ్యులు. బండి. ఓబుల్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ గ్రంథాలయాల వల్ల ఉపయోగాలు మరియు చదవటం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు కలుగు ప్రయోజనాలపై వివరించడం జరిగినది .చివరగా ఈ వారం రోజుల్లో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయబడినది. ఇట్లు. గ్రంథ పాలకులు. బాదం. విజయభాస్కర్ రెడ్డి. పాల్గొన్నారు.

## వరి సాగులో పురుగుల నివారణకు జీవామృతం వాడుకోవాలి: వ్యవసాయాధికారి



**వేటపాలెం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** వరి పంట సాగులో పైరు దశలో ఆశించే పురుగుల నివారణకు జీవామృతం, అజ్ఞాతరం వాడి సమస్యను నివారించుకోవాలని రైతులకు సూచించినట్లు మండల వ్యవసాయాధికారి ఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని పందిళ్ళపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలోని వరి పైరును అగ్రికల్చరల్ రీసెర్చ్ స్టేషన్ బాపట్ల ప్రిన్సిపల్, సైంటిస్ట్ బి కృష్ణ వేణి, బాపట్ల ఉప్పునీటి పరిశోధనా కేంద్రం సైంటిస్ట్ డి. మధువాణి, సేంద్రీయ వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వి వాణిశ్రీ పాల్గొని పాత వరి వంగడాలైన బహు రూపీ, మా పల్లె సాంబ, సిద్ధ సన్నాలు, మైసూర్ మల్లిక, నవారు పంటలను పరిశీలించారు. పురుగులను నివారించుకోవాలని రైతులకు సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ భారతి, ఐసిఆర్పి లు సుధాకర్ రావు, శ్రీనివాసులు, వెంకటరావు , కరీమున్నీసా, వీఐ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కురిచేడు మండలంలో ఎక్సైజ్ పోలీసుల దాడులు



**కురిచేడు, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** కురిచేడు, కల్లూరు, ఆవులమంద గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అదుపు లోనికి తీసుకొని 32 మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ లు ఏడుకొండలు, శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం స్వయంభు దేవాలయం

# పునః నిర్మాణం శంఖు స్థాపన కార్యక్రమం



**బెల్లంకొండ, నవంబరు 20 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని కేతవరం గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి స్వయంభు దేవాలయ. పునః నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత డైరెక్టర్. శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థలు, గుడిబండి వెంకట సామి రెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి పాల్గొన్నారు .ఆలయ కార్యనిర్వహణాధికారి అవుదూరి వెంకటేశ్వర రెడ్డి, ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన హంగులతో నిర్మాణం చేపట్టనున్నట్లు వేద పండితులు మంత్రోచ్చారణల తో భూమి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణం ప్రోత్సాహకులు పాశం నరసింహారెడ్డి ,చైర్మన్, వజ్ర లక్ష్మి నరసింహ స్వామి ట్రస్ట్ మరియు సభ్యులు, వేదాంతం కోదండ రామాచార్యులు ఈమని వెంకటరెడ్డి, ఆలయ అర్చకులు, దీవి చెన్నకేశవచార్యులు, ఈ కార్యక్రమం నిర్వహకులు, దివి ప్రసన్న కుమారా చార్యులు తదితరులు పాల్గొన్నారు

# కందిపాడు, గ్రామంలో పొలం పిలుస్తుంది



**బెల్లంకొండ నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** బెల్లంకొండ మండలం కందిపాడు మరియు చంద్రపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది చంద్రాజుపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం లో శ్రీ వి హనుమంతరావు సహాయ వ్యవసాయ సంచాలకులు క్రోసూరు వారు పాల్గొన్నారు ప్రత్తిపంట నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాల్లో అమ్మి కనీస మద్దతు ధర మధ్యస్థ పింజ రూ. 70121 క్వింటల్ కు పొడవు పింజ రకాలకు రూ. 7521 క్వింటల్ కు పొందవచ్చు అని తెలిపినారు మరియు రబీ 2024 నుండి వరి పంటకు భీమా ప్రీమియం ఎకరాకు రూ. 630/- చొప్పున కామన్ సర్వీస్ సెంటర్ లలో చెల్లించి పంటల భీమా లో డిసెంబర్ 31 వ తేదీలోగా నమోదు చేసుకోవాలని, బ్యాంకులో ఋణం పొందే రైతులకు రైతు అంగీకారం మేర పంట భీమా ప్రీమియం మినహాయించ బడుతుంది అని తెలిపినారు.వరి పంట కోత 15 రోజులు ఉన్నదానగా ఎటువంటికి రసాయన మందులు పిచికారి చేయ వలసిన అవసరం లేదని. కందిలో శాఖీయ దశలో ఉన్న పంటకు వేపనూనె ఎకరాకు ఒక లీటర్ చొప్పున పిచికారి చేసుకొని పంట నష్టపరచు పురుగుల తల్లి రెక్కల పురుగులు పంటపై వాలకుండా మరియు గుడ్డు దశల నిర్మూలించుకోవాలని వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు ప్రసాదరావు,గ్రామ ఉద్యాన సహాయకురాలు రజని మరియు కందిపాడు, చంద్రాజుపాలెం గ్రామాల రైతులు పాలుగోన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం తదనంతరం సహాయ వ్యవసాయ సంచాలకులు స్థానిక ఎరువుల దుకాణాలు తనిఖీ చేసి కొనుగోలు చేసిన రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని, బిల్లుపై రైతు సంతకాలు తీసుకోవాలని డీలర్ లకు తెలిపినారు.

# పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**రాజుపాలెం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** జాతీయ 57వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపులో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీడీవో జీ.వి. సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని తెలిపారు. డిజిటల్ గ్రంథాలయాలు, చదవటం మాకిష్టం, పోటీ పరీక్షలు గురించి విద్యార్థులకు అవగాహన తెలియజేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు.ఈనెల 14వ తేదీ నుండి విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ సిబ్బంది బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.ఎస్.ఎస్. ప్రసాద్, ఉపాధ్యాయులు వై. రాధాకృష్ణ, బి. ప్రసాద్, ఎన్. బాబు, నవోదయ హై స్కూల్, ఎస్.ఎఫ్.ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడే బాలుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**మంగళగిరి నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) ;** ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించడంలో విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ముందుంటుందని ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్ అన్నారు. బుధవారం వేమూరి మండలం దోనెపూడి గ్రామానికి చెందిన ఆరుమళ్ళ హర్ష అను ఐదు సంవత్సరాల బాబుకి రెండు కిడ్నీలు ఇన్ఫెక్షన్ రావడంతో గుంటూరు నగరంలోని బ్లోసమ్స్ మదర్ చైల్డ్ హాస్పిటల్ లో చేర్పించారు. బాబు యొక్క తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నేపథ్యంలో వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతుంటే, బ్లోసమ్స్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ సిబ్బంది విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ట్రస్ట్ ఫౌండర్ స్వాతి గౌడ్ ఆరుమళ్ళ హర్ష ఆరోగ్య పరిస్థితిని పీడియాట్రిక్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్ ని కలిసి బాబు యొక్క ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని, వైద్య ఖర్చుల నిమిత్తం దాతల సహాయంతో 20వేల రూపాయల చెక్కును హాస్పటల్ వారికి అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేసిన ప్రతి ఒక్క దాతకు విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ తరఫున ఫౌండర్ స్వాతి గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అనారోగ్యంతో వ్యక్తి మృతి

### - సభ్యులు ముందుకు వచ్చి సమాచారం తెలుసుకోవాలని కోరిన పోలీసులు



**మంగళగిరి నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) ;** కబడ్డీ వెంకటేశ్వర్లు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మంగళగిరి రైల్వే స్టేషన్ వద్ద సంచరిస్తున్నాడు. ఈ నేపథ్యంలో అంబులెన్స్ సిబ్బంది స్పందించి గుంటూరు జనరల్ ఆస్పత్రిలో చేర్పించారు. ఈ క్రమంలో ఈ నెల 16వ తేదీన వెంకటేశ్వర్లు ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలి పారు. ఇతను అనంతపురం జిల్లాకు చెందిన వాసిగా తమ విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. ఇతని మృత దేహాన్ని మార్చురీలో ఉంచినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని పోలీసులు కోరారు.

## సావిత్రికి అభినందనలు తెలిపిన గోపి శ్రీనివాస్



**మంగళగిరి నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** విజయవాడ రాష్ట్ర బీసీ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర ఓబిసి మోర్చ అధ్యక్షులు డి గోపి శ్రీనివాస్ హాజరయ్యారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేశారు. ప్రత్యేకంగా చేపించిన గజమాలతో ఆమెను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల నాగేంద్ర కుమార్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కురగంటి సతీష్, రాష్ట్ర కోశాధికారి పట్నాయక్, ఓబిసి మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ, రాష్ట్ర సంచార అర్ధసంచార జాతుల కన్వీనర్ ఆరబోలు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### వల్లాపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను సచివాలయం తనిఖీ



**బల్లికురవ నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) ;** బల్లికురవ మండలంలోని వల్లపల్లి గ్రామంలో సచివాలయం ఎంపీడీవో కుసుమకుమారి విజిట్ చేయడం జరిగింది. సదరు సచివాలయ సిబ్బందికి బయోమెట్రిక్, అటెండెన్స్, మరియు హౌస్ హెూల్డ్ సర్వే, ఎన్పిసిఎల్ సర్వేకు సంబంధించి తగిన సూచనలు జారీ చేయడం జరిగింది. గ్రామములో పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. మరియు అదే గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలను కూడా విజిట్ చేయడం జరిగినది. వారికి సంబంధించిన మధ్యాహ్నం భోజనమునకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

# వరకట్న వేధింపు కేసు నమోదు



**వేటపాలెం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** గృహ హింస కేసు నమోదైనట్లు వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు బుధవారం విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన బొజ్జా తనమ్మె కు సంవత్సర ఆరు నెలలు క్రితం చీరాల మండలం బోయినవారిపాలెం కు చెందిన నక్కల రామకృష్ణతో వివాహం జరిగిందని, గత సంవత్సరం నుంచి తన భర్త, అత్తమామలు, ఆడపడుచు అదనపు కట్నం తీసుకురమ్మని వేధిస్తున్నారని, తన భర్త రోజు తాగి వచ్చి చిత్రహింసలకు గురి చేస్తున్నారని తనమ్మె ఫిర్యాదులో తెలిపారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఆంధ్రపత్రిక

గుంటూరు బాపట్ల

గురువారం 21 నవంబరు 2024


## పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట



### పట్టణ పోలీస్ స్టేషన్లో రక్షణ కోసం నూతన వధూవరులు

**బాపట్ల జిల్లా, ప్రతినిధి,నవంబరు 20 (ఆంధ్రపత్రిక):** ఓ ప్రేమ జంట పోలీసులను ఆశ్రయించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలానికి చెందిన సుబ్బయ్య, రాజ్యలక్ష్మి గత నాలుగేళ్లుగా ప్రేమించు కుంటున్నారు. వారి పెళ్లికి పెద్దలు అంగీకరించకపోవడం వల్ల వారికి దూరంగా గుంటూరు జిల్లా మంగళగిరిలో పెళ్లి చేసుకున్నారు. అనంతరం రక్షణ కోసం పోలీసు లను ఆశ్రయించారు. అమ్మాయి తరపు బంధువులు వల్ల తమకు తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ వినోద్ కుమార్‌ను కలిసి తాము ఇద్దరము మేజర్లమని మాకు రక్షణ కల్పించాలని కోరినట్లు ప్రేమ జంట తెలిపారు.

## ద్విచక్ర వాహనదారులకు ఇసుక ట్రాక్టర్‌లతో తప్పని తిప్పలు

**బెల్లంకొండ, నవంబరు 20 (ఆంధ్రపత్రిక):**అను నిత్యం ఇసుక ట్రాక్టర్‌లు అచ్చంపేట, క్రోసూరు మండలాల నుండి తదితర ఏరియాలకు రోజుకు సుమారు 50 నుంచి ఆ పైన ట్రాక్టర్‌లు వస్తూ ఉండటంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వన్నాయ పాలెం చంద్రాజు పాలెం, మాచాయపాలెం,పాపాయ పాలెం, మన్నె సుల్తాన్ పాలెం, బెల్లంకొండ మండల కేంద్రం గుండా కొత్త పాలెం, నాగిరెడ్డి పాలెం, రాజుపాలెం, గంగిరెడ్డి పాలెం చౌటపాపాయ పాలెం, పిడుగురాళ్ల, తదితర ఏరియాలకు ఇసుక ట్రాక్టర్‌లుపై పట్టలు కట్టకుండా అతివేగంతో వెళుతూ ఉండటంతో ద్విచక్ర వాహనదారులు ప్రయాణికులు కళ్ళల్లో దుమ్ము ధూళితో ఇసుక పడి ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేగంగా వెళుతూ ట్రాక్టర్ల డ్రైవర్లకు లైసెన్స్‌లు ఉన్నాయో లేవో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పట్టలు కట్టకుండా ఇసుకను తరలి స్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజా శ్రేయస్సు రవాణాకు ఆటంకం కలగకుండా చూడాలని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ మురళి



**బాపట్ల ప్రతినిధి, నవంబరు 20 (ఆంధ్రపత్రిక):**పాఠశాలల నిర్వహణ సరిగా ఉండాలని, విద్యార్థులు చక్కగా చదువుకునే అవకాశాలు కల్పించాలని కలెక్టర్ జె.వెంకట మురళి పేర్కొన్నారు. చెరుకుపల్లి మండలంలోని చెరుకుపల్లి, గుల్లపల్లి, కావూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, బాపట్ల పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెరుకుపల్లి మండలంలో చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు కె.లక్ష్మీనారాయణను ఆ పాఠశాలకు సంబంధించి టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలు, పేరెంట్ మీటింగ్ నిర్వహణ, పాఠశాల క్రీడా ప్రాంగణం వివరాలు, ఆ ప్రాంగణం వ్యాసార్థం, పాఠశాల కాంపౌండ్ వాల్ పడిపోవుటకు గల కారణాలు, పునఃనిర్మాణానికి తీసుకున్న చర్యలు, టాయిలెట్ల పరిశీలన వాటి నిర్వహణ, మధ్యాహ్న భోజనానికి సంబంధించి వంట గది పరిశీలన,తరగతి గదుల పరిశీలన, విద్యార్థుల సామర్థ్యం పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తదుపరి చెరుకుపల్లి మండలం గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఆ పాఠశాల నిర్వహణపై కలెక్టర్ ఆరా తీశారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది యొక్క వివరాలు, పాఠశాల యొక్క ల్యాబ్ సందర్శన, ల్యాబ్‌లోని పరికరాల వివరాలు వాటి యొక్క పనితీరు ల్యాబ్ యొక్క ఉద్దేశం, వినియోగంపై ఉపాధ్యాయులకు సూచన చేశారు. వంటగది, డైనింగ్ హాల్, కంప్యూటర్ రూమ్, తరగతి గదుల పరిశీలన, పరిసరాల పరిశీలన, ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు గదుల పరిశీలించారు.

కావూరి ఉన్నత పాఠశాల సందర్శించి టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ వివరాలు, ఆయాతరగతులలో విద్యార్థుల సంఖ్య, పాఠశాల పనితీరు, వంటగదిని పరిశీలించారు. టాయిలెట్ల పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. తల్లిదండ్రుల సమావేశల నిర్వహణపై పాఠశాల ప్రధానోపాధ్యాయుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాపట్ల, పురపాలక సంఘ ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థుల యొక్క సంఖ్య, ప్రస్తుత హాజరైన విద్యార్థుల సంఖ్య, ఆటస్థల పరిశీలన, విస్తీర్ణం, క్రొత్తగా నిర్మాణం చేపట్టిన భవన వివరాలపై ఆరా తీశారు. భవనం త్వరగా పూర్తి చేయడానికి గుత్తేదారుడికి ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఇన్ ఛార్జ్ జిల్లా విద్యా అధికారి చీరాల ఉప విద్యా అధికారి ఎ.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా సీఎం సహాయనిధి: ఎమ్మెల్యే వర్మ



**బాపట్ల ప్రతినిధి,నవంబరు 20 (ఆంధ్రపత్రిక):** అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల పట్టణంలోని రైలు పేటకి చెందిన పోతన రాజ్యలక్ష్మికి వైద్యఖర్చుల నిమిత్తం రూ.4లక్షల చెక్కును బాధితులకు ఎమ్మెల్యే వర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని నిర్మించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### - కమిషనర్ పులి శ్రీనివాసులు



**కార్పొరేషన్, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**నగరంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ నల్లకుంట, రామిరెడ్డి నగర్, రవీంద్ర నగర్, శ్యామల నగర్, పట్టాభిపురం, రత్నగిరీ నగర్, జన్మభూమి నగర్ తదితర ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి రోడ్లు, డ్రైన్లను ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు అక్కడే ఉండి పనులను పరిశీలించాలన్నారు. పనులను ప్రత్యక్ష పరిశీలన చేసిన అనంతరం బిల్లుల చెల్లింపుకు ప్రాసెస్ చేస్తామని తెలిపారు. చేపట్టిన పనులు నిర్దేశిత గడువుకు ముందే డ్యామేజి జరిగితే సంబందిత కాంట్రాక్టర్, పర్యవేక్షణ చేసిన ఇంజినీరింగ్ అధికారులు భాధ్యత వహించాలని స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటు చేసే రోడ్లకు తప్పనిసరిగా డ్రైన్ల నిర్మాణం కూడా చేపట్టాలని, డ్రైన్ టు డ్రైన్ ఉండేలా ప్రతిపాదనలు ఉండాలన్నారు. కల్వర్ట్‌లపై మ్యాన్ హోల్స్ ఉండాలన్నారు.నల్లకుంట 8వ లైన్, శ్యామల నగర్ జీరో లైన్లలో నూతన కల్వర్ట్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఏఈలను ఆదేశించారు. రామిరెడ్డి నగర్‌లోని పలు ప్రాంతాల్లో రోడ్ల మీదకు ర్యాంప్‌లు ఉండడం, భవన నిర్మాణ వ్యర్ధాలు రోడ్ల పక్కన ఉండడంపై స్థానికుల ఫిర్యాదు మేరకు స్థానిక 94 వార్డ్ సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి ఎస్కే.అస్మాకి షోకాజ్ నోటీసు ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులతో మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం తమ సచివాలయం పరిధిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. అడ్మిన్, ఎమినిటి కార్యదర్శులు ఆస్తి, నీటి పన్ను బకాయిల వసూళ్లకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అనంతరం బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య వాకింగ్ ట్రాక్ ని పరిశీలించి, ట్రాక్ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో స్థానిక వాకర్స్ అసోసియేషన్ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కమిషనర్‌ని శాలువాతో సత్కరించారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డిఈఈలు మధుసూదన్, రమేష్ బాబు, శ్రీనివాస్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైభవంగా మహా రుద్రాభిషేకం



**దాచేపల్లి, నవంబరు 20 (ఆంధ్రపత్రిక):**నగర పంచాయతీ దాచేపల్లిలో మహాదేవుని లక్షా రుద్రా భిషేకం వైభవంగా జరిగింది.కార్తీక మాసం సందర్భంగా పట్టణం లోని బొడ్రాయి సెంటర్ వద్ద మెయి న్ బజార్‌లో ఏర్పాటు ప్రత్యేక మంటపంలో మంగళవారం రాత్రి వైభవంగా రుద్రాభిషేకం జరిగింది. రుద్రాభిషేకంకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ పాల్గొన్నారు. కూటమి నాయకులు అంబటి నవకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా రుద్రాభిషేకం కార్యక్రమం లో నిఖిల్ మహాదేవుడు పరమశివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి లక్షా రుద్రాభిషేకం ప్రారం భించారు. ప్రజలందరూ ఆ మహాదేవుని ఆశీస్సులతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని దేవదేవుని కోరుకున్నట్లు నిఖిల్ తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రతి భక్తుడి చేత రుద్రాక్షలతో అభిషేకం చేయించారు.అభిషేకం చేసిన రుద్రాక్షలను, తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ స్వాములు, కూటమి నాయకులు తోట వెంకటేశ్వర్లు, అంబటి శేషగిరిరావు, కొప్పుల గిరి,మునగా నిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పత్తిపాటి పోటీ పడితే,,, అవినీతిలో విడుదల రజిని పోటీపడ్డారు

### బత్తినేని శ్రీనివాసరావు.



**నాదెండ్ల,నవంబరు 20 (ఆంధ్రపత్రిక):**చిలకలూరిపేట నియోజకవర్గంలో అభివృద్ధిలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు పోటీ పడితే, అవినీతిలో మాజీ మంత్రి చిలకలూరిపేట వైసిపి ఇన్చార్జి విడుదల రజని పోటీపడ్డారని పల్నాడు జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి బత్తినేని శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం శ్రీనివాసరావు తన కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ మాజీమంత్రి విడుదల రజిని కూటమి ప్రభుత్వంపై మాట్లాడిన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గం ప్రజలు 2019 ఎన్నికల్లో వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా పనిచేసే నిన్ను నమ్మి గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు ఏమైనా అభివృద్ధి చేసినట్లుగానే కనీసం పురుషోత్తపట్నం గ్రామానికి అయినా అభివృద్ధి చేసిన దాఖలాలు ఎక్కడా లేవు అన్నారు. పురుషోత్తపట్నం గ్రామంలో స్వాతంత్ర సమరయోధుల సమాధులు పగలగొట్టి వాటి స్థలాలను ఆక్రమించుకుంది మీ కుటుంబం కాదా అని ప్రశ్నించారు. బోగేరు వాగు గొర్రెల మండి వద్ద ప్రజలు నడిచే రహదారిని మూసివేసి అడ్డంగా గోడ కట్టిన చరిత్ర మీది కాదా అన్నారు.పేద ప్రజల నివాసం కోసం కేటాయించిన జగనన్న కాలనీ సైతం,కోట్లాది రూపాయలు అక్రమాలకు పాల్పడింది మీరు కాదా అన్నారు. గ్రానైట్ ఫ్యాక్టరీ దగ్గర కోట్లాది రూపాయలు మామూలు వసూలు చేసింది ఘనత నీకే దక్కింది. చిలకలూరిపేట నియోజకవర్గంలో రేషన్ మాఫియా నడిపించింది మీరు కాదా అని ఎదవ చేశారు. ఎడవల్లి ఎస్సీ, ఎస్టి పేద ప్రజల భూముల గోల్మాల్ సంగతి నీకు తెలియదా, మట్టి ట్రాక్టర్లు మరియు లారీలు దగ్గర మామూలు వసూలు చేసింది మీరు కాదా అన్నారు.చివరకు ఇసుక ట్రాక్టర్లు కూడా వదలకుండా వారి కష్టాన్ని దోచుకుంది మీరే అన్నారు. మీ సేవలు ఇక చాలు అని మిమ్మల్ని చిలకలూరిపేట నియోజకవర్గం ప్రజలు ఎలా ఆదరిస్తారు అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో అభివృద్ధి చేయడంలో పత్తిపాటి పుల్లారావుకి,విడుదల రజనీకి నక్కకి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది అన్నారు. నియోజకవర్గ ప్రజలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి సుఖసంతోషాలతో ఉన్నారన్నారు.మీరు చిలకలూరిపేట ఇన్చార్జిగా వస్తున్నారంటే మళ్ళీ భయభ్రాంతులకు ప్రజలు గురవుతున్నారు అన్నారు.మీ తప్పులు తెలుసుకొని దయచేసి వాస్తవాలు మాట్లాడాలని కోరుతున్నామన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అయిదు నెలల్లోనే నియోజకవర్గానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.పారిశుద్ధ పనుల్లో కానీ, మంచినీటి సదుపాయాల కానీ,అక్రమలను తొలగించడం కానీ,రోడ్లు వేయటంలో కానీ,రైతులకు సాగు నీరు అందించడంలో, రైతులకు పంటల గిట్టుబాటు ధరను కల్పించడంలో, పేద ప్రజల ఆరోగ్యం కాపాడే విషయంలో,సీఎం రిలీఫ్ ఫండ్లు,ఎల్ఓసిలు, ఆరోగ్యశ్రీ పథకాలలో, ఎన్నో మెడికల్ రియంబర్స్మెంట్లు ఇవ్వటం జరిగింది అన్నారు.ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు ఎంతో కృషి చేస్తున్నారన్నారు.ఇది వాస్తవాలనే ఇప్పటికైనాను విడుదల రజిని గ్రహించాలని కోరుతున్నామన్నారు.

## వృద్ధాశ్రమాల్లో దుప్పట్లు పంపిణీ, అన్నదానం



**దాచేపల్లి, నవంబరు 20 (ఆంధ్రపత్రిక):** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలానికి చెందిన ప్రముఖ పెయింట్స్ కంపెనీ టెక్నోటెక్ పెయింట్స్ అధినేత ఆకూరి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా బుధవా రం గురజాల, తుమ్మల చెరువులలోని వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీతో పాటు అన్నదానం చేశారు. దాచేపల్లి మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి హైదరాబాద్‌లో టెక్నో టెక్ పేరుతో పెయింట్స్ కంపెనీ ప్రారంభించారు. అనతికాలంలోనే ప్రముఖ కంపెనీగా పేరొందింది.ఈ నేపథ్యంలో ఆయన ప్రతి పుట్టినరోజున సేవ కార్యక్రమాల్లో భాగంగా వృద్ధులు, అనాధలకు దుస్తులు పంపిణీతో పాటు అన్నదానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా తుమ్మల చెరువులోని మరియమ్మ వృద్ధాశ్ర మం, గురజాలలోని అనిగ్రేస్ వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు దుప్పట్లు పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మందపాటి రమేష్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, ఆకూరి వెంకటరెడ్డి, ఆళ్ళ రామకృష్ణారెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, నాళం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రైతులు పత్తిలో ఎక్కువ తేమ శాతం లేకుండా చూడాలి

### - ఏవో హరిప్రసాద్



**నాదెండ్ల నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**రైతులు తమ పత్తిని అమ్ముకునే సమయంలో పత్తిలో ఎక్కువ తేమ శాతం లేకుండ ఆరబెట్టుకొని తీసుకుపోవాలని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ అన్నారు. మండలంలోని తూబాడు,చిరుమామిళ్ల గ్రామాల్లో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ పత్తి తేమ లేకుండా నాణ్యతగా ఉన్నట్లయితే ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్ మద్దతు ధర 7,521/- గా ధర పలుకుతుంది అన్నారు. తేమశాతం 8 నుండి 12 శాతం వరకు ఉంటే అదే ధర పలుకుతుంది అన్నారు. రైతులు తమ పత్తిని ప్లాస్టిక్ సంచుల్లో తీసుకుపోరాదు అన్నారు. గోన సంచులు కానీ, విడిగా లూజుగా గాని తీసుకుపోవాలి అన్నారు. కొంతమంది రైతులు పత్తిలో కామ శాతం ఎక్కువ ఉన్న పత్తిని సీసీఐ కేంద్రానికి తీసుకుపోవటంతో వారు ఆ పత్తిని కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తున్నారన్నారు. ప్రతి రైతు ఇది గమనించి తేమను లేకుండా పత్తిని ఆరబెట్టుకొని తీసుకుపోవాలన్నారు. దీంతోపాటు పత్తిలో కాయ కూడా లేకుండా చూసుకోవాలన్నారు. పశువైద్యాధికారి సాంబశివారెడ్డి మాట్లాడుతూ రైతులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రెండు హెచ్ పి సెట్టర్ 40% రాయితీపై ఎస్సీ, ఎస్టిలకు అందిస్తారన్నారు. మరిన్ని వివరాలు కావాల్సినవారు దగ్గరలోనే పశువైద్యాధికారిని అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, బిఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## మారుతున్న బతుకులు.. గాలివాటి జీవితాలు



**నాదెండ్ల, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** వాహ నాల్లో ఇంధనంతో పాటు టైర్లలో గాలి కూడా అంతే అవసరం, అప్పుడే వాహనం ముందుకు కదులుతుంది. ప్రయాణంలో మార్గమధ్యలో టైర్లకు పంచర్ అయితే అది చెప్పుకోలేని బాధ, పంచర్ వేయించాలంటే వాహనాలు మధ్యలోనే వదిలేసి టైర్ మూసుకుని కొన్ని కిలోమీటర్ల దూరం టైర్ల కొట్టు కొరకు వెతుక్కుంటూ వెళ్లవలసింది. వాహనాలకి పంచర్ పడ్డ టైర్‌కి పంచర్ వేసి గాలి పెట్టేందుకు జాతీయ రహదారుల వెంట చిన్న చిన్న బడ్డీ కొట్టులుగా గాలి మిషన్లు పెట్టుకుని టైర్లకు పంచర్లు వేసే వారి జీవితాలు నేటికీ గాలివా టు జీవితాలుగా మిగిలిపోతున్నాయి. రోజు రాత్రింబవళ్లు బడ్డీ కొట్టు వద్ద కాలం గడిపినప్పటికీ ఒక్కొక్క రోజు రూపాయి కూడా జేబులోకి రావడం లేదని దీంతో కుటుంబాలు గడవక పలు కష్టాలు ఎదుర్కొక తప్పటం లేదని, టైర్లు కొట్టు వాళ్ళు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది యువకులు గాలి మిషన్లు కొనుక్కునేందుకు ఆర్థిక స్తోమత లేక ఎక్కడో ఒకచోట యజమాని వద్ద కూలికి పనిచేస్తున్నారు. యజమానిచ్చే అరవ కొరవతో జీతంతో కుటుంబాలు గడవక బతుకు బారంగా వెల్లదిస్తున్నారు. ఒకప్పుడు సైకిల్ వేసేవాళ్ళు 20/-, మోటార్ సైకిల్‌కి 50/-, బస్సులకి లారీలకు 100/-రూపాలు ఇచ్చినప్పటికీ పంచర్లు వేసే సామాన్లు కొనుగోలు చేయాలంటే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దీంతో ఆదాయం కోల్పోయి బ్రతుకులు భారంగానే కొనసాగుతున్నాయని పంచర్లు వేసే వ్యక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అరండల్ పేట ఫ్లైఓవర్ విస్తరణకు సహకరిస్తాం

### - కమిషనర్‌తో ఏఈఎల్‌సి, ఆర్.సి.యం ప్రతినిధులు..



**కార్పొరేషన్, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):**గుంటూరు నగరవాసుల చిరకాల వాంఛ శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణంకు అనుమతులు రావడం సంతోషమని, నిర్మాణానికి సంపూర్ణంగా సహకరిస్తామన్న ఏఈఎల్సి, ఆర్సిఎం సంస్థలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. బుధవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో ఏఈఎల్సి, ఆర్సిఎం ప్రతినిధులతో సమావేశం జరిగింది. తొలుత ఆర్ అండ్ బి అధికారులు ఆర్ఓబి నిర్మాణ ప్లాన్‌ని, జిఎంసి పట్టణ ప్రణాళిక అధికారులు ప్రభావిత భవనాల వివరాలు, జిఎంసి నుండి అందించే నష్ట పరిహారం వివరాలను వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ఎదురు చూస్తున్న శంకర్ విలాస్ ఆర్ఓబికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదం తెలిపినందున నిర్మాణం కోసం రోడ్ విస్తరణ 120 అడుగులకు చేపట్టనున్నామన్నారు. ఇప్పటికే అరండల్ పేట, బ్రాడిపేట వైపు ప్రభావిత భవనాల యజమానులతో సమావేశమయ్యామన్నారు. ఆర్ఓబి నిర్మాణంకు ఏఈఎల్సి, ఆర్సిఎం ప్రతినిధులు సహకరిస్తామని ముందుకు రావడం అభినందనీయమని, ఆయా సంస్థలకు చట్ట పరంగా అందాల్సిన నష్ట పరిహారాలను త్వరితగతిన అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏఈఎల్సి, ఆర్సిఎం ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్ఓబి నిర్మాణంకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. భవనాలకు తగిన నష్ట పరిహారం వేగంగా అందేలా చూడాలని, తొలుత భవనాలు ఏ మేరకు ప్రభా వితం అవుతాయో మార్కింగ్ చేయాలని కమిషనర్‌ని కోరారు. సమా వేశం సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపి రెహ్మాన్, సిస్టర్ ఇన్నాసమ్మ, డాక్టర్ ఆని, (సెయింట్ జోసఫ్), డాక్టర్ కెవిఎల్ శాస్త్రి, కె.మోసెస్ ఆర్నాల్డ్ (ఏఈఎల్సి), డాక్టర్ కనపాల జోసఫ్ (ఏసి కాలేజి), టి.రవి మోహన్ రెడ్డి (సెయింట్ జోసఫ్ హాస్పిటల్), టి.రితేష్ (జెఎంజె) తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి డిజిటల్ లైబ్రరీపై అవగాహన కలిగి ఉండాలి

### - గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు



**పెదకూరపాడు, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** నేటి సమాజంలో ప్రతి విద్యార్థి డిజిటల్ లైబ్రరీలపై అవగాహన కలిగి ఉండాలని పెద్దకూరపా డు గ్రామ సర్పంచ్ గుడిపూడి రాజు కోరారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పెదికూరపాడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి శాఖా గ్రంథాలయం నందు డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుస్తక పఠనంపై ఆసక్తి చూపాలన్నారు.విజ్ఞానాన్ని పెంపొం దించుకొని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కొర్రపాటి వాణి, మహిళా కానిస్టేబుల్ విమల, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన

### అటవీశాఖ ద్వారా 63 వేల మొక్కలు



**బాపట్ల ప్రతినిధి, నవంబరు 20 (ఆంధ్రపత్రిక):** మనందరం ప్రకృతిని ప్రేమిద్దాం,... కాపాడదాం,.. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందిద్దామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం బుధవారం సూర్యలంక సమీపంలోని నగరవనంలో జరిగింది. జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటగా మరి కొంత మంది జిల్లా అధికారులు ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులంతా సహపంక్తిభోజనం చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఆగస్టు 30 నుంచి వన సమారాధన వరకు విస్తృతంగా మొక్కలు నాటాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారని జిల్లా కలెక్టర్ చెప్పారు. రాబోయే తరాలకు మంచి పర్యావరణం అందించడానికి ఇప్పుడు నాటే మొక్కలు ఎంతో ఉపయుక్తం అవుతాయన్నారు. మనందరం ప్రకృతిని ప్రేమించి చెట్లను, జంతువులు, పక్షులను సంరక్షించాలన్నారు. వనాలను రక్షించుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. పరిశ్రమల స్థాపనలతో గడిచిన 155 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా రెండు డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగిందన్నారు. ఉష్ణోగ్రతలలో మార్పులను నియంత్రించాలంటే విస్తృతంగా మొక్కలు నాటాలని గ్లోబల్ వార్మింగ్ ప్రకటించిందన్నారు. వన సంరక్షణపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అటవీశాఖ ద్వారా 63 వేల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఇతర శాఖల ఆధ్వర్యంలోనూ జిల్లాలో విస్తృతంగా మొక్కలు నాటాలని చెప్పారు. ముఖ్యంగా సూర్యలంక బీచ్ లో అందమైన వనం ఏర్పాటు లక్ష్యంతో అధికారులు ముందుకు సాగాలన్నారు. బీచ్‌ల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తే పర్యాటకుల సంఖ్య పెరుగుతారని, పర్యావరణం పచ్చగా ఉంటే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పర్యావరణం కాపాడటంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పరిశుభ్రత పాటించడానికి అధికారులంతా కంకణబద్ధులు కావాలన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు జరపడం సంతోషదాయ కమన్నారు. అధికారులంతా వనంలో కొంత సమయం గడిపేలా కార్తీక వన సమారాధన నిర్వహించడం అభినందనీయమని జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ అన్నారు. అధికారులంతా భక్తి భావంతో కార్యక్రమంలో పాల్గొన్నారని, తద్వారా మరింత ప్రత్యేకత సంతరించుకుందన్నారు. మనకు, మన కుటుంబానికి, జిల్లా ప్రజలకు మంచి జరగాలని కార్తీక వన సమారాధన జరుపుకోవడం సంతోషదాయకమని జిల్లా అటవీ శాఖ అధికారి భీమయ్య చెప్పారు. కార్తీక వన సమారా ధనలో ఒకరోజు చెట్ల కింద భోజనం చేయడం మంచి సంప్రదాయంగా కార్యక్రమాలు జరగడం శుభ పరిణామం అని బాపట్ల ఆర్డిఓపి గ్లోరియా చెప్పారు. ప్రతి ఒక్కరూ సముద్రంలో పుణ్యస్నానాలు ఆచరించి, భవిష్యత్తు కొరకు పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ప్రజల తరపున పోరాడాలి

(మొదటిపేజీ తరువాయి)

వైసీపీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని, వారు ఎమ్మెల్యేలుగా కొనసాగేందుకు అనర్హులని "బీసీ యువజన పార్టీ" అధినేత రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. అందరూ రాజీనామా చేసి, కానీసం సగం మంది గెలిచినా మీ డిమాండ్ కు ప్రజల మద్దతు ఉన్నట్టేనని సవాల్ చేశారు.ప్రజాస్వామ్య భారతదేశంలో అన్ని పార్టీలకు, నాయకులకు మీ ద్వారా ఓ గొప్ప కనువిప్పు కలిగింది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని విర్రవీగి.., అధికార మదంతో వ్యవహరించి.., అవినీతితో సహా అధికార దుర్వినియోగానికి పాల్పడితే ప్రజలు ఎంతగా తిరస్కరిస్తారో.. ఎంత అదఃపాతాళానికి తొక్కేస్తారో మీ ద్వారానే నిరూపితమైంది..! 151 సీట్లతో గెలిచి నియంత పాలన సాగించి ఆంధ్ర ప్రదేశ్ లో మరో విధానాన్ని ప్రవేశపెట్టి దారుణంగా ప్రజలచేత ఛీత్కరించబడ్డారు. అయినా మీ ఆలోచనల్లో పరిణితి రాలేదు..!మీ పార్టీకి 11 సీట్లు ఇవ్వడం అనేది ప్రజాతీర్పు. దీన్ని గౌరవించి శాసనసభకు హాజరై ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాల్సిన మీరు.. ప్రజల తరపున పోరాటం చేయాల్సిన మీరు "ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తాను అనే కుంటిసాకుతో.. దాని కోసం వెంపర్లాడుతుంటే ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు నవ్వుకుంటున్నారు. మీకు ఈ ఐదేళ్లు ప్రతిపక్ష హోదా ఎలాగూ రాదూ.., మీరు కూడా అసెంబ్లీకి వెళ్లే ఉద్దేశంతో లేరు, కాబట్టి మీరు, మీ పార్టీ ఎమ్మెల్యేలు 11 మంది నైతికంగా ఎమ్మెల్యే పదవులకు అనర్హులు. కాబట్టి వెంటనే మీ అందరూ మీ పదవులకు రాజీనామా చేయాలనీ "భారత చైతన్య యువజన పార్టీ" డిమాండ్ చేస్తుంది.. మీ పార్టీకి ఈ రాష్ట్రంలో ఇంకా మనుగడ ఉంటుందని మీరు భావిస్తే వెంటనే రాజీనామా చేసి మళ్ళీ ప్రజాతీర్పు కోరండి. మీకున్న ఈ 11 సీట్లలో సగం సీట్లు గెలుచుకున్నా (అంటే కనీసం 5 సీట్లు గెలుచుకున్నా) మీకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని మా బీసీ వై పార్టీ కూడా మీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. మీ పోరాటానికి మద్దతిస్తుంది. కాబట్టి మీరు, మీ పార్టీ శాసనసభ్యులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# కర్నూలులో ఎపి హైకోర్టు బెంచ్ ఏర్పాటు..?

(మొదటిపేజీ తరువాయి)

సీఎం కార్యాలయం నుంచి న్యాయశాఖకు వచ్చిన లేఖతో ప్రక్రియను న్యాయశాఖ మొదలుపెట్టింది. బెంచ్ ఏర్పాటుకు సంబంధించి హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్‌కు న్యాయశాఖ కార్యదర్శి సునీత లేఖ రాశారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలు కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి హైకోర్ట్‌లో దాఖలైన కేసులు వివరాలు ఇవ్వాలని న్యాయశాఖ కార్యదర్శి కోరారు. బెంచ్ ఏర్పాటు చేయాలంటే ఈ నాలుగు జిల్లాల నుంచి 1/3 కేసులు ఉండాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర మొత్తం జనాభాలో 4.95 కోట్లు ఉండగా అందులో రాయలసీమలో రీజియన్‌లో 1.59 కోట్ల మంది ఉన్నారని అధికారులు పేర్కొన్నారు. అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో 25 శాతం మంది ఈ రీజియన్‌లో ఉన్నారని ప్రభుత్వం వెల్లడించింది. దేశంలో ఇప్పటికే 7 రాష్ట్రాల్లో హైకోర్ట్ బెంచ్‌లు ఏర్పాటు చేశారని అధికారులు గుర్తుచేశారు. రాయలసీమ రీజియన్ నుంచి నేరుగా రాజధానికి వచ్చేందుకు రవాణా సౌకర్యం కూడా సరిగా లేదని అధికారులు పేర్కొన్నారు. హైకోర్ట్‌లో ఈ రీజియన్ నుంచి వచ్చిన కేసుల్లో రెండు లేదా మూడు ఏళ్ల కంటే పెండింగ్‌లో ఉన్న వివరాలు కూడా ఇవ్వాలని అధికారులు కోరారు. దీనిపై సమగ్ర సమాచారం ఇవ్వాలని హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్‌ను న్యాయశాఖ కార్యదర్శి సునీత కోరారు. ఇటీవల న్యాయశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్ష సమావేశంలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని అన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు, మంత్రివర్గ సమావేశంలో దీనిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నట్లు వెల్లడించారు. జూనియర్ న్యాయవాదులకు గౌరవ వేతనం కింద నెలకు రూ.10 వేలు అందిస్తామని చెప్పారు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన ఈ హామీని అమలుచేసే ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

# అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో గందరగోళం

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టారు. అయితే ప్రశ్నోత్తరాల విష యంలో సభలో అయోమయం నెలకొంది. ఒక శాఖకు సంబంధించిన ప్రశ్నలు వేరే శాఖలకు వెళ్లడంపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఉభయసభల్లో మంత్రికి ఒకే ప్రశ్న రావడంపైనా మండిపడ్డారు స్పీకర్. ఈ అయోమయానికి కారణం అధికారుల నిర్లక్ష్యమే స్పీకర్ ఆగ్రహించారు. అధికారులు తమ శాఖకు వచ్చిన ప్రశ్నలను వేరే శాఖలకు ఎలా పంపుతారంటూ స్పీకర్ ప్రశ్నించారు. ఇళ్ళ స్థలాల, ఇళ్లు పంపిణీకి సంబంధించిన ప్రశ్న రెవెన్యూకు ఎలా వేస్తారని స్పీకర్ అడిగారు. అధికారులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే గోదావరి పుష్కరాల పనులు విషయంలో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుకు ప్రశ్న వెళ్లింది. ఇదే సమయంలో మండలిలో గాలేరు నగరి, హంద్రీనీవా అనుసంధాన ప్రాజెక్టుపై ప్రశ్న ఇచ్చారు. దీనిపైనా స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకే మంత్రికి ఉభయసభల్లో ఎలా ప్రశ్న వేస్తారనే క్వశ్చన్ చేశారు. ఉభయ సభల్లో మంత్రికి ఒకే సమయంలో ప్రశ్న రావడంపై విస్మయం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరుతో ప్రశ్నత్తరాల సమయంలో సభలో కాసేపు అయోమయ పరిస్థితి నెలకొంది.కాగా.. శాసనసభ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇవ్వనున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతిపై సంతాప తీర్మానం చేయనున్నారు. రూల్ 344 కింద కూటమి ప్రభుత్వం 150 రోజుల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శాసన సభలో చర్చించనున్నారు. ఈరోజు సభలో పలు బిల్లులను కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నారు. విశాఖ రుషికొండపై నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై స్వల్పకాలిక చర్చ జరుగనుంది. అలాగే నూతన మద్యం పాలసీపై సభలో మంత్రి కొల్లు రవీంద్ర స్టేట్‌మెంట్ ఇవ్వనున్నారు.

# అప్పులపై తప్పుడు లెక్కలు..

**అమరావతి,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** నాలుగు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తుందనగా బడ్జెట్ ప్రవేశపెట్టారని, అసలు లెక్కలు బయటపెట్టాల్సి వస్తుందనే ఆలస్యంగా పెట్టారని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్‌పై వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి సర్కార్ అబద్ధాల మీద అబద్ధాలు చెబుతున్నారని విరుచుకుపడ్డారు.ముఖ్యంగా బడ్జెట్ చూస్తే బాబు ఆర్గనైజ్డ్ క్రైమ్ తెలుస్తున్నట్లు కనిపిస్తోం దని, హామీలు ఎగ్గొట్టడానికి బాబు అబద్ధాలకు రెక్కలు కట్టారంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. చంద్రబాబు అన్నీ వక్రీకరించి అబద్ధాలు చెబుతున్నారన్నారు. బాబు హయాంలో కన్నా వైఎస్సార్‌సీపీ హయాంలో తలసరి ఆదాయం పెరిగిందని జగన్ స్పష్టం చేశారు. జాతీయ సగటు కన్నా ఏపీ సగటు వృద్ధి రేటు ఎక్కువగా ఉందని తెలిపారు. లేని అప్పులు ఉన్నట్టుగా అబద్ధాలకు రెక్కలు కట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పే మాటలకు పొంతన ఉండటం లేదన్న జగన్,వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా లక్షా 30వేలు ఉద్యోగాలు ఇచ్చామని, ఆర్టీసీలో 50 వేల ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, ఆర్టీసీ కార్మికుల్లో వెలుగులు నింపామన్నారు. 2.66 లక్షల వలంటీర్ల నియామకాలు చేశామన్న జగన్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క ఉద్యోగమైనా ఇచ్చారా? అని జగన్ ప్రశ్నించారు.వైసీపీ హయాంలో ఆరోగ్యశ్రీలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, ఆరోగ్యశ్రీ చికిత్సలు పరిమితి 25 లక్షల రూపా యలకు పెంచామన్నారు. గత 4 నెలల నుంచి జీతాలు అందడం లేదని 108 ఉద్యోగాలు ధర్నాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

# చిదంబరానికి హైకోర్టులో ఊరట

(మొదటిపేజీ తరువాయి)

కోర్టులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను జనవరి 22కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ మనోజ్ కుమార్ ఓహ్రి పేర్కొన్నారు. ఈ కేసులో వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.చిదంబరం తరపున సీనియర్ న్యాయవాది ఎన్ హరిహరన్, అర్షదీప్ సింగ్ ఖురానా, అక్షత్ గుప్తా వాదనలు వినిపించారు. మాజీ కేంద్రమంత్రిపై ప్రాసిక్యూషన్‌కు ఎలాంటి అనుమతి లేకపోవడంతో ప్రత్యేక న్యాయమూర్తి మనీలాండరింగ్‌కు సంబంధించిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకున్నారని.. ఆయనపై వచ్చిన ఆరోపణలు అధికారిక విధులతో సంబంధం లేదని.. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు అనుమతి అవసరం లేదని ఈడీ న్యాయవాది అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ క్రమంలో మధ్యంతర ఉపశమనం కల్పించాలని.. ట్రయల్ కోర్టులో కొనసాగుతున్న విచారణపై స్టే విధించాలని చిదంబరం కోరారు. ఎయిర్‌సెల్–మ్యాక్సిస్ కేసులో చిదంబరం, కార్తీలపై సీబీఐ, ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌లపై ట్రయల్ కోర్టు నవంబర్ 27, 2021న విచారణ చేపట్టి, సమన్లు జారీ చేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ 197 (1) ప్రకారం ప్రాసిక్యూషన్ కోసం అనుమతి పొందడం తప్పనిసరని.. ఈడీ ఇప్పటి వరకు ప్రాసిక్యూషన్‌కు అనుమతి తీసుకోలేదని చిదంబరం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రస్తుతం, అభియోగాల పరిశీలన కోసం ట్రయల్ కోర్టు ఎదుట ప్రొసీడింగ్స్ ఫిక్స్ అయ్యాయని లాయర్ తెలిపారు. 2006లో చిదంబరం కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఎయిర్‌సెల్–మ్యాక్సిస్ ఒప్పందానికి అనుమతి లభించింది.

# 'మహా'లో ప్రశాంతంగా ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మరోవైపు జారండ్ అసెంబ్లీ ఎన్నికలకు కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఇక్కడ పోలింగ్ జోరుగా సాగుతోంది. ఉదయం 11 గంటల వరకూ 31.37 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

# భవిష్యత్ ఎజెండా సిపిఎస్ రద్దు

**న్యూఢిల్లీ,నవంబర్ 20 :** సిపిఎస్ రద్దు ఇప్పుడు ఎన్నికల ఎజెండాగా మారింది. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలకు లెఫ్ట్ పార్టీలతో పాటు అన్ని వర్గాలు మద్దతుగా నిలుస్తున్నాయి. మహారాష్ట్ర, జార్ఖండ్‌లో కూడా దీని ప్రభావం కనిపిస్తోంది. ఈ క్రమంలో ఉద్యోగులు ఎవరివైపు మొగ్గు చూపుతారన్న ఆసక్తి పెరిగింది. ఈ రెండు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు అంశాన్ని ఎజెండా పైకి తెచ్చారు. ఇక్కడ బిజెపి ఓటమి పాలైతే సిపిఎస్ రద్దుకు సానుకూల పరిస్థితి ఏర్పడవచ్చు. ఇప్పుడు దేశంలో ఓపిఎస్ అమలవుతున్న రాష్ట్రాల సంఖ్య ఐదుకు చేరింది. జమిలి ఎన్నికలు వస్తే సిపిఎస్ సమస్యను ఎన్నికల ఎజెండాగా మార్చాల్సిన అవసరముంది.

# టూరిజం పాలసీకి కేబినెట్ ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల నుంచి రెండేళ్లకి కుదిస్తూ చట్ట సవరణ చేశారు. 2024- 25 కొత్త క్రీడా పాలసీకి క్యాబినెట్లో ఆమోదం లభించింది. డ్రగ్స్ నియంత్రణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ పేరును ఈగల్ (ఎలైట్ యాంటీ నార్కటిక్ గ్రూప్ ) మారుస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కోసం గృహ నిర్మాణ శాఖ చేసుకోనున్న ఒప్పందానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ టవర్స్ లిమిటెడు ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ విలీనం చేసేందుకు క్యాబినెట్ ఆమోదం లభించింది. ఏపీ టవర్స్ లిమిటెడకు చెందిన మూలధనం, ఆస్తులు, అప్పులు బదలాయిస్తూ ప్రతిపాదన చేశారు.ఏపీలో భారీగా పెట్టుబడులు.. వేల సంఖ్యలో ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో చంద్రబాబు సర్కార్ ముందుకు సాగుతోంది.. ఈ క్రమంలో.. మంగళవారం సచివాలయంలో అత్యంత కీలకమైన స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్ జరిగింది. ఈ ఎస్ఐపిబి తొలి సమావేశంలో 33,966 ఉద్యోగాలు కల్పించే రూ.85వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 10 కంపెనీలకు ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా భారీ పరిశ్రమలకు భూముల కోసం ల్యాండ్ పూలింగ్ విధానం చేపట్టాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశ్రమలకు భూములు ఇచ్చే వారికి స్కిల్ డెవల్మెంట్ ద్వారా అదే సంస్థలో ఉద్యోగ, ఉపాధి కల్పించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను సాకారం చేసేలా ఒప్పందాలను నిత్యం ట్రాక్ చేయాలని సిఎం సూచించారు. దేశంలో పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య తీవ్రమైన పోటీ ఉందని.. ఆ పోటీని తట్టుకుని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేలా అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల 5 సంవత్సరాలు పెట్టుబడులు రాలేదని, ఒప్పందాలు చేసుకున్న వాళ్లు కూడా గత ప్రభుత్వ తీరుతో వెనక్కి వెళ్లిపోయారని అన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో పారిశ్రామిక వేత్తలు పారిపోయారని సిఎం గుర్తుచేశారు. ప్రభుత్వాలు తెచ్చే పాలసీలు సమాజంపై అత్యంత ప్రభావం చూపుతాయని పరిశ్రమల వర్గాల అవసరాలు, కంపెనీల మంచి చెడులూ కూడా ప్రభుత్వాలు చూసి పాలసీలు రూపొందించాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టడానికి వచ్చే వారికి గౌరవం ఇవ్వాలన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. వారికి అన్ని రకాలుగా అధికారులు సహకరించాలని సీఎం సూచించారు. పెట్టుబడులు పెట్టేవారిని ప్రోత్సహించేలా ప్రభుత్వంలోని ప్రతి ఒక్కరూ పనిచేయాలని.. దాని వల్ల యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఏ పాలసీ తయారు చేసినా.. ప్రజా ప్రయోజనాలతో పాటు.. పారిశ్రామిక వేత్తల గురించి ఆలోచించాలని.. అప్పుడే పోటీని తట్టుకుని పెట్టుబడులు సాధించవచ్చన్నారు. ఒక పెట్టుబడిపై చర్చ మొదలైతే దాన్ని సాకారం చేసే వరకు ట్రాక్ చేసి దాన్ని ఫలవంతం చేయాలని సూచించారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్ జరిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగిన తొలి మీటింగ్ లో పలు పెట్టుబడులు, ఒప్పందాలపై చర్చించారు. అర్సెలార్ మిత్తల్ స్టీల్ ఫ్యాక్టరీ ద్వారా ప్రత్యక్షంగా 61 వేల మందికి పరోక్షంగా లక్షల మందికి ఉపాధి లభిస్తుందని సీఎం అన్నారు. ఈ ప్రాజెక్టును 4 ఏళ్లలో కార్యరూపం దాల్చేలా చూడాలని మంత్రులకు సూచించారు. ఇది పూర్తి అయితే ఆ ప్రాంతంలో ఒక కొత్త నగరం ఏర్పాటు అవుతుందని సిఎం అన్నారు. అటు మూలపేట పోర్టు, ఈ స్టీల్ ప్రాజెక్టు పూర్తి అయితే ఆ ప్రాంతాల రూపురేఖలు మారిపోతాయని సిఎం అన్నారు. పెట్టుబడుల విషయంలో కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరిపి.. అన్ని అడ్డంకులు తొలగించి త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని సిఎం సూచించారు.

# గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన హైకోర్టు



**హైదరాబాద్,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** గ్రూప్–1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో–29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్–1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

# జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త మాత్రమే కాదు..

## ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ప్రశంసలు

**న్యూఢిల్లీ, నవంబర్ 20 :** బ్రెజిల్‌లో జరుగుతున్న జీ20 సదస్సులో ఆసక్తికర ఘట్టం చోటుచేసుకుంది. భారత విదేశాంగ మంత్రి డా.ఎస్.జైశంకర్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య జరిగిన భేటీలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రధాని నరేంద్ర మోదీ, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగింది. దీనికి ముందు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ తనను తాను రాష్ట్రపతి ప్రబోవోకు పరిచయం చేసుకున్నారు. అయితే దీని తర్వాత అధ్యక్షుడు ప్రబోవో ఇచ్చిన సమాధానం భారత విదేశాంగ మంత్రి అంతర్జాతీయ గుర్తింపును బహిర్గతం చేసింది. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రెసిడెంట్ ప్రబోవో సుబియాంటోకి తనను తాను పరిచయం చేసుకున్నప్పుడు, ప్రెసిడెంట్ ప్రబోవో ఇలా బదులిచ్చారు, "మీరు నాకు తెలుసు, మీరు ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రసిద్ధి చెందారు." దీనిపై ఎస్.జైశంకర్ రాష్ట్రపతికి తల వంచుకుని సంతోషంగా పలకరించారు. జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త మాత్రమే కాదు, భారతదేశ విదేశాంగ మంత్రిగా ఉన్న సమయంలో భారతదేశం ప్రపంచ పాత్రను బలోపేతం చేయడంలో గణనీయమైన కృషి చేశారు.ఇదిలావుంటే, ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంటోతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇందులో ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. బ్రెజిల్‌లో జరుగుతున్న జి20 సదస్సు సందర్భంగా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలవడం ఆనందంగా ఉందని ప్రధాని మోదీ రాశారు. భారత్–ఇండోనేషియా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైనదన్నారు. వాణిజ్యం, భద్రత, ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్స్ సహా ఇతర రంగాలలో రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడం ఇద్దరు నేతలు చర్చలు జరిపారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

ఏపీ దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఆశించిన స్థాయి కంటే అధిక వర్షపాతం నమోదైంది. నెల్లూరు, శ్రీసత్యసాయి పుట్టపర్తి, కడప, అన్నమయ్య రాయచోటి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయి. విశాఖ పట్నం, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. "హెచ్చరిక: బంగాళాఖాతంలో అల్పపీడనం... పొంచివున్న తుపాను ముప్పు" అటు తమిళనాడులో చెన్నై సహా ఉత్తర కోస్తా జిల్లాలు–చెంగల్పట్టు, కాంచీపురం, రాణిపేట్, తిరుపత్తూర్, కడలూర్, దక్షిణ ప్రాంత జిల్లాలైన విల్లుపురం, తంజావూరు, తిరువరూర్, నాగపట్నం, మైలాడుతురై, పుదుక్కోట్టై, రామనాథపురం, కాళ్లకురిచ్చి, తూత్తుకూడి, దిండిగల్, మధురై, విరుధ్‌నగర్, థేని, తెన్ కాశి, తిరునెల్వేలి, కన్యాకుమారి జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఇదే పరిస్థితులు మరోసారి తలెత్తడం ఖాయంగా కనిపిస్తోంది. గురువారం నాటికి బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడబోతోంది. అండమాన్ నికోబార్ దీవులకు దక్షిణ దిశ, దాని పరిసర ప్రాంతాల గగనతలంపై సుమారు రెండు కిలోమీటర్ల ఎత్తున ఈ ఆవర్తనం ఏర్పడటానికి అనుకూల వాతావరణం ఉందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. క్రమంగా ఇది పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతుందని అంచనా వేసింది. ఈ క్రమంలో నవంబర్ 23వ తేదీ నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది. అల్పపీడనంగా మారిన అనంతరం నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడతుందని పేర్కొంది. దీని ప్రభావంతో ఈ నెల 27, 28 తేదీల్లో ఏపీలోని పలు జిల్లాల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఏపీతో పాటు తమిళనాడు ఉత్తర ప్రాంత జిల్లాల్లో అంచనాలకు మించిన వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది. కొన్ని చోట్ల పిడుగులు పడే ప్రమాదం ఉందని తెలిపింది.

# డిప్యూటీ సీఎం పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

విజన్‌కు తగ్గట్టు పనిచేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా సీఎం కలలను నెరవేర్చడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించిన పవన్ .. వైసీపీ హయాంలో జరిగిన నష్టాలను వివరిం చారు. మరో పదేళ్ల పాటు చంద్రబాబు సీఎంగా ఉండాలంటూ కొత్త చర్చకు తెర తీసారు.ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 150 రోజులు పూర్తి కావటంతో సాధించిన పురోగతిని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ఆ తరువాత డిప్యూటీ సీఎం పవన్ తన అభిప్రాయాలను వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్ని రకాలుగా రాష్ట్రం నష్టపోయిందని విమర్శించారు. పంచాయితీలను నిర్వీర్యం చేసారని ఆరోపించారు. రోడ్లను పట్టించుకోలేదని .. ఇసుక, మద్యం లో దోపిడీ జరిగిందని చెప్పుకొచ్చారు. కూల్చివేతల పైన ప్రజాగ్రహం తీవ్ర స్థాయిలో కనిపించిందని పవన్ వివరించారు.వైసీపీ వ్యవహార శైలి కారణంగానే ప్రజలు కూటమికి మద్దతుగా నిలిచారని పవన్ విశ్లేషించారు. రాష్ట్ర భవిష్యత్తుపై చంద్రబాబు విశ్వాసం పెంచారని చెప్పుకొచ్చారు. ఈ అంశంలో తనకు సీఎం చంద్రబాబు పైన పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. రాబోయే రోజుల్లో ఏపీ ఆర్థిక వ్యవస్థ ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా అందుకుంటుందని పవన్ ఆశాభావం వ్యక్తం చేసారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులు ప్రతీ నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నారని వివరించారు. రాష్ట్రంలోని 64 లక్షల మంది లబ్దిదారులకు రూ 4 వేల చొప్పున పెన్షన్ అందిస్తున్నామని పవన్ చెప్పుకొచ్చారు. పంచాయితీలను బలోపేతం చేశామని చెప్పారు.అటు కేంద్రం నుంచి రాష్ట్రానికి అవసరమైన విధంగా అన్ని రకాల సహకారం అందుతుందని పవన్ వెల్లడించారు. రాజధాని, పోలవరం తో పాటుగా రోడ్లు – రైల్వే లైన్ల కోసం వేల కోట్లు కేంద్రం కేటాయించిందని వివరించారు. వైపరీత్యాలు వచ్చిన సమయంలో నాయకుడు ఎలా ఉండాలో విజయవాడ వరదల సమయంలో చంద్రబాబు నిరూపించారని ప్రశంసించారు. చంద్రబాబు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పవన్ కోరారు. మరో పదేళ్ల పాటు చంద్రబాబే సీఎంగా ఉండాలంటూ పవన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా కొత్త చర్చకు కారణమవుతోంది.

# రష్యా గురిలో అమెరికా ఎంబసీ..?

(మొదటిపేజీ తరువాయి)

అమెరికా వెల్లడించింది. ఈనేపథ్యంలోనే ఎంబసీని మూసివేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. నవంబర్ 20న దాడి జరగబోతోందని తమకు కచ్చితమైన సమాచారం. అందిందని వెల్లడించింది. రాయబార కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఎయిర్ అలర్టు ప్రకటించగానే కీవ్ ని అమెరికా పౌరులు షెల్టర్లలోకి వెళ్లిపోవాలని కోరింది.రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ముదురుతున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో రష్యా పైకి దీర్ఘశ్రేణి క్షిపణుల ప్రయోగానికి ఉక్రెయిన్లు అమెరికా అనుమతివ్వడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లైంది. దీంతో ఆగ్రహించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ అణ్వాయుధాల వినియోగానికి అనుమతించే నిబంధనలను మరింత సరళతరం చేసే కీలక దస్త్రంపై సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగిఉన్న దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే.. దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు.మరోవైపు అమెరికా ఇచ్చిన అనుమతితో ఉక్రెయిన్ ఏకంగా ఆరు దీర్ఘశ్రేణి క్షిపణుల్ని (ఆర్మీ టాక్టికల్ మిస్సైల్ సిస్టమ్) రష్యా పైకి ప్రయోగించింది. ఇందులో ఐదింటిని కూల్చేశామని, మరో దాన్ని ధ్వంసం చేశామని రష్యా ప్రకటించింది. దీంతో పొరుగునున్న ఐరోపా దేశాలు అప్రమత్తమయ్యాయి. చిన్న పిల్లల ఆహార పదార్థాలు, ఔషధాలు, తాగునీటిని నిల్వ చేసుకోవాలని కొన్ని నాటో దేశాలు– తమ ప్రజలకు సూచించాయి.

# క్షీణిస్తున్న గాలిలో నాణ్యత

(మొదటిపేజీ తరువాయి)

గాలి నాణ్యత సూచీ క్షీణించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 450కుపైనే నమోద వుతోంది. తీవ్ర వాయు కాలుష్యంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కళ్ల మంటలు, తలనొప్పి వంటి పలు అనారోగ్య పరిస్థితుల్ని ఎదుర్కొం టున్నారు. ఇదే సమయంలో పలు నగరాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటున్నాయి. దేశంలోని దాదాపు తొమ్మిది నగరాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ చాలా మంచి కేటగిరీలో ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. అతి తక్కువ కాలుష్య నగరాల జాబితాలో మిజోరాంలోని ఐజ్వాల్ తొలి స్థానంలో ఉంది. ఐజ్వాల్ లో గాలి నాణ్యత సూచీ 26 వద్ద నమోదైంది. దీన్ని మంచి కేటగిరీ కింద భావిస్తారు. దీంతో అక్కడి నివాసితులు స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ.. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ఐజ్వాల్ తర్వాత సిక్కింలోని గ్యాంగ్‌టక్, మేఘాలయాలోని షిల్లాంగ్ వరుసగా రెండు, మూడు స్థానాలో నిలిచాయి. ఈ నగరాల్లో ఏక్యూఐ లెవల్స్ వరుసగా 35, 36 వద్ద నమోదయ్యాయి. ఆ తర్వాత అస్సాంలోని గువాహటిలో 40, కర్ణాటకలోని చామరాజనగర్ 41, బాగల్‌కోట్‌లో 42, కేరళ త్రిస్సూర్‌లో 43, అరుణాచల్ ప్రదేశ్‌లోని నహర్లగన్‌లో 51, అస్సాం నాగాన్ నగరంలో ఏక్యూఐ లెవల్స్ 53తో సంతృప్తికరంగా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీ అత్యంత కాలుష్య నగరాల్లో తొలి స్థానంలో ఉంది. ఇక్కడ గాలి నాణ్యత సూచీ తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. బుధవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 422 వద్ద నమోదైంది. మంగళవారంతో పోలిస్తే.. నేడు ఏక్యూఐ లెవల్స్ 494 నుంచి 422కి పడిపోయింది. అయిన ప్పటికీ ఇంకా ప్రమాదకర విభాగంలోనే ఉంది.

# కడప స్టీల్ ప్లాంట్ కోసం ఏం చేశావు..!

(మొదటిపేజీ తరువాయి)

కడప స్టీల్‌ప్లాంట్ కోసం ఏం చేశారని నిలదీశారు. టెంకాయలు కొట్టి నిరసన తెలిపారు. బుధవారం కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి నాయకులను ఎన్నుకునే ముందు ఆలోచించుకోవాలని షర్మిల అన్నారు. గత ఐదేళ్లలో స్టీల్ ప్లాంట్ కోసం జగన్ చేసిందేమీ లేదన్నారు. కేవలం టెంకాయలు కొట్టే ఫ్యాక్టరీగానే గత పాలకులు తయారు చేశారన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని, చెల్లి పెళ్లి చేయాలి మళ్లీ మళ్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. పేద ప్రజల కోసం, కడప ప్రాంత అభివృద్ధి కోసం వైఎస్సార్ చిత్తశుద్ధితో దీన్ని తీసుకొచ్చారని అన్నారు. 10 వేల ఎకరాల్లో రూ.20 వేల కోట్ల పెట్టుబడితో 20 మిలియన్ల టన్నుల సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలన్నది ఆయన ఆశయ మని, దీని ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశముందని చెప్పారు. వైఎస్సార్ చనిపో యిన తర్వాత వచ్చిన నాయకులందరూ స్టీల్ ప్లాంట్ ఊసే లేకుండా చేశారని విమర్శించారు. సెయిల్ ద్వారానే ప్లాంట్ నిర్మించాలని విభజన హామీల్లో ఉందని గుర్తు చేశారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే నిర్మాణం జరిగి ఉండేదన్నారు. ఏపీ పట్ల బిజెపికి చిన్నచూపు ఉందని, ప్రత్యేక హోదాతో పాటు మిగిలిన హామీలను సైతం ఆ పార్టీ తుంగలో తొక్కిందని షర్మిల ధ్వజమెత్తారు. కడప ప్రాంత అభివృద్ధికి స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ పార్టీ ఉద్యమబాట పడుతుందని, అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షకూ సిద్ధం అని షర్మిల అన్నారు. ఇకపోతే సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టేవారిని కఠినంగా



శిక్షించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తనతో పాటు వైఎస్ విజయమ్మ, సునీతపై పోస్టులు పెట్టించింది వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి అని పోలీసులు నిర్ధరణకు వచ్చారని.. అలాంటప్పుడు ఆయన్ను ఎందుకు విచారిం చడం లేదని ప్రశ్నించారు. వైకాపా 'సోషల్ సైకో' వర్రా రవీందర్‌రెడ్డి కేసులో అవినాష్‌ను విచారించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులకు సజ్జల భార్గవరెడ్డి మూల కారణమన్నారు. ఆయన్ను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. అసభ్య పోస్టుల వెనక ఎంత పెద్ద తలకాయలు ఉన్నా.. ఏ ప్యాలెస్‌లో దాక్కున్నా పోలీసులు వదిలిపెట్టవద్దు. పోస్టులు పెట్టిన వారిని మాత్రమే పోలీసులు పట్టుకుంటున్నారు. వారి వెనకున్న వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు.

# ఏలూరు జిల్లా జనసేన అధ్యక్షులుగా ముత్తంశెట్టి కృష్ణారావు?



**నూజివీడు నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** ఉమ్మడి కృష్ణాజిల్లాలో కీలకమైన నియోజకవర్గం, ఏలూరు జిల్లాలో ప్రాదినత కలిగిన నూజివీడు నియోజకవర్గానికి చెందిన ముత్తంశెట్టి కృష్ణారావుని ఏలూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులుగా నియమితులు అయ్యే అవకాశం ఉంది..గతంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, అవనిగడ్డ నియోజకవర్గ జనసేన అభ్యర్థిగా, ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యాలయం కోఆర్డినేటర్ గా పార్టీకి విశిష్ట సేవలు అందించిన ముత్తంశెట్టి కృష్ణారావు గడిచిన కొంత కాలం గా హైదరాబాదులో నోవా 650 పడకల ఆస్పత్రి మరియు నోవా మెడికల్ కాలేజీ ని స్థాపించి రోగులకు సేవలందిస్తున్నారు.ఆంధ్ర తెలంగాణ కర్ణాటక తదితర రాష్ట్రాలలో నోవా విద్యాసంస్థలను స్థాపించి విజయవంతంగా ముందుకు వెళ్తున్న విద్యావేత్త ముత్తంశెట్టి కృష్ణారావు నూజివీడు నియోజకవర్గం ముసునూరు మండలం గోపవరం గ్రామానికి చెందిన ముత్తంశెట్టి కృష్ణారావు చిరంజీవి కుటుంబానికి అత్యంత సహితులుగా ఉండటంతో గతంలో చిరంజీవి గారు స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ ద్వారా రాజకీయ రంగం ప్రవేశం చేసి వారి శ్రీమతి ముత్తంశెట్టి విజయలక్ష్మి తో నూజివీడు నియోజకవర్గం నుండి ప్రజారాజ్యం పార్టీ తరఫున శాసనసభ అభ్యర్థిగా పోటీ చేయించినారు...తదుపరి ముత్తంశెట్టి విజయనిర్మల గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ గా కూడా సేవలందించారు.నేడు ముత్తంశెట్టి కృష్ణారావు రాజకీయంగా యాక్టివు అయ్యి ఏలూరు జిల్లా జనసేన అధ్యక్షుడిగా ప్రయత్నం చేస్తున్నారన్న వార్త ఏలూరు జిల్లా రాజకీయాల్లో చర్చకు దారితీస్తుంది..ఏలూరు జిల్లాలో ఉన్న 7 నియోజకవర్గంలో ఉన్న రాజకీయ నాయకులు, తన విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు, సామాజిక ఉద్యమకారులు, సంఘ సేవకులు ముత్తంశెట్టి రాకని స్వాగతిస్తున్నారు.త్వరలో ఏలూరు జిల్లా జనసేన అధ్యక్షుడుగా ముత్తంశెట్టి కృష్ణారావు గారు బాధ్యతలు స్వీకరించవచ్చు అని తెలియ వస్తుంది. దీపావళి పర్వదినాన జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ గారిని , నూజివీడు నియోజకవర్గ శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథిని, ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ని హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి తన ఆకాంక్షని కోరికని వారికి తెలియజేసినారు అన్న విషయం తెలియవస్తుంది. ఆర్థిక బలం , అంగ బలం కలిగిన ముత్తంశెట్టి కృష్ణారావు ఏలూరు జిల్లా జనసేన అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరిస్తే జనసేనకు తిరుగు ఉండదని నూజివీడు నియోజకవర్గం ప్రజలు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు.

# నూజివీడు ఆర్ జి యు కే టీ అధికారులతో బిస్ డిప్యూటీ డైరెక్టర్‌తో సమావేశం

*యూనివర్సిటీ, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే విదంగా చర్యలు పరస్పర సహకారంతో పరిశోధనా నైపుణ్యం మరియు నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడం జరుగుతుంది*



**నూజివీడు, 20 నవంబర్ (ఆంధ్రపత్రిక) :** 2024: నూజివీడు ఆర్ జి యు కే టీ అధికారులతో, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ శాస్త్రవేత్త, డిప్యూటీ డైరెక్టర్ పైలా దేశిక్ బుధవారం సమావేశం నిర్వహిం చారు.ఈ సమావేశంలో ప్రయోగశాల నాణ్యత, నిర్వహణ మెరుగుపరచడం మరియు ప్రామాణీకరణను ప్రోత్సహించడం వంటి విషయాలపైన చర్చించారు.ఈ సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ శాస్త్రవేత్త, డిప్యూటీ డైరెక్టర్ పైలా దేశిక్ 1. ఐ ఎస్ ఓ 17025:2017 ప్రకారం ప్రయోగశాలల నాణ్యత, వాటి నిర్వహణ, అక్రిడిటేషన్, ఖచ్చితత్వం, విశ్వసనీయత మరియు ట్రేస్‌బిలిటీ యొక్క ప్రాముఖ్యతను గురించి.2. నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ మరియు ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ స్టాండర్డ్స్ అక్రిడిటేషన్ కోసం తీసుకోవలసిన చర్యల గురించి..3. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ లాబొరేటరీ గుర్తింపు స్కీమ్, దాని ప్రయోజనాలు మరియు జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చేయడం వంటి విషయాలు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశంలో ఆర్ జి యు కే టీ డైరెక్టర్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ.... యూనివర్సిటీ మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించి, మా పరిశోధన పర్యావరణ వ్యవస్థను సుసంపన్నం చేయడానికి ఉపయోగ పడుతాయి అని అన్నారు.ఈ సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ శాస్త్రవేత్త, డిప్యూటీ డైరెక్టర్ పైలా దేశిక్ మాట్లాడుతూ .....ఇరు సంస్థల పరస్పర సహకారంతో , పరిశోధనా నైపుణ్యం మరియు నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఉపయోగ పడుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ జి యు కే టీ డైరెక్టర్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్,బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ శాస్త్రవేత్త, డిప్యూటీ డైరెక్టర్ పైలా దేశిక్, సిఏఓ బండి ప్రసాద్, ఈఐటీపి డీన్ పి.శ్యామ్, ఏఓ డాక్టర్ బి.లక్ష్మణరావు, డీన్ అకాడమిక్ ఎన్. రత్నాకర్, అసోసియేట్ డీన్ అకాడమిక్స్ డాక్టర్ బి. జ్యోతిలాల్ నాయక్, కోఆర్డినేటర్ నీరజ, వివిధ విభాగ ఆధిపతులు పాల్గొన్నారు.

# పెడన శ్రీ వాసవి క్షేత్రంలో ఘనంగా కోటి దీపోత్సవం



**పెడన, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శివుని జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్థానిక శ్రీ వాసవి క్షేత్రంలోని అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణమునందు శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి స్వామివారి ఆలయం ముందు కోటి దీపోత్సవం పూజా కార్యక్రమాన్ని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న మంజులత,జవాజి ధర్మారావు మాధవి,వంకదారు గుప్తా లక్ష్మి,కొల్లిపర సుధాకర్ లావణ్య,బోదినపల్లి శ్యాంప్రసాద్ నాగలక్ష్మి,తమ్మన రాజశేఖర్ విజయలక్ష్మి,గోకవరపు సుబ్రహ్మణ్యం కుమారి,ఆలపాటి ఆనంద విఠల్ ధనలక్ష్మి,చిత్రాల రాజేశ్వరరావు భవాని, భవిరిశెట్టి సాయికృష్ణ దుర్గభవాని దంపతులిచే శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి పెడన పట్టణ పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకుని మంత్రపుష్ప తీర్థ ప్రసాదములు స్వీకరించారు.



## అద్భుతం ! మహాద్భుతం !

పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు నిర్వహించిన కోటి దీపోత్సవం పూజా కార్యక్రమంలో భక్తులు వెలిగించిన జ్యోతులలో శివ పరమాత్ముడు వివిధ రూపాలలో నృత్యం చేస్తున్నట్టు కనిపించడంతో ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ అని స్మరిస్తూ శివ నామస్మరణంతో ఈ ప్రాంగణం అంతా మారు మ్రోగింది.

# రైతుసేవా కేంద్రములో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**కలిదిండి నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామపంచాయతీ పరిధిలో రైతుసేవా కేంద్రములో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంటలను సాగు విధానాల గురించి రబి సీజన్లో వేసే మినుము విత్తనాలు విబిఎన్ ఏట్ రకం విత్తనాలు రైతు సేవ కేంద్రం ద్వారా గ్రామ సర్పంచ్ బట్టు లీలా కనకదుర్గ , కూటమి నాయకుల చేతుల మీదుగా రైతులకు 20 మినము విత్తనాల ప్యాకెట్లు ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్క రైతు విత్తనాలు వేసుకునే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని విత్తన శుద్ధి చేసుకుంటే విత్తనాలు ద్వారా వ్యాపించే తెగుళ్లను పురుగులను క్రిమిసంహారాలను నివారించుకోవచ్చని వ్యవసాయ అధికారులు కైకలూరు ఏడి గంగాధర రావు గారు కలిదిండి ఏఓ విద్యాసాగర్ గారు తెలిపారు.ఈ కార్యక్రమములో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గ్రామ సర్పంచ్, శ్రీమతి బట్టు లీలా కనకదుర్గామహేష్ వలవల.రామారావు, కేశిరెడ్డి బలరాం వలవల.రాజారమేష్, రవిరంగసురేంద్ర, తోట ఆంజనేయులు దాసి మధుబాబు స్టీఫెన్ ప్రవీణ్ రైతుసేవా కేంద్రం సిబ్బంది రైతులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి నిజమైన మంచి మిత్రులు పుస్తకాలు

**కలిదిండి గ్రంథాలయంలో ఘనంగా ముగిసిన 57వ వార్షికోత్సవాలు**



**కలిదిండి, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** మనిషికి నిజమైన మంచి మిత్రులు పుస్తకాలు అని, విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలని కలిదిండి తాసిల్దార్ ఎల్. వి. ఎస్ రామకృష్ణ అన్నారు.శాఖా గ్రంథాలయం కలిదిండి ఘనంగా ముగిసిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తాసిల్దార్ ఎల్.వి.ఎస్ రామకృష్ణ , స్థానిక వైద్యులు కునప రాజు త్రివేణి, షేక్ అమీర్ సుల్తానా, నీలపాల దీప్తి, నీలి మాధవి ముఖ్య అతిథులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది మహనీయులు, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగటానికి పుస్తకాలు ఎంతోదోహదపడ్డాయన్నారు.విద్యార్థులు కొంత సమయాన్ని కేటాయించి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. గ్రంథాలయంలోని పుస్తకాలను వినియోగించుకుని ఉన్నత స్థితికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. శ్రీనివాస నర్సింగ్ హోమ్ వైద్యురాలు కునపరాజ త్రివేణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలోని పుస్తకాలను ఉపయోగించుకోవాలని, విద్యార్థులకు ఉన్నత స్థాయికి వెళ్లేందుకు, వారు భవిష్యత్తు రూపు దిద్దే ఎందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని, విద్యార్థులకు బంగారు బాట రూపుదిద్దుకుంటుందని, గ్రంథాలయాలలో ఉన్న పుస్తకాలు బయట దొరకటం కష్టతరం అవుతుందని, అందుచేత విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, గ్రంథాలయాలకు వచ్చి విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అమీర్ సుల్తానా,నీలపాల దీప్తి మాట్లాడుతూ గ్రంథాలయములోని అహ్లాద కరమైన వాతావరణంలో, ఇక్కడకు వచ్చి పుస్తకాలను చదువుకోవచ్చునని విద్యార్థులకు సూచించారు. నీలి మాధవి మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో పుస్తకాలను చదవటం అలవాటు చేసుకుంటే ఆ మనిషి సరైన మార్గంలో పయనించటమే కాకుండా, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగటానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిరోజు గ్రంథాలయాలకు వచ్చే విధంగా విద్యార్థులు అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులుతదుపరి 14 నుంచి 20 వరకు జరిగిన వివిధ పోటీలకు బహుమతి ప్రధానోత్సవం ముఖ్య అతిధులచేత అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి రమేష్ బాబు రమేష్ బాబు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలు జరిగిన వారం రోజులు సహకరించిన వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు, యాజమాన్యానికి , పాత్రికేయులకు, మండల స్థాయి అధికారులకు ఆయన ప్రత్యేక పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జనగణమన జాతీయగీతంతో ముగించారు.ఈ కార్యక్రమానికి స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ,కలిదిండి ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్ ,వివేకానంద హై స్కూల్, శశి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ఎంపీపీ స్కూల్ విద్యార్థులు, సాహితీ మిత్రులు చక్క జగన్మోహనరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 4700ల లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం





**నూజివీడు నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు ఏలూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, శ్రీమతి బి .శ్రీలత, ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, ఏలూరు శ్రీ.నాగ ప్రభు కుమార్ ఏలూరు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, శ్రీ.అవులయ్య వారి ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఏసీ ఎన్ఫోర్స్మెంట్ సి హెచ్ అజయ్ కుమార్ సింగ్ , ఏలూరు జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్, .జీ . పాండు రంగా రావు ఆధ్వర్యము లో నూజివీడు స్టేషన్ సిబ్బంది, ఏలూరు స్టేషన్ సిబ్బంది, కైకలూరు స్టేషన్ సిబ్బంది కలసి చాట్రాయి మండలంలో జరిపిన దాడులలో (5) కేసులు నమోదు చేసి (2) ముద్దాయులను అదుపులోనికి తీసుకోని, (20) లీటర్ల నాటు సారాయిని స్వాదిన పరచుకొని 4700 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసినట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ .మస్తానయ్య గారు తెలిపినారు.1)లావురి కోమటి, భర్త. నాగులు, - 20 లీటర్ల నాటు సారాయి స్వాదినం 2)బరోతు బిక్షం, తండ్రి గోపాలం, - 1500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం3)చాట్రాయి మండ లం పోతననపల్లి చిన్న తండా లో 1500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం 4) చాట్రాయి మండలం పోతన న పల్లి లో 1500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం 5)అగిరిపల్లి మండలం సింగన్నగూడెం లో 1200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలంలో బెల్ట్ షాపులు నిర్వహించే వారి పైన, నాటు సారాయి తయారుచేసిన, అమ్మిన కలిగి ఉన్న నేరమని నాటు సారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం సప్లై చేసే బెల్లం వ్యాపారుల పైన మరియు నాటు సారాయి తయారీకి ఉపయోగించే బెల్లపు ఊట కలిగి ఉన్న భూ యజమానుల పైన కూడా కేసులను నమోదు చేస్తామని, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యొక్క ఫోన్ నెంబర్ 9949539933కు సమాచారం తెలియ చేసిన వెంటనే చర్యలు తీసుకుంటామని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామనిఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తెలియ చేసినారు

# రాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు



**కలిదిండి, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** రాజ్ ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి ఉపాధి కలుగుతుందని దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరర్ కుమార్ అన్నారు.రాజ్ ట్రస్ట్ అధ్యక్షులు గంటా రాజ్ కుమార్ సౌజన్యంతో ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం ఇందిరా కాలనీ గ్రామంలో దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్ ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అగ్రవర్ణాల పేద మహిళలు ఆర్థికంగా రాజ్ ట్రస్ట్ ప్రోత్సాహం అందిస్తోంది అని ఆయన అన్నారు. వితంతువులకు, పేద మహిళలకు ప్రతి ఒక్కరికీ ఉచితంగా ట్రస్ట్ ద్వారా ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గం లో పేద మహిళలకు రాజ్ ట్రస్ట్ అధ్యక్షులు గంటా రాజ్ కుమార్ ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్ దాసు, తెలుగు నవ గర్జన పార్టీ ఇంఛార్జి జి ఈశ్వర్, దళిత నాయకులు కురేళ్ళ భోగేశ్వరరావు, సూరి బాబు, చందు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం శ్రీ పార్వతీ సమేత వల్లభేశ్వర స్వామి దేవాలయంలో ఆ శివపార్వతులకు ఘనంగా, సహస్రనామ దీపాలంకరణ

*మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని ) దంపతులచే*





**కలిదిండి, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం స్థానిక మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ పార్వతీ వల్లభేశ్వర స్వామి వారి దేవస్థానంలో మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని ) దంపతులచే మరియు ఆలయ అర్చకులు గూడూరి చిన్న రామకృష్ణ శర్మ,హర హర మహాదేవ.. శంభో శంకర అంటూ కార్తీక మాసం పురస్కరించుకొని మూడు వారాలు విద్యుత్ కాంతులతో, స్వామివారి అలంకరణలతో, సహస్రనామ దీపాలంకరణతో హర హర శివ అంటూ భక్తులు నామస్మరణలతో శివాలయం మారుమోగింది. శివ కేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తికమాసం,అందులోనూ సోమవారం అంటేశివుడికి ఎంతో ఇష్టమైనరోజు. అందులోనూ ఇంకా కార్తీకమాసం సోమవారం కావడంతో మూడో సోమవారంలో కూడా తెల్లవారుజాము నుంచే శివాలయం భక్తులతో పోటెత్తింది. సహస్రనామ దీపాలంకరణలు లో 1136 ప్రమిదుల దీపాలతో రాత్రి 7 గంటల సమయంలో వెంకటాపురం శ్రీ పార్వతీ సమేత వల్లభేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.మహిళలు సాయంత్రం సమయంలో శివాలయని కి చేరుకుని భక్తి శ్రద్ధలతో సహస్రనామ దీపాలు వెలిగించారు. శివాలయం ఆవరణ భక్తి పరవశంతో ఆహ్లాద వాతావరణ చోటుచేసుకుంది. ఆలయ అర్చకులు గూడూరు చిన్ని రామకృష్ణ శర్మ, స్వామివారికి ప్రత్యేకఅలంకరణ, ఆభరణాలతో, అభిషేకాలు నిర్వహించి, భక్తులకి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనే ని శ్రీనివాస్ చౌదరి(నాని ) దంపతులచే సహస్రనామ దీపాలంకరణ ఘనంగా జరిగింది.

# నారాయణ స్కూల్‌లో ఘనంగా స్పోర్ట్స్ డే



**నూజివీడు నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** నూజివీడు నారాయణ ఇ-టెక్నో పాఠశాలలో శనివారం స్పోర్ట్స్ డే వేడుక లు అటహాసంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ఏ.జి.యమ్ బసవ రాజు క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రానించాల ని అన్నారు. ప్రిన్సిపాల్ వెంకట సింహాద్రి మాట్లాడుతూ క్రీడలు పిల్లల్లో శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఆటల పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ టెక్నో అకడమిక్ డీన్ సునీల్,ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ అస్మా ,ఈ -కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పావని, ఏ.వో అన్నమయ్య ,క్రీడ ఉపాధ్యాయుడు జామాల నాయక్ , ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావును సన్మానించిన అత్తిలి నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు



**కైకలూరు, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** అత్తిలి నాయి బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో శ్రీ శిరిడి సాయి బాబా రథోత్సవ కార్యక్రమంలోభాగంగా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్ట ర్,టిడిపి సాధికార సమితిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంక రత్నారావును ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లా అధ్యక్షులు తొరాయి శ్రీను, పశ్చిమగోదావరి జిల్లా నూతన అధ్యక్షులుకొడవర్తి శివప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు పెద్దేహపు వీర వెం కటసత్యనారాయణ, సీనియర్‌కళాకారులు, నాయిబ్రాహ్మణ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన వేదవ్యాస్



**అమరావతి నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ బుధవారం సాయంత్రం సీఎం కార్యాలయంలో కలిశారు. గత మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి సోదరుడు రామ్మూర్తి నాయుడు పరమపదించిన నేపథ్యంలో సీఎంను వేదవ్యాస్ పరామర్శించారు. రామ్మూర్తి నాయుడు మృతికి తన సంతాపాన్ని తెలియజేశారు. అలాగే మరికొన్ని 'ఇతర' విషయాలపై కూడా కొద్దిసేపు చర్చ జరిగింది.

# విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డిబేట్, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు



**కలిదిండి నవంబరు 20 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామములో గ్రంథాలయ 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలను ఈ నెల 14 వ తారీఖు న ఘనముగా ప్రారంభించడం జరిగింది వారం రోజుల పాటు వారోత్సవాలలో భాగముగా గ్రామములో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డిబేట్, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు మొదలగు పోటీలను విద్యార్థులతో గ్రంథాల అధికారులతో పాటు కోరుకొల్లు గ్రంథాలయ అధికారి రాచాకులు రాఘవులు నిర్వహించడం జరిగింది. 20వ తేదీ ముగింపు సందర్భముగా ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోరుకొల్లు సర్పంచ్ బట్టు లీలా కనక దుర్గామహేష్ , జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం ఏసు రాజు గారి చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చుండూరి నాగరాజు పి యువాన్ కే హనుమాన్ వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ పాలకుల లబ్ధి కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు

## తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు : నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) ;** బుధవారం 8వ రోజు శాసనసభ సమావేశంలో బ్రహ్మానంద రెడ్డి స్టేడియం అభివృద్ధిపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో బ్రహ్మానంద రెడ్డి స్టేడియం రెండు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచకాక నిర్వీర్యం అయిపోయిందని స్టేడియం అభివృద్ధి చేసే బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గత ప్రభుత్వ శాసనసభ్యులు తన సొంత లబ్ధి కోసం బిఆర్ స్టేడియం అభివృద్ధికి కేటాయించిన ప్రజాధనం 65 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి లబ్ధి పొందేందుకు గత ప్రభుత్వ ఎమ్మెల్యే బిఆర్ స్టేడియం అభివృద్ధిని అటకెక్కించారని అలాగే ఆడుదాం ఆంధ్ర అంటూ 119 కోట్లు దుర్వినియోగం చేసి గత ప్రభుత్వ పాలకులు లబ్ధి పొందారని ఎమ్మెల్యే నసీర్ ఆరోపించారు. ఆంధ్ర రాష్ట్రంలో ఏ స్టేడియం లేని విధంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ఉన్న బ్రహ్మానంద స్టేడియం అభివృద్ధి లేక గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రోజు వేలాదిమంది వాకింగ్ చేసే ట్రాక్ పై కుక్కలు స్వైరవిహారం చేస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన ప్రకారం ఒలంపిక్స్ మన రాష్ట్రంలో నిర్వహించాలనే ఆలోచనలకి తగినట్టుగా గుంటూరు నగరంలో రాజధాని ప్రాంతంలో ఉన్న బిఆర్ స్టేడియం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చొరవతో తీసుకొని బ్రహ్మానంద రెడ్డి స్టేడియం అభివృద్ధికి నిధులు కేటాయించి కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలోనే చరిత్ర కలిగిన బిఆర్ స్టేడియం ను రాష్ట్రంలోనే అత్యద్భుతమైన స్టేడియంగా తీర్చిదిద్దాలని కోరారు. గత ప్రభుత్వంలో చేసిన కుంభకోణాలను బయటపెట్టి సంబంధిత క్రీడా శాఖ మంత్రి చర్యలు తీసుకొని బ్రహ్మానంద రెడ్డి స్టేడియాన్ని పునర్ నిర్మించేందుకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే నసీర్ కోరారు.

# ఆర్.వి.ఆర్ అండ్ జె.సి కళాశాలలో విద్యార్థులకు ఉచిత మెగా ఐ క్యాంప్



**గుంటూరు : నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) ;** కంటి సంబంధిత సమస్యలను నివారించేందుకు మొబైల్ వాడకాన్ని నిరోధించాలని ప్రముఖ కంటి శస్త్ర నిపుణులు డా: జి. రాజేష్ పేర్కొన్నారు. గుంటూరు నగరానికి చెందిన సుదర్శిని ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం నాడు స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ – జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత మెగా ఐ క్యాంప్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మొబైల్ వాహనంలోని అత్యాధునిక ఐ చెకప్ పరికరాలతో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా: జి రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మొబైల్ ద్వారా పి డి ఎఫ్ రూపంలోని పాఠ్యాంశాలను చదవడం ద్వారా, మొబైల్ వాడం ద్వారా, ఎక్కువ సమయం కంప్యూటర్ పై దృష్టి కేంద్రీకరించడం ద్వారా ఎక్కువ శాతం అనేక కంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఎక్కువ సమయం కంప్యూటర్ స్క్రీన్ ని ఉపయోగించే విద్యార్థులు ప్రతి 20 నిమిషాలకు కంప్యూటర్ స్క్రీన్ నుండి దృష్టిని మరల్చి సుమారు 20 అడుగుల దూరం వరకు కంటి చూపును 20 సెండ్ల వరకు కేంద్రీకృతం చేయాలని, ఎక్కువగా ఆకు కూరలు, చేపలు, గుడ్లను వాడటం కంటికి బలమని పేర్కొన్నారు. విద్య ద్వారా విద్యార్థుల్లో ఏర్పడే ఒత్తిడిని అధిగమించేందుకు ఎప్పటికప్పుడు వైద్య నిపుణుల సలహాలు అవసరమని, తమ కళాశాల విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించేందుకు డా: జి రాజేష్, వైద్య బృందం ముందుకు రావడం అభినందనీయమని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొంటూ డా: జి రాజేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్–డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# స్క్వాడ్ బృందంపై సోషల్ మీడియాలో వచ్చిన ఆరోపణలలో వాస్తవాలు లేవు

## ఖండించిన రాయలసీమ జిల్లా పరీక్ష కేంద్రాల నిర్వాహకులు

**గుంటూరు : నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) ;** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం ఆధ్వర్యంలో రాయలసీమ ప్రాంతంలో జరుగుతున్న డిగ్రీ పీజీ పరీక్ష కేంద్రాలను వర్సిటీ అధికారులుచే నియమింపబడిన స్క్వాడ్ బృందం విస్తృత తనిఖీలు చేపట్టారు. పరీక్షలు నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. అయితే బుధవారం స్క్వాడ్ బృందాలపై సోషల్ మీడియాలో వచ్చిన ఆరోపణలపై రాయలసీమ కళాశాలల యాజమాన్యాలు ఒక ప్రత్యేక ప్రకటనలో ఖండించారు. కొంతమంది రాయలసీమ జిల్లాలో పరీక్షల నిర్వహణ సమయంలో డబ్బులు వసూళ్ల కోసం పరీక్షల నిర్వహణ బృందం, యూనివర్సిటీ అధికారులపై దుష్ప్రచారానికి పూనుకుంటున్నారని తెలిపారు. అసత్య ఆరోపణలు చేస్తూ, వర్సిటీ, రాయలసీమ కళాశాలలు ప్రతిష్టలు దెబ్బతీసే విధంగా వ్యవహరించే వారిని తక్షణమే గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ యాజమాన్యాన్ని కళాశాలల నిర్వాహకులు కోరుతున్నారు. విశ్వవిద్యాలయం తోపాటు కళాశాలల ప్రతిష్టను దిగ జార్చేలా సోషల్ మీడియాలో అసత్య కథనాలను ప్రచారం చేస్తున్న వారిపై రాయలసీమ కళాశాలల యాజమాన్యాలు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాయి.

# నవంబర్ 22, 23, 24 తేదీలలో గుంటూరులో ఐఎంఏ 66వ రాష్ట్ర సదస్సు

## – డాక్టర్ టి .సేవ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ




**గుంటూరు : నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) ;** నవంబర్ 22 ,23, 24 తేదీలలో మూడు రోజులపాటు ఐఎంఏ 66వరాష్ట్ర సదస్సును గుంటూరు వైద్య కళాశాలలోని జింఖానా ఆడిటోరియంలో ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ నిర్వహిస్తున్నట్టు, రాష్ట్ర సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ టి సేవకుమార్ విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్ర సదస్సును 16 సంవత్సరాల తర్వాత మళ్లీ గుంటూరులో నిర్వహించటం జరుగుతుందన్నారు. 2008లో డాక్టర్ ఎన్ .కిషోర్ సారథ్యంలో సదస్సును నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుండి 1500 మందికి పైగా వైద్యులు హాజరవుతారు అన్నారు. ఈ రాష్ట్ర సదస్సులో అతిథులుగా కేంద్రగ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఐఎంఏ జాతీయ అధ్యక్షులు,డాక్టర్ ఆర్ వి అశోకన్,కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ జె. నాయక్ తదితరులు పాల్గొంటారన్నారు. మొదటిరోజు కాన్ఫరెన్స్ లో అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఈసీజీ ,బి ఎల్ ఎస్ (సిపిఆర్) ఈకో కార్డియోగ్రఫీ తదితర అంశాలపై వర్క్ షాప్ జరుగుతుందన్నారు. రెండవ రోజు, మూడవ రోజు వివిధ విభాగాలకు చెందిన 70 మంది ప్రసిద్ధ వివిధ విభాగాలవైద్య నిపుణులు వివిధ ఆధునిక వైద్య విధానాలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స పద్ధతులపై ప్రసంగిస్తారన్నారు. ఈసీఎం ప్రోగ్రాం లో ప్రముఖ న్యూరాలజిస్ట్ లు,డాక్టర్ వి .రామ తారకనాథ్, డాక్టర్ పి విజయ, ప్రముఖ కార్డియాలజిస్టులు డాక్టర్ బి. సోమరాజు, డాక్టర్ పి .రమేష్ బాబు, డాక్టర్ పి.ఎన్. ఎస్ హరిత, డాక్టర్ ఎన్. శ్రీకాంత్ ,ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అనగాని మంజుల, ఆర్థోపెడిక్ సర్జన్స్ డాక్టర్ బి. నరేందర్ రెడ్డి, డాక్టర్ జె .నరేష్ బాబు, క్యాన్సర్ స్పెషలిస్ట్ లు డాక్టర్ ఎం జి నాగ కిషోర్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ టీ.వీ. శివరామకృష్ణతదితర వైద్య నిపుణులు ప్రసంగిస్తారు అన్నారు. సమావేశంలో పాల్గొన్న ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ జి. నందకిషోర్, ఐఎంఏ పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఎన్ కిషోర్ ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ వై. సుబ్బారాయుడు ,కార్యదర్శి డాక్టర్ బి. సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 21.97 లక్షల విలువైన 333 బస్తాల విదేశీ వెల్లుల్లి స్వాధీనం

## ఎ.పి కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి



**గుంటూరు : నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) ;** ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి గా చైనా కు చెందిన 333 బస్తాల వెల్లుల్లి ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. వీటి విలువ రూ.21.97 లక్షలు వుంటుందని ఎ.పి కస్టమ్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. వారు అందించిన వివరాలు ప్రకారం బీహార్ లోని జహంజర్ పూర్ లో లోడు యైన వెల్లుల్లి సరుకు చెన్నై లోని కోయంబేడు మార్కెట్ కు తరలిస్తుండగా విజయవాడ కస్టమ్స్ హెడ్ క్వార్టర్స్ అధికారులు, నెల్లూరు కస్టమ్స్ డివిజన్ అధికారులు నెల్లూరు సమీపంలో ట్రక్కు ను అడ్డగించి వెల్లుల్లి ని స్వాధీనం చేసుకున్నారు. వీటి తూకం 9990 కేజీలు గా నమోదు చేసారు. ఇవి విదేశాల నుండి అక్రమంగా దిగుమతి అయినట్లు నిర్ధారించారు. చైనా మూలానికి చెందినవి గా అనుమానిస్తున్నారు. భారతీయ వ్యవసాయాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేసే అన్యదేశ తెగుళ్లు %ఢ% వ్యాధుల ప్రవేశాన్ని నిరోధించడానికి వ్యవసాయ మంత్రిత్వ శాఖ వ్యవసాయం %ఢ% సహకార శాఖ ప్రకారం దేశంలోకి మొక్కలు మరియు మొక్కల ఉత్పత్తుల దిగుమతులు ప్లాంట్ క్వారంటైన్ (భారతదేశంలోకి దిగుమతి నియంత్రణ) ఆర్డర్, 2003 యొక్క నిబంధనల ప్రకారం నియంత్రించబడ్డాయి. ప్లాంట్ క్వారంటైన్ ఆర్డర్ 2003 మరియు తదుపరి మార్గదర్శకాల ప్రకారం చైనా మూలానికి చెందిన వెల్లుల్లిని భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడం నిషేధించబడినందున, వెల్లుల్లి మరియు వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. వెల్లుల్లి నమూనాలను తీసి తదుపరి పరీక్షల కోసం పంపగా, దేశంలోని నిర్బంధ తెగులు అయిన "ఎంబెల్లిసియా అల్లి పొడి తెగులు" వెల్లుల్లి కి సోకినట్లు కనుగొనబడింది. వెల్లుల్లి మరియు వెల్లుల్లి సమూహ పంటల దేశీయ ఉత్పత్తిని ప్రతికూలంగా ప్రభావితం చేసే ఫంగస్ అయిన "ఎంబెల్లిసియా అల్లి" పదేపదే లభ్యం అవ్వడం కారణంగా వల్ల వ్యవసాయం – సహకార శాఖ చైనా నుండి వెల్లుల్లి దిగుమతికి అనుమతులను జారీ చేయడం నిషేధించింది. వెల్లుల్లి లో వుండే ఈ ఫంగస్ భారతదేశంలో చెత్త డబ్బాలలో వేయడం మరియు ఎరువుగ వాడటం వలన భవిష్యత్తులో సాగును ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. వ్యవసాయ నిపుణులు పరిష్కరించడానికి కష్టంగా మారి పంటలకు శాశ్వత నష్టం కలిగిస్తుంది. అందువల్ల మొత్తం వెల్లుల్లి సరుకును కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం పై తదుపరి విచారణ కొనసాగుతోంది. ఆంధ్రప్రదేశ్లో ఏ ఏజెన్సీ ద్వారానైనా ఇలా జప్తు చేయడం ఇదే తొలిసారి.

# సిబార్ దంత వైద్య కళాశాలలో ఘనంగా 24వ స్నాతకోత్సవ వేడుకలు





**గుంటూరు : నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) ;** సీబార్ దంత వైద్య కళాశాలలో మంగళవారం 24వ స్నాతకోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, న్యూఢిల్లీ లో సెంటర్ ఫర్ డెంటల్ ఎడ్యుకేషన్ – రీసెర్చ్ నకు చీఫ్ గా వ్యవహరిస్తున్నా ప్రొఫెసర్ డా౹ రితూ దుగ్గల్ విచ్చేశారు. విశిష్ట అతిథిగా భారతీయ దంత వైద్య మండలి మెంబర్ డా పి. రేవతి విచ్చేశారు. ఈ కార్యక్రమానికి డీన్ డా ఎల్. కృష్ణ ప్రసాద్ అధ్యక్షత వహించారు. డా సిహెచ్. సందీప్ కార్యక్రమన్ని నిర్వహించారు. మొదటగా కళాశాలలోని వివిధ విభాగాధిపతులను, వైస్ డీన్ లను, ప్రిన్సిపాల్ ను, డైరెక్టర్, డీన్ మరియు అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. అనంతరం కళాశాల డీన్ ఎల్. కృష్ణ ప్రసాద్ పట్టభద్రులు కానున్న విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి గడచిన సంవత్సరములోని కళాశాల విశిష్టతలను, పట్టాలు అందుకుంటున్న బ్యాచ్ యొక్క ఘనతలను అందరికి వివరించారు. ముఖ్య అతిథి డా రితూ దుగ్గల్ మాట్లాడుతూ కళాశాల జీవితం మనకు ఎన్నో మంచి అనుభవాలను, జ్ఞాపకాలను మరియు జీవితానికి కావాల్సిన ఉన్నత జ్ఞానాన్ని పూర్తిగా నేర్చుకోవాలని అన్నారు. ముఖ్యంగా దంత వైద్య కోర్సుల్లో విద్యార్థినులు ఎక్కువగా చేరుతున్నందుకు అభినందించారు. మంచి వైద్యులుగా గుర్తింపు పొందడానికి ముఖ్యంగా అలవర్చుకోవాల్సిన నాలుగు అంశాలు 1.వినయం, 2.సహనం 3.గ్రహనశక్తి 4. ఒడిదుడుకలను ఎదుర్కొనే ధైర్యం ముఖ్యమని అన్నారు. పట్టభద్రులవుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరూ ముఖ్యంగా తమ తల్లిదండ్రులను, చదువు నేర్పిన గురువులను మరవరాదని అలాగే వైద్య సహాయం కొరకు వచ్చే పేషంట్ల పట్ల సానుభూతితో వ్యవహరించాలని అన్నారు. స్నాతకోత్సవ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమములో 95 మంది విద్యార్థినీ, విద్యార్థులు తమ బి.డి.యస్. పట్టాలను అందుకున్నారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథి మరియు విశిష్ట అతిథితో పాటు కళాశాల డైరెక్టర్ డా టి. కృష్ణ మోహన్, ప్రిన్సిపాల్ డా౹బి.వి.రమణారెడ్డి, వైస్ డీన్లు డా౹ఎమ్. ప్రకాష్, డా బి. నగేష్ మరియు పట్టభద్రుల తల్లిదండ్రులు, బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

# ప్రపంచ పైల్స్ దినోత్సవం



**గుంటూరు : నవంబర్ 20 (ఆంధ్రప త్రిక) ;** ప్రపంచ పైల్స్ (మొలలు) దినోత్సవం సందర్భంగా గుంటూరు లోని లలితా సూపర్ స్పెషలిటీస్ హా స్పిటల్ నందు సీనియర్ సర్జన్ డా. ఉమా శంకర్ ఆధ్వర్యంలో ఉచిత పైల్సె క్యాంపు ను నిర్వహించారు. ఈ క్యాంపునకు సుమారు 100 మంది పేషంట్లను చూడగా అందులో 23 మందికి ఆపరేషన్ అవసరమని సూచించారు. ఈ సందర్భంగా డా. ఉమా శంకర్ గారు మాట్లాడుతూ తక్కువ నొప్పితో సులభమైన మరియు నొప్పి లేకుండా ఉండే ఆధునిక వైద్య పరికరాలు ఉపయోగించి చికిత్సలు అందిస్తున్నాము. వ్యాధులు అనేక విధాలుగా నొప్పిని కలిగించినప్పికీ వాటి చికిత్సలు సులభంగా మరియు తక్కువ నొప్పి తో ఉండాలి అని, అటువంటి ప్రయోజనం కోసం లలితా హాస్పిటల్ లో గత కొన్ని సంవత్సరాలుగా మినిమల్ యాక్సిస్ (లాపరోస్కోపీ) మరియు లేజర్ సహాయంతో ఆపరేషన్ ను చేస్తున్నాము. ఎండోస్కోపిక్ థైరాయిడిక్టమీ మరియు లాపరోస్కోపీ ద్వారా పలు అరుదైన ఆపరేషన్లు కూడా చేస్తున్నాము అని చెప్పారు. పైల్స్ వ్యాధి అంటే చాలా మంది భయం, సిగ్గు కారణంగా తీవ్రత ఎక్కువయేంత వరకు బయట పడరు. అలాంటి వాటికి అంటే ఫిజర్, ఫిస్టులా, పైలో నై డల్ సైనస్, మొదలగు సమస్యలకు కూడా లేజర్ ఉపయోగించి తక్కువ ఖర్చుతో సులభంగా నొప్పి లేకుండా చేయవచ్చు. కిడ్నీ లో రాళు ఉన్నవారికి లేజర్ ద్వారా చికిత్స అందించవచ్చు. స్త్రీల గర్భాశయంలో ఏర్పడే పెద్ద గడ్డలను ( ఫైబ్రాయిడ్స్) సైతం నీడిల్ హెల్ సర్జరీ (ఎంబోలెక్టమీ) ద్వారా కరిగించవచ్చు. వారికోస్ వెయిన్స్ చాల సేపు నిలబడే వారికే కాదు, చాలామందికి వివిధ కారణాలు వల్ల కలుగుతున్నాయి . ఈ సమస్యకు లేసర్ చికిత్స ద్వారా సులభమైన పరిష్కారం అందించగలం అని వివరించారు. వివిధ రక్త నాళాలలో ఏర్పడే రక్తపు గడ్డల వలన రక్త సరఫరా తగ్గినవారికి పిన్ హెరీల్ సర్జరీలు ద్వారా ఆధునిక పద్ధతిలో మన హాస్పిటల్ లో చేస్తున్నామని డాక్టర్ చెప్పారు.

## వివా,వివిఐటిను సందర్శించిన

# శ్రీశృంగేరీ శారదా పీఠాధిపతి



**గుంటూరు : నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) ;** దక్షిణామ్నాయ శ్రీశృంగేరీ శారదా పీఠం 37వ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వివిఐటి కళాశాలను సందర్శించి విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆశీర్వచనాలను అందించారు. వివిఐటి కళాశాల చైర్మెన్ వాసిరెడ్డి విద్యాసాగర్, అరుణప్రియ దంపతులు విధుశేఖర భారతీ మహాస్వామి వారికి పూర్ణకుంభస్వాగతం పలికారు. విజయయాత్రా మహొత్సవంలో భాగంగా గుంటూరు పర్యటనకు విచ్చేసిన స్వామీజి, వివిఐటి ఆహ్వానం మేరకు కళాశాలను సందర్శించి విద్యార్థులకు అనుగ్రహసంభాషణ అందించారు. విద్యార్థులను కేవలం పిల్లలు అనిమాత్రమే అనుకూడదని వారు మన దేశం యొక్క అపారమైన భవిష్యత్ అని అన్నారు. విద్యార్థులకు విశేషమైన బుద్ధికొరకు విద్యాభ్యాసం ముఖ్యమైనది అని అన్నారు. ఆధునిక విద్యను అందించడం ద్వారా మనదేశం భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని అన్నారు. ధృడమైన లక్ష్యం ఎంచుకుని వాటిని సాధించేలా కృషిచేయాలని విద్యార్థులకు సూచించారు. గొప్పవారిమి కావాలి అని అనుకుంటే సరిపోదు దానికి తీవ్రమైన కోరిక కృషి కలిగి ఉండాలని అన్నారు. దేశం, ధర్మం రెండూ రెండు కళ్ళవంటివి అని వాటిని మనం పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, సెక్రటరీ బదరీ ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేటపాలెం ఇంచార్జి ఎంపిడిఓగా శివ సుబ్రహ్మణ్యం



**వేటపాలెం, నవంబర్ 20(ఆంధ్రపత్రిక):** చీరాల ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం వేటపాలెం మండలానికి ఇన్చార్జి ఎంపిడిఓ గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఉన్న ఎంపీడీవో ఎం రాజేష్ బాబు అనారోగ్య కారణల వల్ల సెలవు మీద ఉండటంతో చీరాల నుంచి వచ్చి అదనపు బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, సర్వేలు, సచివాలయ సిబ్బందితో టైం టు టైం పని చేయిస్తానని తెలిపారు. సచివాలయం కు వచ్చే ప్రజలకు కావలసిన ప్రభుత్వ సేవలను సచివాలయ సిబ్బంది తో కలసి పారదర్శకంగా చేసేందుకు కృషి చేస్తానన్నారు. మండలం లోని ప్రజలందరికీ కావలసిన సర్వీస్ లను విధిగా పూర్తి చేయడానికి సన్నద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఎం పి డి ఓ కార్యాలయ సిబ్బంది అయన ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో యూ డి సి మస్తాన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టెక్వాండో పోటీలకు జడ్పీ విద్యార్థి లాస్య ప్రియ



**వేటపాలెం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) :** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి వై. లాస్య ప్రియ జాతీయస్థాయి టెక్వాండో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. ఫణి సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 16, 17 తేదీలలో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో వై లాస్య ప్రియ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ నెల 28 నుండి డిసెంబర్ 2 వరకు హర్యానా లో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి.పణి సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరమ్మ, పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ సురేఖ, విద్యార్థిని విద్యార్థులు లాస్య ప్రియకు అభినందనలు తెలిపారు.

# అమెజాన్ ఇంటర్నెట్ షిప్‌కు సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థి ఎంపిక



**వేటపాలెం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో బిటెక్ డేటా సైన్స్ విభాగంలో ఆఖరి సంవత్సరం చదువుతున్న గోపు సింధుజ అమెజాన్ ఇంటర్నె షిప్ కు ఎంపికైనట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే .జగదీష్ బాబు మాట్లాడుతూ పరీక్షలకు అమెజాన్ కంపెనీ ఆంధ్ర ప్రదేశ్ లోని అనేక కళాశాల విద్యార్థులకు ఆన్లైన్ ఇంటర్వ్యూలు నిర్వహించగా అందులో వరుసగా జరిగిన మూడు రౌండ్ల పరీక్షలో అర్హత సాధించి గోపు సింధుజ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజనీర్ ఇంటర్నెట్ షిప్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికల్లో ఎంపికైన విద్యార్థినికి నెలకు 1.10 లక్షల వేతనం మరియు ఇతర అలవెన్సులు లభిస్తాయని ప్రాంగణ ఎంపికలు అధికారి ఎన్ పూర్ణ చంద్ర రావు తెలిపారు. ఈ సందర్భంగా సింధు జాను డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కె సుబ్బారావు, అక్రిడేషన్ డైరెక్టర్ సి సుబ్బారావు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# సమగ్ర విద్యా వికాసానికి తోడ్పడాలి: రాజేశ్వరరావు



**అద్దంకి/ దరిశి నవంబరు20( ఆంధ్ర పత్రిక) :** సమగ్ర విద్యా వికాసానికి తోడ్పడాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ గురజాల రాజేశ్వరరావు కోరినారు పోరు మాట్లాడుతూపాఠశాలలో విద్యార్థులు ఎలాంటి భయానికి ఒత్తిళ్లకు ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా చదువుకునే వాతావరణం ప్రభుత్వం కల్పిస్తుందని వారు అన్నారు దర్శి పట్టణంలోని సాయి నగర్ నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు ఈనెల 14 నుండి 20 తేది వరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతున్న "బంగారు బాల్యంలి కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు బాల్యం మధుర స్మితులను పొందుతూ పిల్లల ఆలోచన శక్తి,సృజనాత్మకను పెంచుకునే విధంగా తల్లిదండ్రులకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కో–ఆర్డినేటర్ నాగమణి అధ్యక్షత వహించారు. డి బి ఆర్ సి రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ బాల్య వివాహాల వలన సమాజంలో దురాచారానికి దారిద్ర్యానికి ప్రతిరూపం ఇది చదువు ఆటపాటలు గడపాల్సిన బాల్యాన్ని కష్టాల జీవితంలోకి తీసి పెడుతుందని ఆయన తెలియజేశారు సార్ఫ్ రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ షేక్ ముత్తర్ అబ్బాస్ మాట్లాడుతూ బాల్యంలో పిల్లలు వారి యొక్క భవిష్యత్తు గురించి కలలు కంటూ నేను టీచర్, డాక్టర్లను అవుతా అనే కలలను పసివయసులోనే పాడు చేసి పద్ధతి ద్వారా ఈ సమాజం చూస్తున్నందున ప్రతి ఒక్కరు ఆ దిశగా లోను కాకుండా బాల్యంలోనే వారి యొక్క జీవన విధానం మార్పు తీసుకువచ్చే విధంగా కృషి చేయాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ దర్శి మండల %జుఔ% ఆర్.విజయలక్ష్మి, డి బి ఆర్ సి ముండ్లమూరు మండల కోఆర్డినేటర్ డేవిడ్ ఓఎల్సి సెంటర్ టీచర్ సుభాషిని అంగన్వాడి టీచర్ లక్ష్మి గ్రామ పెద్దలు పాల్గొన్నారు తదుపరి బాలహక్కుల వారోత్సవాలలో భాగంగా అంబేద్కర్ బాలల విజ్ఞాన కేంద్రం నందు నిర్వహించిన ఆటల పోటీలు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన బాలబాలికులకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించడం జరిగినది

# పంటల బీమాకు రైతు వాటా చెల్లించాలి: ఏవో వెంకటకృష్ణ



**అద్దంకి నవంబరు20 (ఆంధ్రపత్రిక) ;** వరి మొక్కజొన్న శనగ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రబి 2024=25 సీజన్ లో రైతులు స్వతగా వారే పంటల బీమాకు రైతు వాట ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు బుధవారం మైలవరం ఉప్పలపాడు గ్రామంలో పొలం పిలుస్తున్న కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరి కి 126రూపాయలు మొక్కజొన్నకి 105 రూపాయలు శనగ పంటకి 84 రూపాయలు ఎకరాకు చెల్లించాలని తెలిపారు చెల్లింపు గడువు మొక్కజొన్న,శనగ కి డిసెంబర్ 15 వ తేదీ కి డిసెంబర్ 31 చివరి తేదీ అని తెలిపారు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు అని రైతులు అందరూ మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు ఉద్యాన అధికారి ఎస్ దీప్తి మాట్లాడుతూ బిందు మరియు తుంపర సేద్య పరికరాలు కు రాయితీ అందిస్తున్నామని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు కార్యక్రమం లో వ్యవసాయ సహాయకులు రఫీ రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కామినేని నరేష్ పుట్టినరోజు వేడుకలు



తిరువూరు నవంబర్ 20( ఆంధ్రపత్రిక): వైఎస్ఆర్సిపి నాయకులు తిరువూరు మండల యువజన ప్రధాన కార్యదర్శి కామినేని నరేష్ పుట్టినరోజు వేడుకలు తిరువూరు పట్టణంలోని 15 వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ శిల్పకళశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మాజీ పి ఎ సి ఎస్ అధ్యక్షులు తాళ్లూరి నవీన్,15 వ వార్డు కౌన్సిలర్ మోదుగు ప్రసాద్,16 వ వార్డు ఇన్చార్జి తిరుమలశెట్టి,వేణు, టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్. రాజ్ మహమ్మద్, వైఎస్ఆర్సీపీ నాయకులు కాలసాని. నాగేశ్వరరావు ,13 వ వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు ఇనపనూరి.రవి పాల్గొని భారీ కేకును కట్ చేసి అనంతరం తాళూరి నవీన్ మాట్లాడుతూ కామినేని నరేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుక లు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు.

## శావలదేవదత్ ప్రమాణ స్వీకారానికి హాజరైన

### తిరువూరు మాజీ ఏఎంసి చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి



ఎ.కొండూరు నవంబర్ 20( ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ గా తిరువూరు నియోజవర్గ తెలుగు దేశం పార్టీ మాజీ ఇన్చార్జ్ శావలదేవదత్ ప్రమాణ స్వీకారం గుంటూరు ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరువూరు మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి పాల్గొని శావల దేవదత్ కు శుభాకాంక్షలు తెలిపి పూల బొకే అందజేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అలవాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం శావల దేవదత్ చేసిన కృషి త్యాగం మర్చిపోలేమన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను పొంది ఎన్డీఏ కూటమికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్ జగన్‌ను కలిసిన

### వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి



మైలవరం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక): వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం తాడేపల్లిలోని వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇప్పటివరకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగిన అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డిని అదే పదవిలో కొనసాగాలని వైయస్ జగన్ సూచించినట్లు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఇందుకు వైయస్ జగన్కు కిరణ్ కుమార్ రెడ్డి పూల బోకే ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరువురు మధ్య మైలవరం నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో పార్టీ పనితీరు, జరుగుతున్న పరిణామాలు, భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహం, అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలు, అదే విధంగా సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వంపై ప్రశ్నించిన వైయస్సార్సీపి కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్న తీరుపై ఇరువురి మధ్య కొద్దిసేపు చర్చ జరిగినట్లు వెల్లడించారు. కేసులకు భయపడకుండా కార్యకర్తలకు భరోసా కల్పించే విధంగా నాయకులు అండగా ఉండాలని జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా కూటమి అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు గడిచినా ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన విషయంపై ప్రజలకు తెలియజేయాలని సూచించినట్లు కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. పార్టీ పటిష్టతపై దృష్టి సారిస్తూ గ్రామస్థాయిలో పార్టీని పటిష్ట పరుస్తూ రాబోయే ఎన్నికలకు పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైయస్ జగన్ సూచించారని వెల్లడించారు. రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తూ అందరిని కలుపుకుపోతూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

## జగన్‌వి దిగజారుడు రాజకీయాలు

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్నా) విమర్శ



మైలవరం, నవంబర్ 20: (ఆంధ్ర పత్రిక): మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కి దిగజారుడు రాజకీయాలు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నేరు ప్రసాద్ (అన్నా) విమర్శించారు బుధ వారం ఆయన మీడియాతో మాట్లాడు తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లిదండ్రులు గురించి దిగజారుడు వ్యాఖ్యలు చేసిన పులివెం దుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీకు కుటుంబ వ్యవస్థ గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా అని ప్రశ్నించారు. తండ్రి శవాన్ని ఇంటి చేరక ముందే రాజకీయాలు చేసిన వ్యక్తి, తల్లి పై అనుచిత వ్యాఖ్యలు చేయించిన నీకు ఎదుటి వారి కుటుంబ గురించి మాట్లాడే అర్హత నీకు లేదన్నారు.

సొంత తల్లి, చెల్లెలు నువ్వు నికృష్టుడివని నీకు దూరంగా బ్రతుకుతున్నారు, సొంత చెల్లిని నీ తండ్రికి పుట్టలేదని తల్లి గురించి నీచంగా సోషల్ మీడియాలో రాతల రాసిన వ్యక్తిని వెనకేసుకురావడానికి సిగ్గు లేదా జగన్ అని ప్రశ్నించారు.రాజకీయాలకు సంబంధం లేకుండా స్వచ్ఛంగా బ్రతికిన వ్యక్తులు ఖజ్జురనాయుడు, అమ్మణమ్మ, అలాంటి వారి పై మాట్లాడటానికి సిగ్గు ఉందా..?అన్నారు. ఆస్తులు మీద తప్ప మనుషుల విలువలు తెలియని జగన్ లాంటి సైకో,రాక్షస జాతికి సభ్యసమాజంలో ఉండే అర్హత లేదన్నారు.

# బార్లను తలపిస్తున్న మద్యం షాపులు

### ఉదయం నుండే బార్లా తెరిచేస్తున్న తలుపులు

### సమయపాలన పాటించకుండా అడ్డగోలుగా అక్రమాలు-అయితే మాకేంటి అంటున్న అధికారులు

కాత్రేనికోన, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక) : కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన మద్యం పాలసీ లైసెన్సీలకు కాసుల వర్షం కురిపిస్తోంది. లక్షలు పెట్టాం, కోట్లు కొల్లగొడతాం అంటూ లైసెన్సీలు తొడ కొడుతున్నా అధికారులు మాత్రం మాకేం తెలియదు మేమేం చూడలేదు అన్నట్లుగా అటు వైపు తిరిగి చూడడంలేదు. అయితే ఒక్కోసారి ఉరుము ఉరిమి మంగలం మీద పడ్డట్లుగా నాలుగు నిబ్బులతో దొరికినవాన్ని పట్టుకుని ఫోటోలకు ఫోజులిస్తూ గబ్బులేపుతున్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి బెల్టుషాపులు కనపడితే బెల్టు తీయండి అంటూ ఆదేశాలు జారీచేసినా అధికా రులు బెల్టులు తీయ కపోవడంతో బొజ్జలుబాగా పెరిగాయి. బెల్టు తీస్తే ప్యాంటు జారిపోతుందనేమో, లేక ఎక్సైజ్ అధికారులు బెల్టులు పెట్టుకోవడం మానేసారో అనే అను మానం కలుగుతోంది. ఇక ఇటీవల కొత్తగా మద్యం దుకాణాలు దక్కించుకు న్న వారి రొట్టె విరిగి నేతిలో పడ్డట్లుగా అయింది. తమకు సమయపాలన లేదు, తమకు పర్మిట్ రూములకు పర్మిషను అవసరంలేదు, మేము లేచిందే సమ యం, అమ్మిందే మందు అన్నట్లుగా ఉంది వారి వాలకం చూస్తుంటే. ఉదయం




పదిగంటలకు తెర వ వలసిన షాపుల తలుపులు ఎనిమిది గంటలకే బార్లా తెరుచుకుంటున్నాయి. షాపు ప్రక్కనే మరో షాపును తీసుకుని బార్ ను తలపించేలా అన్ని హంగులూ ఏర్పాటు చేసి, మద్యం ప్రియులను రా రమ్మని ఆహ్వానించి సంక్రాంతి పండుగకు వచ్చిన కొత్త అల్లుడిలా అన్ని మద్యాదలూ చేస్తూ, అడిగిన బ్రాండు సరుకు ఫుల్ బాటిల్ ఓపెన్ చేసి లూజుగా వేసి ఇస్తున్నారు. దీనితోపాటుగా గ్లాసు, సోడా, వాటర్ ప్యాకెట్, బాటిల్, తినేందుకు జీడిపప్పు వేపుడు ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నారు. వేళాపాళా లేకుండా మద్యం షాపులను తెరిచి లూజు విక్రయాలు సాగించినా అధికారులలో మాత్రం చలనం ఉండడంలేదు. మూడు నెలలు కర్రసాము నేర్చుకుని మూలన కూర్చున్న ముసల మ్మ నడుం విరగ్గొట్టినట్లుగా రెండు లేక మూడు క్వార్టర్ బాటిళ్లతో ముసలివాళ్లను పట్టుకొని అంతర్జాతీయ తీవ్రవాదిని పట్టుకున్నట్లుగా ఫోటోలకు ఫోజులివ్వడంతో ఆ శాఖ అధికా రులపై ప్రజలకు అసహ్యం పుడుతోంది. ఇది నిజంగా నిజం ఒకవేళ అనుమానం ఉంటే ఎక్సైజ్ అధికారులు నమోదు చేసిన కేసులలో యాభై, అరవై సంత్సారాలు దాటినవారే ఉంటారన్నది ఇందుకు నిదర్శనం. కాత్రేనికోన మండలంలో ఆరు మద్యం దుకాణాలు ఉండగా, గేటు సెంట రులోని మద్యం దుకాణంలో భారీగా అమ్మకాలు జరుగుతాయి. ఇక్కడ ఏ సమయంలో చూసినా షాపు ప్రక్కన ఉన్న మరోషాపులో లూజు విక్రయా లు కూడా భారీగానే జరుగుతున్నాయి.

ముఖ్యమంత్రి చెప్పినట్లుగా లూజు విక్రయాలు జరిపినా, బెల్టు షాపులను ప్రోత్సహించినా లైసెన్స్ ను కాన్సిల్ చేసేలా చర్యలు తీసుకోవాలని, అప్పుడే మద్యం సిండికేటు గాళ్లకు బుద్ధి చెప్పనట్లు అవుతుందని స్థానిక ప్రజలు అభిప్రాయ పడుతున్నారు..

# కిమ్స్‌లో అందుబాటులో అత్యాధునిక వైద్య సేవలు

### -రాష్ట్రంలోనే తొలిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఆధారిత ఓసిటి మరియు రొటాబ్యులేషన్ ద్వారా గుండె చికిత్సలు

### -కిమ్స్ సీఈవో, ఛీఫ్ కార్డియాలజస్ట్ డాక్టర్ రామరాజు బృందం వెల్లడి






రాజమహేంద్రవరం,నవంబరు 20(ఆంధ్రపత్రిక): ఎన్నో ఉన్నత అత్యాధునిక వైద్య విధానాలను అందుబాటులో ఉంచిన రాజమండ్రి కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ యాజమాన్యం ఇప్పుడు అడ్వాన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ ) ఆధారంగా చేసే ఓ సి టి వైద్య చికిత్స కూడా అందుబాటులోకి తెచ్చినట్లు కిమ్స్ సీఈవో, ఛీఫ్ కార్డియాలజస్ట్ డాక్టర్ ఎన్. రామరాజు చెప్పారు. ఇది రాష్ట్రంలోనే తొలిసారి రాజమండ్రిలో ఈ విధానం అందుబాటులో ఉందని తెలిపారు. కార్డియాలజి సర్జన్ డాక్టర్ సతీష్, కార్డియాలజిస్టులు డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ఫణి తేజ, డాక్టర్ రేవంత్ డాక్టర్ చెన్నకేశవ మరియు కార్డియాక్ సర్జన్ డాక్టర్ పుష్పమి తదితరులతో కల్పి హోటల్ షెల్టాన్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

2001లో బొల్లినేని కిమ్స్ ప్రారంభించి, యాంజియోగ్రామ్, బైపాస్ సర్జరీ, రోటా బ్లషన్ వంటివి చేయడానికి ముందుకొస్తే చాలామంది ఆశ్చర్యపోయారని, , హైద్రాబాద్, బెంగుళూరు లకు వెళ్లిపోతామని అన్నపుడు పేషేంట్స్ లో అవగాహన పెంచి ఇక్కడే ఆపరేషన్లు చేయడం ప్రారంభించామని డా రామరాజు గుర్తుచేసుకు న్నారు. తర్వాత కాలంలో డా సతీష్ చేరారని, హాస్పిటల్ లో ఇప్పటివరకు చేసిన ఆపరేషన్స్ లో 13వేల సర్జరీలు డా సతీష్ ఒక్కరే చేసి రికార్డు నెలకొల్పారని తెలిపారు. స్టెంట్స్ వేయడం, ఆపరేషన్లు చేయడం, బ్లాక్స్ ని క్లియర్ చేయ డం ఇలా ఎన్నో వైద్య విధానాలతో పేషేంట్స్ కి మంచి చికిత్స అందిస్తూ వస్తున్న కిమ్స్ ఇప్పుడు మరిన్ని కొత్త వైద్య విధాలను అందుబాటులోకి తెచ్చినట్లు డాక్టర్ రామరాజు వివరించారు. సాధార ణంగా వందమందిలో ఒక్క గుండె వ్యాధిగ్రస్తుడికి అయోర్టిక్ చాలా సన్నగా ఉంటు ందని, అటు వంటి గుండె వ్యాధిగ్రస్తులకు కూడా వాల్వులు రీప్లేస్మెంట్ చేసి రూట్ డైలేషన్ ప్రొసీజర్ ద్వారా ఇప్పటికీ పదిమంది గుండె వ్యాధిగ్రస్తులకి పైగా విజయవంతంగా అమర్చినట్లు డాక్టర్ రామరాజు చెప్పారు. అలాగే అయో ర్టిక్ వాల్, అసెండింగ్ అయోర్ట్ రీప్లేస్మెంట్ ప్రొసీ జర్లు (బెంటల్ ప్రొసీజర్) హైదరాబాద్ లో మాత్రమే అందుబాటులో ఉండే దని అయితే ఈ ఆధునిక చికిత్స ఇప్పుడు కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ లో కూడా అందుబాటులో ఉందని చెప్పడానికి సంతోషిస్తున్నామని ఆయన అన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ , పునరావృత్త బ్రెయిన్ స్ట్రోక్ చికిత్స కు అవసరమైన కరోటేడ్ ఎండర్టెక్టమీ ప్రొసీజర్ కొంతమందికే అవసరపడే ఈ వైద్య విధానంతో దాదాపు 60 మంది వ్యాధిగ్రస్తులకు దిగ్విజయంగా చికిత్సలు అందించి, మెరుగైన జీవితాన్ని అందించినట్లు ఆయన తెలిపారు.

అత్యాధునిక వైద్య విధానాలని రాజమండ్రి కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ లో అందరికీ అందుబాటులో ఉంచి నందున వినియోగించుకోవాలని డాక్టర్ రామ రాజు కోరారు. ఈసం దర్భంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గుండె రక్తనాళాలను శుద్ధిచేసి, స్టెంట్స్ ఎలా వేస్తారో, రక్తనాళాలు పగిలి పోయినపుడు, ఉబ్బినపుడు ఎలాంటి చికిత్స అందిస్తున్నామో వివరించారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవ కరపత్రాలు ఆవిష్కరణ



మునగపాక, నవంబర్ 20, (ఆంధ్రపత్రిక): మండలంలో పాటిపల్లి గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం ఈనెల 25వ తేదీ మరియు నాలుగవ కార్తీక సోమవారం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ తెలియజేశారు. ఈ సందర్భంగా కళ్యాణానికి సంబంధించిన కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. అదేవిధంగా శనివారం ఉదయం 8 గంటలకు స్వామివారి కల్యాణరాట వేస్తున్నారని మరియు కళ్యాణం రోజు అనగా సోమవారం భారీ అన్న సమరాధన జరుగునని, సాయంత్రం ఐదు గంటలకు మంగళ వాయిద్యాలతో మేళతాళములతో గ్రామపురవీధులలో అమ్మవారికి మహిళా భక్తులచే సారే మరియు ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు కలదని ఉత్సవ కమిటీ వారు తెలియజేశారు.

# రాష్ట్ర రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావుకి సత్కారము




అచ్యుతాపురం, నవంబర్ 20, (ఆంధ్రపత్రిక): ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర రోడ్లు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావుని సత్కరించిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సాయి కృష్ణ. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాస్, మునగపాక హైస్కూల్ కమిటీ చైర్మన్ ఆడారి సూర్యచంద్రరావు, మునగపాక గ్రామ పార్టీ అధ్యక్షుడు దాడి శివ, వెలగా మురళి, బుద్ధ వెంకటి, పెంటకోట కళ్యాణ్ దిలీప్ చక్రవర్తి, ఎదురు రాము పాల్గొని, అభినందనలు తెలియజేశారు.

## బండి ముత్యాలమ్మ భక్తుల హుండీ ఆదాయం రూ.13 లక్షల 53, 486 రూపాయలు



మొగల్తూరు, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక): మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి భక్తులు హుండీ లెక్కింపు బుధవారం భీమవరం దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లెక్కింపు జరగగా 69 రోజులకు 13 లక్షల 53, వేల 486 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్ విలేకరులకు తెలిపారు.

అలాగే మరిడి మహాలక్ష్మి అమ్మవారి భక్తుల హుండీ లెక్కింపు నిర్వహించగా 69 రోజులకు 4.205 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ చైర్మన్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరువూరుకు నూతన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



తిరువూరు, నవంబర్ 20 (ఆంధ్ర పత్రిక): తిరువూరు కేంద్రంగా పోతున్న రైలు మార్గం ఏర్పాటు చేయాలని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు ను కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన రైలు మార్గం తిరువూరుకు సమీపంలో వెళ్తుందని ఆ రైలు మార్గం తిరువూరుకు వచ్చేలా ఒక రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. తిరువూరులో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయ డం వల్ల రవాణా మార్గం చాలా సులభతరం అవుతుందని, తిరువూరు ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాలని, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజ ను ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు కోరారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### తాసిల్దార్ రాజ్ కిషోర్



మొగల్తూరు, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక): ప్రజా సమస్యలు తక్షణం పరిష్కరించేందుకు అధికారులు కలిసి పనిచేయాలని మొగల్తూరు మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ అన్నారు. బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు ఆయన మండల స్థాయి అధికారులకు నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో మొగల్తూరు ఎంపీడీవో చిటికెల త్రిశూల్ పాణి, మొగల్తూరు మండల బస్సు సంవర్ధన శాఖ అధికారిని గొట్టుముక్కల నీలిమ, మండల విద్యాశాఖ అధికారి 2 ఉన్నమట్ల శామ్యూల్ జాన్, ఎంపీడీవో కార్యాలయ ఈవోపీఆర్డినే నవీన్ కిరణ్, ఎంపీడీవో కార్యాలయ సూపరెంటెంట్ ఎన్సిహెచ్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## 23 నుంచి సయ్యద్ ముస్తాక్ అలీ క్రికెట్ పోటీలు

### విశాఖ, విజయనగరంలో ఏర్పాట్లు పూర్తి

### ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు



మధురవాడ, నవంబర్ 20 (ఆంధ్ర పత్రిక): దేశవాలీ టీ20 క్రికెట్ టోర్నీ అయిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ పోటీలు విశాఖపట్నం పీఎంపాలెం ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, విజయనగరంలోని పీవీజీ రాజు కాంప్లెక్స్, విజ్జి స్టేడియంలలో ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు. ఈ మ్యాచ్‌లు డిసెంబర్ 5వ తేదీ వరకు జరుగుతాయని వెల్లడించారు. మ్యాచ్ నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో అస్సాం, రైల్వేస్, చండీగఢ్, పాండిచ్చేరి, విదర్భ, ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్ జట్లు పోటీపడనున్నాయి. ఆయా జట్లు బుధవారం విశాఖపట్నం చేరుకున్నాయి. ఇండియా, ఐపీఎల్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆటగాళ్లు ఇందులో పాల్గొననున్నారు.

## జి.సి.సి చైర్మన్ కిడారిని కలిసిన గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి



వేపాడ,నవంబర్,20(ఆంధ్రపత్రిక): రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణకుమార్ ను రాష్ట్ర గిరిజన కో -ఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి బుధవారం శృంగవరపుకోటలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి పట్టణంలోని పలు గిడ్డంగులను పరిశీలించారు.అదేవిదంగా గిడ్డంగుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి తెలిపారు.గిడ్డంగుల మరమ్మత్తులకు ప్రత్యేక నిధులు కేటాయించే విధంగా ప్రభుత్వాన్ని కోరుతానన్నారు.ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట తెదేపా మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.ఎ నాయుడు,పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## రేబాకలో విఘ్నేశ్వర దేవాలయం 14వ వార్షికోత్సవ వేడుకలు

అనకాపల్లి,నవంబర్,20(ఆంధ్రపత్రిక): మండలం రేబాక గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ రేబాక చిన్నారావు ధన సహాయంతో 2011వ సంవత్సరం నవంబర్ 20వ తేదీన గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి దేవాలయాన్ని నిర్మించడం జరిగింది,అప్పటి నుండి ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు జరుగుచున్నాయి.. నవంబర్ 20వ తేదీన వార్షికోత్స వేడుకల్లో భాగంగా ఈరోజు ఉదయం విఘ్నేశ్వర దేవాలయంలో మూలవిరాటకు అబిషేకాలు, అర్చనలు, పూజలు గణపతి హెూమం నిర్వహించారు అనంతరం మామిడి చిన్నారావు దన సహాయంతో సుమారు 2000 మందికి అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు మామిడి చిన్నారావు అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విఘ్నాలు తొలగించి శుభాలు కలిగించే విగ్నేశ్వర దేవాలయం నిర్మించడం శుభపరిణామం దేవాలయాలయాలకు సేవ చేయడం..భగవన్నామాన్ని కొలవడం పూర్వజన్న సుకృతం...అన్ని దానాల కంటే అన్న దానం ఎంతో పుణ్యఫలమైనదని అన్నారు.. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం గణపతి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# బాలల భద్రత-అందరి బాధ్యత

## డాక్టర్ స్రవంతి రాయ్

**విజయవాడ, నవంబరు 20 (ఆంధ్రపత్రిక):** ఆపదలో ఉన్న బాలలను రక్షించటం, ఆదుకోవడం బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని విజయవాడ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్చార్జి ఏసిపి డాక్టర్ స్రవంతి రాయ్ అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు మరియు ప్రపంచ బాలలపై జరుగుతున్న హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 7వ రోజు కార్యక్రమంలో భాగంగా మేరీస్ స్టెల్లా కళాశాల, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, సంయుక్త ఫౌండేషన్, పోలీసు శాఖ-ఎహెచ్‌టియూ, మహిళా శిశు సంక్షేమ శాఖ, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ, కృపా ఫౌండేషన్, ప్రభుత్వ శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థల వారి సంయుక్త నిర్వహణలో ఈరోజు 20.11.2024 విజయవాడ, మేరీ స్టెల్లా కళాశాల నందు బాలల హక్కుల వారోత్సవాలను మరియు ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన అవగాహన చైతన్య కార్యక్రమంలో ఏసిపి డాక్టర్ స్రవంతి రాయ్ మాట్లాడుతూ బాలలందరూ చదువులో మరియు అన్ని రంగాలలో రాణించాలని, సమాజంలోని అసమానతలు రూపు మారటానికి చదివే ఒకే ఒక్కఆయుధమని తెలిపారు. బాల్యవివాహాలు, బాలలపై వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత అని తెలిపారు. బాలికలు టీనేజీ ప్రేమలో మాయలో పడవద్దని అప్రమత్తంగా ఉండమని, చదువుకొని తన కాళ్ళ మీద నిలబడే విధంగా స్వయం శక్తితో ఉండాలని, జీవితంలో స్థిరపడిన తర్వాతే వివాహం గురించి ఆలోచించాలని, తల్లిదండ్రులు ప్రతి బాలికను చదివించి ఉన్నత స్థితికి తీసుకురావడానికి ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



అనంతరం గౌరవ అతిథిగా విచ్చేసిన మరిస్ స్టెల్లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. సిస్టర్ జసింతా క్వార్టర్స్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు వారి జీవితం ఉన్నత స్థితి కొరకు కలలుకనాలని, ఆ కలలు సాకారం దిశగా కష్టపడి సాధించాలని తెలిపారు. బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా బాలలలో మరియు సమాజంలో అన్ని వర్గాల ప్రజలలో అవగాహన చైతన్యం నింపటానికి ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ మరియు ఇతర సంస్థలు చేసిన కృషిని అభినందించారు. అనంతరం పోలీసు శాఖ నుంచి విచ్చేసిన వాసవి ఇన్స్పెక్టర్ మహిళా పోలీస్ స్టేషన్ మాట్లాడుతూ బాలలు సైబర్ మోసాలకు లోను కాకుండా ఉండాలని అపరిచిత వ్యక్తుల పరిచయాలతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ప్రతి ఒక్కరూ బాలల హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని ఆ హక్కులను పొందుతూ అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. బాలలకు ఏదైనా ఇబ్బందులు కలిగితే వెంటనే పెద్దలకు, తల్లిదండ్రులకు గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గాని పోలీస్ 100/112 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ 181 అని తెలియజేయాలని కోరారు. బడి ఈడు పిల్లలు బాల కార్మికులుగా ఉండకూడదని బాలలందరూ బడిలోనే ఉండాలని తెలిపారు. బాలలపై లైంగిక వేధింపులు, శారీరక వేధింపులు ఉండకూడదని తెలిపారు. బాలలు ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండాలని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించి నడిపించిన మ్యారేజ్ స్టెల్లా కళాశాల లెక్చరర్ స్వప్న మాట్లాడుతూ బాలల హక్కుల పట్ల బాలల సమస్యల పట్ల అవగాహన చైతన్యం నింపటానికి ఈ బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా బాలలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని మత్తు జీవితాన్ని చిత్తు చేస్తుందని తెలిపారు.

ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్ అరవ.రమేష్ మాట్లాడుతూ బాలల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమని బాలలందరిని చదివించాల్సిన బాధ్యత పెద్దలందరిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్స్ సెల్ సెక్రెటరీ డాక్టర్ మంగాదేవి, లెక్చరర్స్ మంజుల కెప్టెన్ శైలజ కళాశాల లెక్చరర్లు మరియు సిబ్బంది, కృపా ఫౌండేషన్ చైర్మన్ రవీంద్ర, బాలల హక్కుల కార్యకర్తలు పెండ్యం విజయ్ కుమార్, పి.సందీప్ కుమార్, ప్రజా గాయకులు ఆర్.పిచ్చయ్య, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ సంస్థ కౌన్సిలర్ బిందు, మహిళా పోలీసులు మెర్సీ, లావణ్య యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్ఐ కెవి.సుబ్బారావు, ప్రభుత్వ మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు కళాశాల విద్యార్థి నులు 600 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కోటే ప్రకాష్ అరవ రమేష్ ఆలపించిన చైతన్య గీతాలు విద్యార్థినులలో ఉత్తేజాన్ని నింపాయి. అనంతరం వారోత్సవాల పోస్టర్ను ఆవిష్కరించ డంతోపాటుగా బాలల హక్కులకై ప్రతిజ్ఞ చేశారు.

# ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

## తెలుగుదనానికి తేజోవంతుడు ఎన్టీఆర్: ఎమ్మెల్యే బోడే ప్రసాద్



**పెనమలూరు,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** నూతనంగా స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నూతన విగ్రహాన్ని స్థానిక శాసనసభ్యులు బోడే ప్రసాద్ ఆవిష్కరించారు. పోరంకిలోని నారాయణపురం కాలనీలోని బొబ్బావారి వీధిలో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచం వ్యాప్తంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలుదిక్కుల నిలబెట్టిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి 8 నెలలోనే పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. భారత దేశ చరిత్రలోనే సువర్ణా క్షరాలతో లిఖించదగిన అంశమని కీర్తించారు. పేదలకు కట్టేడు అన్నం పెట్టని పార్టీ ఏందుకని? అప్పటి నిరంకుశ ఇందిరా గాంధీ కాంగ్రెస్ ని నిలధీసిన ఘనుడని కొనియాడారు. తొలుత పోరంకి సెంటర్ నుంచి నారాయణపురం కాలనీ వరకు భారీ ద్విచక్ర వాహన ర్యాలీని యలమంచిలి శివ నాయకత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనుమోలు ప్రభాకర్, యలమంచిలి శివ, బొబ్బా శ్రీకాంత్, ఇస్లావత్ సాయినాయక్, పాలడుగు భార్గవ్ పాల్గొన్నారు. అధిక సంఖ్యలో కాలనీవాసులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొనటం విశేషం.

## పాఠశాల సమయం పెంచడం వల్ల
# అనర్థాలు జరిగే అవకాశం ఉంది: ఆప్టా

**అమరావతి.నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల సమయాన్ని పైలట్ ప్రాజెక్టు పేరు మీద సాయంత్రం ఐదు వరకు పెంచడం సమంజసం కాదని ఇలా ఏ రాష్ట్రంలో లేదని ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏజీఎస్ గణపతి రావు కే ప్రకాష్ రావు పత్రికా ప్రకటనలో తెలియచేశారు, దీనివల్ల విద్యార్థులకు లాభం కన్నా నష్టాలు ఎక్కువ జరిగా అవకాశం ఉందని వారు తెలియజేశారు ప్రస్తుతం శీతాకాలం అయినందున సాయంత్రం ఐదు ఇరవై నిమిషాలకే సూర్యాస్తమయం అవుచున్నందున పాఠశాల విడిచిన తర్వాత చీకటిలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు తమ తమ గ్రామాలను చేరుకునేటప్పుడు రహదారి మధ్యలో అనేక ఇబ్బందులు కొన్ని అవాంఛిత సంఘటనలు జరిగే అవకాశం ఉందని వారు తెలియజేశారు ప్రస్తుతం 9,10 తరగతిలో చదువుతున్న విద్యార్థులు యుక్తవయసులో ఉన్నందున మార్గమధ్యంలో వారికి కొన్ని అసాంఘిక దుశ్చర్యలు జరిగే అవకాశం ఉందని వారు వాపోయారు , ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు ఉపాధ్యాయులు బోధనకే ఇబ్బంది కాకుండా విద్యార్థులు నేర్చుకున్నది వంట పట్టించుకోవడం కూడా ఇబ్బంది అవుతుందని కావున ప్రభుత్వం పాఠశాల లను ప్రయోగశాలలుగా మార్చవద్దని వారు రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని లేక ద్వారా కోరుచున్నారు ,కొత్త ప్రభుత్వం ఏర్పడి ఈరోజు కి 6 నెలలు పూర్తయినప్పటికీ గౌరవ విద్యాశాఖ మంత్రివర్యులు ఉపాధ్యాయ సంఘాలతో ఒక్క సమావేశం కూడా ప్రత్యక్షంగా ఏర్పాటు చేయలేదని వారు వాపోయారు గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎన్నో ఒడిదుడుకులకు అవమానలకు ఆందోళనకు గురయ్యారని ఈ ప్రభుత్వమైనా తమను గుర్తించి విద్యావ్యవస్థను బాగు చేస్తాదని ఆశపడ్డామని కానీ ప్రభుత్వ చర్యలు తమ ఆశ నిరాశన్నట్టుగా ఉన్నాయని ఆప్టా నాయకులు పత్రికా ముఖంగా తెలియజేశారు.

# బిర్లా ఓపస్ పెయింట్స్ 4వ ఫ్యాక్టరీ ప్రారంభం



**విజయవాడ,నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** మైసూరుకు సమీపంలోని చామరాజ్‌నగరలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విభాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్ నాల్గవ ప్లాంట్‌ను ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా ప్రారంభించారు. పూర్తిగా ఆటోమేటెడ్, ఇంటిగ్రేటెడ్ పెయింట్ ప్లాంట్ తన వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించింది. ఇది కంపెనీ తయారీ సామర్థ్యాన్ని ఏడాదికి 866 మిలియన్ లీటర్లకు వృద్ధి చేయగా, బిర్లా ఓపస్ పెయింట్స్ సంస్థాపిత సామర్థ్యంతో 2వ అతిపెద్ద డెకరేటివ్ పెయింట్స్ తయారీదారుగా అవతరించింది. ఈ సందర్భంలో ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ, పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించిన మొదటి మూ డేళ్ళలో రూ.10,000 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడానికి సరైన మార్గంలో వెళుతున్నామని అన్నారు.

# వివా,వివిఐటిను సందర్శించిన శ్రీశృంగేరీ శారదా పీఠాధిపతి



**గుంటూరు, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** దక్షిణామ్నాయ శ్రీశృంగేరీ శారదా పీఠం 37వ జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వివిఐటి కళాశాలను సందర్శించి విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆశీర్వచనాలను అందించారు. వివిఐటి కళాశాల చైర్మెన్ వాసిరెడ్డి విద్యాసాగర్, అరుణప్రియ దంపతులు విధుశేఖర భారతీ మహాస్వామి వారికి పూర్ణకుంభస్వాగతం పలికారు.విజయయాత్రా మహోత్సవంలో భాగంగా గుంటూరు పర్యటనకు విచ్చేసిన స్వామీజి, వివిఐటి ఆహ్వానం మేరకు కళాశాలను సందర్శించి విద్యార్థులకు అనుగ్రహసంభాషణ అందించారు. విద్యార్థులను కేవలం పిల్లలు అనిమాత్రమే అనుకూడదని వారు మన దేశం యొక్క అపారమైన భవిష్యత్ అని అన్నారు. విద్యార్థులకు విశేషమైన బుద్ధికొరకు విద్యాభ్యాసం ముఖ్యమైనది అని అన్నారు. ఆధునిక విద్యను అందించడం ద్వారా మనదేశం భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని అన్నారు. ధృడమైన లక్ష్యం ఎంచుకుని వాటిని సాధించేలా కృషిచేయాలని విద్యార్థులకు సూచించారు. గొప్పవారిమి కావాలి అని అనుకుంటే సరిపోదు దానికి తీవ్రమైన కోరిక కృషి కలిగి ఉండాలని అన్నారు. దేశం, ధర్మం రెండూ రెండు కళ్ళవంటివి అని వాటిని మనం పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, సెక్రటరీ బదరీ ప్రసాద్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించండి

## ఔట్సోర్సింగ్ గురుకుల టీచర్ల ఆవేదన



**విజయవాడ, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు యూనియన్ నేత స్టేట్ జనరల్ సెక్రెటరీజె.మల్లిఖార్జున నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. విజయవాడ ధర్నా చౌక్లో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతు నిర్వహించిన కార్యక్రమంలో కే.లక్ష్మి నాయక్ స్టేట్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 పిఆర్సి తమకు అమలు చేయాలని, ఔట్సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి ఆంధ్రప్రదేశ్లో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ ధర్నా చౌక్ నుంచి పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నామని ఇకనైనా తమకు న్యాయం జరిగే వరుకు ఈ నిరసన కొనసాగున్నది అని వివరించారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు య.న్ పరమేష్,యమ్. విజయ్ కుమార్ నాయక్, జి.బ్రహ్మయ్య,య.న్ రమణ,పిటర్ పాల్,డి.రామకృష్ణ, కళ్యాణ్ శ్రీనివాస్,ఏ.తార, యస్.కే.మహమ్మాదా, యూనియన్ స్టేట్ సలహాదారులు,పలువురు గిరిజన గురుకుల ఔట్సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపాలిటీలో
# సమస్యలను పరిష్కరించండి

## అసెంబ్లీలో ప్రస్తావించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు



**మైలవరం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు సమస్యలపై మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు తన స్వరాన్ని వినిపించారు. ఏపీ అసెంబ్లీలో జీరో అవర్‌లో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణకి అసెంబ్లీలో కొండపల్లి మున్సిపాలిటీలోని పలు సమస్యలను పరిష్కరించా లని విజ్ఞప్తి చేశారు. మైలవరం నియోజకవర్గంలో ఉన్న ఒకే ఒక మున్సిపాలిటీ కొండపల్లి మున్సిపాలిటీ అని, 2020 డిసెంబర్లో మున్సిపాలిటీని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో నివసిస్తున్న ప్రజల సంఖ్యకు అనుగుణంగా, వారికి సేవలు అందించడానికి, వివిధ విభాగాల్లో పని చేయడానికి ఉద్యోగస్తులు, పారిశుద్ధ్య సిబ్బంది లేరన్నారు. కొండపల్లి మున్సిపాలిటీకి నిధుల కొరత కూడా ఉందన్నారు. దీని కారణంగా రకరకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక కూడా కోర్టు వివాదాల కారణంగా నిలిచిపోయిందన్నారు. కోర్టు వివాదాలు కూడా ముగిసిపోయి ఇప్పటికి నాలుగు నెలల సమయం గడిచిందన్నారు. తక్షణమే ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యం కలుగుతుందన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో రూ.55 కోట్లతో ఇంటింటికీ నీటికుళాయి కూడా అమృత్ పథకం కింద గత ప్రభుత్వంలో టెండర్లు పిలిచి, తర్వాత రద్దు చేశారన్నారు. దయచేసి కొండపల్లి మున్సిపాలిటీలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడం కోసం తక్షణమే మళ్ళీ టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## మండలంలో ధాన్యం కొనుగోలు
# కేంద్రాలు ప్రారంభం



**గూడూరు, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** గూడూరు మండలం, మల్లవోలు గ్రామంలో ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి కె.ఆంజనేయ కుమార్ తెలియజేశారు. బుధవారం మండలంలోని మల్లవోలు పిఏసిఎస్ నందు మల్లవోలు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏవో మాట్లాడుతూ ధాన్యంలో తేమ శాతం 17 కన్నా తక్కువ ఉండాలని,రంగు మారిన, మొలకెత్తిన, పురుగు పట్టిన, ఐదు శాతం కన్నా ఎక్కువ ఉండరాదని క్వింటా ధర రూ.2300, ఏ గ్రేడ్ రకం రూ.2320 నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం ధాన్యం పంపిన వారం రోజుల్లోగా రైతు ఖాతాలో డబ్బులు జమ చేయబడుతుందని తెలియజేశారు. మండల తాసిల్దార్ డి.రాజ్యలక్ష్మి, గూడూరు మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి నాయుడు, మల్లవోలు పిఏసిఎస్ సీఈవో, మండల అగ్రికల్చర్ అసిస్టెంట్, ప్రత్తిపాటి శ్రీనివాసరావు ,రైతులు పాల్గొన్నారు.

## తిరువూరు డివిజన్‌లోని అన్ని మండలాల్లో
# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## ఆర్డీవో కె.మాధురి



**తిరువూరు, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** యన్.టి.ఆర్ జిల్లా, తిరువూరు డివిజన్‌లోని అన్ని మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు ఆర్డీవో మాధురి బుధవారం తెలిపారు. విస్సన్నపేట మండలంలో 9 రైతు సేవ కేంద్రములలో గాను అన్నింటిలో ధాన్యము కొనుగోలు కేంద్రములు ప్రారంభించడమైనది, తిరువూరు మండలం లో 17 రైతు సేవ కేంద్రములలో 9 చోట్ల ధాన్యము కొనుగోలు కేంద్రములు ప్రారంభించడమైనది, ఎ.కొండూరు మండలంలో మొత్తం 12 రైతు సేవ కేంద్రములలో 4 చోట్ల ధాన్యము కొనుగోలు కేంద్రములు ప్రారంభించడమైనది. గంపలగూడెం మండలం నందు మొత్తం 11 రైతు సేవ కేంద్రములలో 2 చోట్ల ధాన్యము కొనుగోలు కేంద్రములు ప్రారంభించడమైనది, రెడ్డిగూడెం మండలం లో మొత్తం 9 రైతు సేవ కేంద్రములలో 3 చోట్ల ధాన్యము కొనుగోలు కేంద్రములు ప్రారంభించ డమైనది. తిరువూరు డివిజన్‌లోని మొత్తం 27 రైతు సేవ కేంద్రములలో ధాన్యము కొనుగోలు కేంద్రములు ప్రారంభించియున్నా ము మరియు 2,184.5 20 మెట్రిక్ టన్నుల ధాన్యము రైతుల వద్ద కొనుగోలు చేయడమైనది. ఇందు నిమిత్తం మొత్తం రూ 5.01 కోట్లలో రైతులకు ఇప్పటికే రూ 4.28 కోట్లు చెల్లించడమైనది. మిగిలిన 0.73 కోట్లు కూడా చెల్లించు నిమిత్తం సిద్ధంగా ఉన్నవి. రైతుల కొరకు ఇప్పటివరకు 2,58,853 గన్ని బ్యాగ్స్ అందజేసినట్లు తెలిపారు.

# వరద బాధితులకు లైన్స్ క్లబ్ చేయూత



**మైలవరం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** ఎన్టీఆర్ జిల్లాలో వరద విపత్తు బాధితులకు లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఎమర్జెన్సీ గ్రాంట్ నుండి వచ్చిన వస్త్రములు, దుప్పట్లు, నిత్యవసర వస్తువులను బుధవారం లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో ఎస్ఎస్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో వరద బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఫస్ట్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ లయన్ వివిపిఎస్ ఆంజనేయులు, పిఎంజెఎఫ్, జియల్టీ డిస్టిక్ కోఆర్డినేటర్ ఎన్.వి.వి.ఎస్.వి.ప్రసాద్ ఎంజెఎఫ్, మైలవరం ఎమ్మార్వో జి.బాలకృష్ణారెడ్డి, జోనల్ చైర్మన్ లయన్ జాస్తి వెంకటేశ్వరరావు, లైన్స్ క్లబ్ మైలవరం అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీధర్, సెక్రెటరీ చనుమోలు నాగభూషణం, ట్రెజరర్ కే నాగప్రసాద్. లైన్స్ క్లబ్ మెంబర్లు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ సేవలు మరువలేనివని, గతంలో వచ్చిన వరద బాధితులకు అన్నదానం చేశారని మరల ఇంటర్నేషనల్ లైన్స్‌క్లబ్ వారు స్పందించి పేదలకు వస్త్రాలు నిత్య వసరాలు అందించటం అభినందనీయ మన్నారు. ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ వి.వి.పిఎస్.ఆంజనేయులు మాట్లాడు తూ ప్రపంచ వ్యాప్తంగా లైనిజం ఉందని, సేవ చేయటం ద్వారానే ఆ లైనిజానికి గుర్తింపు వస్తుందన్నారు. విపత్తులు సంభవించినప్పుడు లైన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు.

# 26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి.ఆంజనేయులు



**మైలవరం, నవంబర్ 20:(ఆంధ్రపత్రిక):** రైతంగ సమస్యలపై ఈ నెల 26వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు పిలుపునిచ్చారు. 26 ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులకు బుధవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక నోటీసు కరపత్రాలు పంపిణీ చేసి. స్థానిక రైతు సంఘం కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఎక్కువ శాతం వ్యవసాయ రంగం మీద ఆధారపడ్డారని, రైతాంగ సమస్యలను ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అన్నారు. వ్యవసాయ పంటలకు సరైన మద్దతు ధరలు లేనందున రైతులు సుమారు రూ3 లక్షల కోట్ల మేర నష్టం వాటిల్లుతుందన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకై కేరళ రాష్ట్రంలో వలె రైతు రుణ ఉపశమన చట్టమును పార్లమెంట్లో ఆమోదించి అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని, రైతులు వ్యవసాయ కార్మికులకు నెలకు రూ 10, వేలు పెన్షన్ సౌకర్యాన్ని వర్తింపచేయాలని, రైతులు పేదల పాలిట ఉరితాడు కాగల ఎలక్ట్రిసిటీ బిల్లును ఉపసంహరించాలని, 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని నిర్బంధ భూ సేకరణ చట్టాన్ని విరమించాలని, కరువు వరదలు ఛీడపేడల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించేందుకు ప్రభుత్వ రంగ భీమా కంపెనీల ద్వారానే పథకం అమలు చేయాలని ప్రీమియమును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి గోడౌన్లలో ఉన్న నిల్వలను ప్రభుత్వమే మార్కెట్ చేయాలని ధరల స్థిరీకరణనిధికి నిధులు కేటాయించాలని, మామిడి, పామాయిల్ పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆనందరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి, రైతు సంఘం మైలవరం మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, తిరువూరు రైతు సంఘం కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్లు, గంపలగూడెం మండల రైతు సంఘం అధ్యక్షులు వీరభద్రం, ఏ కొండూరు మండల రైతు సంఘం కార్యదర్శి ఆళ్ళ అమ్మిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి నాగరాజు, రైతు సంఘం రెడ్డిగూడెం మండల నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మైలవరంలో ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు



**మైలవరం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మైలవరం శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుండి జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవా లు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రవాస భారతీయులు, మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల గౌరవాధ్యక్షులు లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి ఎల్ బాలు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు కోయ సుధ పాల్గొన్నారు. వారం రోజుల పాటు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మరియు, మహిళలకు విద్యా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ముగింపు సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిది లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయాన్ని వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరోజు గ్రందాలయానికి రావాలని, తల్లిదండ్రులు చిన్నప్పటి నుండి తమ బిడ్డలకు కష్టాన్ని నేర్పాలన్నారు.

ఎంఈఓ ఎల్ బాలు మాట్లాడుతూ ఒక మంచి పుస్తకం 100 మంది మిత్రులతో సమా నం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవి సాంబశివరావు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది నాగార్జున, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రీమ్ ఇండియా స్కూల్లో ఘనంగా
# ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం




**తిరువూరు, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):** తిరువూరు పట్టణంలోని బస్టాండ్ దగ్గర గల రాజుపేటలో ఐడియాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో, అష్టలక్ష్మి గుడి దగ్గర గల డ్రీమ్ ఇండియా స్కూల్లో ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు.డ్రీమ్ ఇండియా స్కూల్ ప్రిన్సిపల్ ఇంద్రాణి మండల్ మరియు టీచర్లు సంయుక్తంగా, బాలల హక్కుల పోస్టర్ను ఆవిష్కరించారు.ఐడియాస్ డైరెక్టర్ శౌరి పిల్లలు చేత "బాల్యం మా జన్మ హక్కు, వందేమాతరం-మాదే ఈ తరం " ఉత్సాహంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఐడియాస్ డైరెక్టర్ శౌరి మాట్లాడుతూ బాధిత బాలలు, లైంగిక వేధింపులకు గురైన బాలలు ఆదుకో వడానికి చైల్డ్ లైన్ నెంబర్ (10 98 ఉచిత టెలిఫోన్) సంప్రదించాలని ,గ్రామ పంచాయతీ ,నగర పంచాయతీ అనాథ బాలల కోసం కొంత నిధిని కేటాయించాలని, ప్రతి గ్రామంలోని పట్టణంలో పిల్లల కోసం ఆటో స్థలం కేటాయించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్ ఇండియా స్కూల్ ప్రిన్సిపల్ ఇంద్రాణి మండల్ మరియు స్కూల్ యాజమాన్యం నరేంద్రబాబు,రేణుకా దేవి, శ్రీలత ,మహమ్మద్ ఫీజ్, రాహుల్ పాశ్వన్ ,సర్వతో దాస్,కానిక స్వరూప్,అక్షిత, రవి రాజ్,గోపాల్ రావు, తిరుమల, మనీషా, గౌతమి, మహమ్మద్ మోసిన్, ఐడియాస్ గర్ల్స్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ బుడుపుల పండు వరప్రసాద్ మరియు ఈ విద్యాలుక్ కోఆర్డినేటర్ రవిబాబు పాల్గొన్నారు.

# గోవా రాష్ట్ర అధికారులతో సమీక్షలో మాగుంట





ఒంగోలు, నవంబరు 20 (ఆంధ్రపత్రిక):గృహ మరియు పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ పర్యటనలో భాగంగా గోవా రాష్ట్రంలోని పనాజీలో గృహ మరియు పట్టణ వ్యవహారాల శాఖ, ఆర్థిక శాఖ, పనాజీ మున్సిపల్ శాఖ, హెచ్‌యూడిసిఓ, సిపిడబ్ల్యూడి, ఎన్‌బిసిసి, ఎన్‌హెచ్‌బి మరియు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ మరియు పలు శాఖలతో ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో పాల్గొన్న కమిటీ చైర్మన్ మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మరియు కమిటీ సభ్యులు హైబీ ఈడెన్, సాయోని ఘోష్, మాల రాజ్య లక్ష్మి షా, లవ్లీ ఆనంద్, డా.గుమ్మా తనూజా రాణి, సత్పల్ బ్రహ్మచారి, కన్వర్సింగ్ తన్వర్, రాఘవ్ చడ్డా, చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా "స్మార్ట్ సిటీ మిషన్", "ఎఎంఆర్‌యూటీ స్కీం", "స్వచ్ఛ భారత్ మిషన్", ప్రధానమంత్రి ఆవాస యోజన, ప్రధాన మంత్రి స్వానిధి యోజన, సిపిడబ్ల్యూడి, ఎన్‌బిసిసి,హెచ్‌యూడిసిఓ పలు అంశాలపై గోవా రాష్ట్ర అధికారులతో సమీక్ష జరిపినారు.





# తిరుమలలో "అన్నప్రసాదం"కు కియోస్క్ మిషన్లు విరాళం

## ప్రారంభించిన టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి



తిరుమల, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):టీటీడీ నిర్వహిస్తున్న ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు విరాళం ఇచ్చేందుకు తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో కియోస్క్ మిషన్‌ను టీటీడీ ఏర్పాటు చేసింది. ఈ మిషన్‌ను టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి బుధవారం ప్రారంభించారు. ఈ మిషన్ ను కెనరా బ్యాంకు టీటీడీకి విరాళంగా అందించింది. ఈ మిషన్ల ద్వారా భక్తులు ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు సులభతరంగా విరాళం అందిచవచ్చు. రూ.1 నుండి రూ.99,999 వరకు తమకు తోచిన మొత్తాన్ని భక్తులు కియోస్క్ మిషన్‌లోని క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి యూపీఐ ద్వారా విరాళం ఇవ్వవచ్చు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో మీడియాతో మాట్లాడుతూ టీటీడీని పూర్తిగా డిజటలైజేషన్ చేయడంలో భాగంగా ఈ మిషన్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కియోస్క్ మిషన్లను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు, లోకనాథం, రాజేంద్ర, కెనరా బ్యాంకు డీజీఎం రవీంద్ర అగర్వాల్, ఏజీఎం నాగరాజు రావు, తిరుమల బ్రాంచ్ మేనేజర్ రాఘవన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో కేంద్రమంత్రి



తిరుమల,నవంబరు 20 (ఆంధ్రపత్రిక):తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం ఉదయం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో, శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరము కేంద్ర మంత్రివర్యులకు, టీటీడీ వేద పండితులు రంగనాయకుల మంటపంలో వేద ఆశీర్వచనం గావించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తిరుమల అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి దర్శనం ఏర్పాట్లు గావించారు.

# రెండేళ్లుగా అపరిష్కృతం.. 24 గంటల్లో పరిష్కారం



### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రుణపడి ఉంటాం
### పవన్ కళ్యాణ్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపిన మెడికల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు..

మంగళగిరి, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక): రెండేళ్లుగా పరిష్కారం కానీ సమస్య 24 గంటల్లో పరిష్కారం అయినందుకు హర్షణ వ్యక్తం చేస్తూ మెడికల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి ధన్యవాదాలు తెలిపారు.'ఔట్ సోర్సింగ్ విధానంలో ఆప్కాస్ ద్వారా ఉద్యోగాల్లో చేరాము. మెడికల్ అండ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగంలో 23 నెలలుగా విధులు నిర్వహిస్తున్నాము. విధుల్లో చేరిన నాటి నుంచి వేతనాలు లేవు. అప్పులు చేసి కుటుంబాలు నెట్టుకొస్తున్నాము. మేము పని చేసిన కాలానికి జీతాలు ఇప్పించండి సార్. ఉద్యోగ భద్రత కల్పించండి' అంటూ గత నెలలో మంగళగిరి లోని క్యాంపు కార్యాలయం వద్ద ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి ఉద్యోగులు తమ సమస్యను తీసుకు వెళ్లారు. సమస్య పరిష్కరిస్తామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన 24గంటలలోనే ఏపీసిఓఎస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల జీతం బకాయిల సమస్యను పరిష్కరించారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. దీనితో మెడికల్ అండ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ విభాగం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ క్యాంపు కార్యాలయం వద్దపవన్ కళ్యాణ్‌ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత రెండేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను నాలుగువారాలలోపు పరిష్కరిం చినందుకుపవన్ కళ్యాణ్‌కు రుణపడి ఉంటామన్నారు. సమస్య పరిష్కారం దిశగా వారి వెంట ఉంది కృషిచేసిన ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుకు ఉద్యోగస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

### నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరిస్తూ వస్తున్నందుకు ధన్యవాదాలు
### ఇప్పుడిప్పుడే రాష్ట్రం కుదుటపడుతుంది : ఏపీ సీఎం చంద్రబాబు



అమరావతి, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక): గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాన్ని తాను ఎన్నడూ మరిచిపోనని, ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపా రు. "నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పూ చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగ లుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయి నా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని.. అప్పులపై లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని అన్నారు. "వైసీపీ పాలనలో నా కుటుంబంపై ఆరోపణలు చేశారు. అధికారం కొత్త కాదు.. కేంద్ర రాజకీయాలు నాకు కొత్త కాదు. రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో సంక్షేమం మొదలుపెట్టాం. రూ.30 తో మొదల్కైన పెన్షన్... ఇప్పుడు రూ.4 వేలు చేశాం" అని అన్నారు. పేదల కోసం అనేక సంస్కరణలు, పథకాలు తీసుకొచ్చామని వెల్లడిరచారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీదే అని అన్నారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో 120 సంక్షేమ పథకాలు ప్రారంభించామని తెలిపారు.

# కార్తీకమాసం నెలరోజులు భక్తుల సహకారంతో పలు కార్యక్రమాలు



గొల్లపూడి ప్రదీప్ కుమార్, శార్వాణి దంపతులను సత్కరిస్తున్న ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్ ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు...

హైదరాబాద్, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక): బుధవారం సాయంత్రం నిజాంపే ట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో ప్రముఖులు గొల్లపూడి ప్రదీప్ కుమార్, శార్వాణి దంపతులకు ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు, జానకీ లక్ష్మి దంపతులు శాలువా కప్పి నూతన వస్త్రాలను బహూకరించి సత్కారం చేశారు. ఆధ్యాత్మిక సేవకులు ఆంజనేయులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి పరమేశ్వరుని సేవలో నిమగ్నమైన ప్రదీప్ కుమార్, శార్వాణి దంపతులను సత్కరించడం పరమేశ్వరుని అనుగ్రహంగా భావిస్తున్నామని ఇటువంటి సేవకులను, పాటలు పాడు తున్న గాయకులను ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు సత్కరిస్తామని ఎస్.ఎస్.ఆర్.ప్రకటించారు.



శ్రీశైల మల్లన్న దర్శనానికి పయనం



ఆకాశ దీపం కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు గొల్లపూడి ప్రదీప్ కుమార్, శార్వాణి దంపతులు.

**ఆకాశ దీపం కార్యక్రమం నిర్వహించిన ప్రదీప్, శార్వాణి దంపతులు:**

బుధవారం సాయంత్రం 6.30 గంటలకు ఆలయ అర్చకులు ధ్వజ స్తంభ పూజ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ధ్వజ స్తంభం కార్యక్రమం తమ దంపతుల చేతిమీద నిర్వహించడం మా పూర్వజన్మసు కృతం అని ఆనందం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్ఆంజనేయులు మాట్లాడుతూ కార్తీకమాసం నెలరోజులు భక్తుల సహకారంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పలువురు స్వామి వారి సేవకులు, ఉద్యోగ స్తులతో సహా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని వారిని అభినంది స్తున్నామని పేర్కొన్నారు.

**శ్రీశైల మల్లన్న దర్శనానికి పయనం:**

గత 20 రోజులుగా విరామం లేకుండా స్వామి వారి సేవలో పాల్గొంటున్న సేవకులకు బుధవారం కొద్దిగా వెసులుబాటు కలిగింది. దీంతో శ్రీ శైల భ్రమ రాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారిని దర్శించేందుకు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ ఆద్వర్యంలో శ్రీయుతులు రాజేశ్వర్, నందకిషోర్, శివ ప్రసాద్, మహేష్, శ్రీరామ్ కుమార్, లీలా మోహన్, సూర్యనారాయణ, సత్యనారాయణ తదితర భక్త బృందం శ్రీశైల మల్లన్న దర్శనానికి బయలుదేరారు.

# నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బత్తుల

### రాజానగరం నియోజవర్గ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ...



రాజమహేంద్రవరం, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):రాజానగరం నియోజకవర్గంలో బత్తుల బలరామకృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి నేటి వరకు నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలో సమస్యలను, అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తో భేటీ అయి రాజానగరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి కూలంకుషంగా చర్చించడం జరిగింది. ఈ భేటీలో ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గంలో త్రాగు నీరు సాగు నీరు, పురుషోత్తపట్నం భూముల నష్టపరిహారం, కోరుకొండ భూముల రిజిస్ట్రేషన్ సమస్యలు, డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కాలేజ్ ఆవశ్యకత, హాస్పిటల్ల అభివృద్ధి, కొత్త హాస్పిటల్ నిర్మాణాలు, రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం, ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ముఖ్యమంత్రి నారా చంద్రబాబుని డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌తో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందచేయడం జరిగింది. ఈ భేటీలో చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి త్వరితగతిన పెండింగ్ పనులు అలాగే కొత్త పనులు పూర్తి చేస్తాము అని హామీ ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పనితీరుపై సంతోషం వ్యక్తం చేసారు.

# శ్రీరామచంద్ర ఉత్సవ మూర్తికి అంగుళీ సంధాన సంప్రోక్షణం



తిరుమల, నవంబర్ 20 (ఆంధ్రపత్రిక):తిరుమల ఆలయంలో బుధవారం ఉదయం శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే 2021 సంవత్సరంలో శ్రీరాముల వారి విగ్రహానికి సంబంధించిన ఎడమచేయి మధ్య వేలి భాగంలో చిన్నపాటి భిన్నం ఏర్పడినట్లు గుర్తించారు. అప్పట్లో ఈ వేలుకు బంగారు కవచాన్ని తొడిగి ఏర్పడిన భిన్నాన్ని సవరించమైనది. సాధారణంగా ఇటువంటి చిన్నపాటి భిన్నాలు ఉత్సవమూర్తులకు ఏర్పడినప్పుడు 12 ఏళ్లకు ఒకసారి నిర్వహించే మహా సంప్రోక్షణ కార్యక్రమంలో సవరించడం పరిపాటి. అయితే మహా సంప్రోక్షణ కార్యక్రమం 2018లో టీటీడీ నిర్వహించింది. తదుపరి మహా సంప్రోక్షణ కార్యక్రమం 2030లో జరగనుంది. అందుకు ఐదు సంవత్సరాలకు పైగా సమయం ఉన్న కారణంగా జీయర్ స్వాములు, ఆగమ సలహాదారులు, అర్చకులతో కూడిన కమిటీ ఇటీవల బ్రహ్మోత్సవ సమయంలో ప్రస్తుత అధికారుల దృష్టికి తీసుకురాగా, సదరు సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు కోరారు. ఈ కమిటీ నిర్ణయించిన మేరకు చిన్నపాటి భిన్నాలను ఆగమోక్తంగా సవరించేందుకు మంగళ, బుధవారాల్లో శ్రీరాములవారి ఎడమ చేయి అంగుళీ సంధాన సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రస్తుత టీటీడీ యాజమాన్యం కూడా అంగీకరించింది. ఈ కార్యక్రమం ద్వారా ఉత్సవ విగ్రహాలకు ఎటువంటి దోషం ఉండదని కూడా కమిటీ తెలిపింది. కాగా సంపంగి ప్రాకారంలో జరిగిన ఈ క్రతువుల్లో భాగంగా ముందుగా మంగళవారం రాత్రి వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం కళాపకర్షణ, బింబ వాస్తు, మహాశాంతి తిరుమంజనం, శయనాధివాసం పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారం ఉదయం ప్రత్యేక హోమం నిర్వహించి పూర్ణాహుతి, కళావాహన కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ మూర్తిలో ఉన్న చిన్నపాటి భిన్నాన్ని శాస్త్రోక్తంగా సవరించడమైనది. తిరుమల జీయర్ స్వామీజీల సమక్షంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య తిరుమల ప్రధాన అర్చకులు వేణు గోపాల దీక్షితులు, శ్రీ కృష్ణ శేషాచల దీక్షితులు, గోవిందరాజ దీక్షితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా పునర్వసు నక్షత్రం సందర్భంగా బుధవారం సాయంత్రం సహస్ర దీపాలంకార సేవలో శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర మూర్తి భక్తులను అనుగ్రహిస్తారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com